RNI No. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 351 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మార్చి, 28, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ట్రంప్ టారిఫ్ బాంబు...

### అమెరికాలో విదేశీ కార్లపై 25% పన్ను



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాకు దిగుమతి చేసుకునే అన్ని విదేశీ కార్లపై 25% సుంకం విధించనున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాల నిర్ణయం శాశ్వతమని అమెరికా అధ్యక్షుడు స్పష్టం చేశారు. తమ దేశంలో తయారు కాని అన్ని కార్లపై అమెరికా 25% సుంకాన్ని సమర్థవంతంగా విధిస్తుందని ట్రంప్ అన్నారు. యూఎస్‌లో తయారైన కార్లకు ఎటువంటి సుంకం ఉండదని ఆయన అన్నారు. ఈ కొత్త దిగుమతి సుంకం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వస్తుంది. దాని పునరుద్ధరణ ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమవుతుంది.

## భారత్‌కు రానున్న పుతిన్..!

పాకిస్థాన్‌లోని అల్లకల్లోల బలూచిస్థాన్‌లో పంజాబ్ ప్రాంతానికి చెందిన ఎనిమిదిమందిని అనుమానిత తిరుగుబాటుదారులు బస్సు నుంచి దింపి,ఆపై కాల్చి చంపారని అధికారులు గురువారం తెలిపారు. ఈ దాడి గ్వాదర్ జిల్లాలో జరిగింది. గ్వాదర్ నుంచి కరాచీ వెలుతున్న ప్రయాణీకుల బస్సును సాయుధులు బుధవారం రాత్రి ఒర్మరా హైవేలో ఆపి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ హఫీజ్ బలూచ్ తెలిపారు. తీవ్రవాదులు బస్సు ప్రయాణికులను దించేశాక ఎనిమిది మందిని మాత్రం కాల్చి చంపేశారని సమాచారం.'తిరుగుబాటుదారులు ఐడి కార్డులు తనిఖీ చేసి ఎనిమిది మందిని చంపేశారు, మరి ముగ్గురిని తమవెంట తీసుకెళ్లారు' అనిఆయన వివరించారు. ఇంత వరకు ఈ పనిచేసింది తామేనని ఏ గ్రూప్ చెప్పుకోలేదు. తిరుగుబాటుదారులు బ్లాక్ చేసి హైవే వద్దకు భద్రతా సిబ్బంది వెళ్లినట్లు సమాచారం.

## మేము అలా చేస్తే.. కేటీఆర్ చంచల్‌గూడ జైల్లో ఉండేవారు..

- డ్రోన్ ఎగరేస్తే...ఐదు వందల ఫైన్ వేసే వాళ్ళు
- కానీ నక్సలైట్‌లు ఉండే సెల్‌లో పెట్టారు - 16 రోజులు సెల్ లో పెట్టారు
- ఆ కోపాన్ని దిగమింగుకుని పరిపాలన చేస్తున్నాం : సీఎం

- వాళ్లకి జైల్లో డబుల్‌రూం కట్టిస్తానని హామీ ఇచ్చా..
- ఆ హామీ కూడా ఇంకా నెరవేర్చేలేదు..
- అసెంబ్లీలో రేవంత్



హైదరాబాద్,మార్చి,26,తెలంగాణ పత్రిక: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గతంలో తనపై జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. కొన్ని వ్యక్తులు సలహాలు, సూచనలు ఇవ్వడానికే సిద్ధంగా ఉంటారని, కానీ వాటిని పాటించాల్సిన బాధ్యతను అనుసరించరని విమర్శించారు. తనపై రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరించారని, అందువల్లే చంచల్‌గూడ జైల్లో అత్యంత కఠినమైన నక్సలైట్ సెల్‌లో 16 రోజులు ఉంచారని తెలిపారు. జైల్లో ఉన్న సమయంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, సెల్‌లో ట్యూబ్‌లైట్ సరిగా పనిచేయక పోవడంతో అక్కడ బల్లులు, పురుగులు వేధించేవని వివరించారు. లైట్ ఆపాలని కోరినప్పటికీ పై నుంచిఆదేశాలొచ్చాయని తిరస్కరించారని చెప్పారు. ఆ కఠిన పరిస్థితులను అధిగమించి, పరిపాలనను కోపం ప్రదర్శించకుండా ముందుకు తీసుకెళ్తున్నానని తెలిపారు. తన ప్రమాణం స్వీకరించిన రోజు ఆసుపత్రిలో చేర్చాడు దేవుడు.. తన బిడ్డ లగ్గానికి కూడా అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు. కండిషన్ బెయిల్ మీద విడుదలై వచ్చానని, కానీ రాజకీయ కక్ష సాధింపులో తాను ఎప్పుడూ దిగజారలేదని స్పష్టంగా చెప్పారు. గత ప్రభుత్వం తన కుటుంబంపై ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసని, తాను కక్ష సాధించాలనుకుంటే వారి కుటుంబం మొత్తం జైలులో ఉండేదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ కుటుంబం కోసం జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ కూడా నెరవేరలేదని ఎద్దేవా చేశారు.



## అన్నాడీఎంకే-బీజేపీ పొత్తును స్వాగతించిన పన్నీర్...

చెన్నై, మార్చి, 27: వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళని స్వామి, కేంద్ర హోం మంత్రితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరువురు నేతలు కూడా గంటల తరబడి చర్చించారు. దీనిని బట్టి చూస్తే వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీజేపీ-అన్నాడీఎంకేల పొత్తు తెర పైకి వస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అధికార డీఎంకేని ఓడించేందుకు ఎవరితో ఐనా కలిసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ తమిళనాడు చీఫ్ అన్నామలై చెప్పడం, దీనికి తోడు పళని స్వామి కూడా ఇదే విషయాన్ని వెల్లడించడం చూస్తే పొత్తు దాదాపుగా ఉంటుందనే తెలుస్తోంది.
ఇదిలా ఉంటే, అన్నాడీఎంకేలో ఆధిపత్య పోరుతో పార్టీ నుంచి బహిష్కరణకు గురైన మాజీ సీఎం, పన్నీర్ సెల్వం కూడా ఈ పొత్తును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తాను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో భాగమని, బీజేపీ అన్నాడీఎంకేల మధ్య చర్చల్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో అన్నాడీఎంకేకు నాయకత్వంపై మాట్లాడుతూ.. కాలం నిర్ణయిస్తుందని అన్నారు. ఇదిలా ఉంటే, పొత్తు నేపథ్యంలో అన్నాడీఎంకే బీజేపీ కేంద్ర అధిష్టానం ముందు కీలక ప్రతిపాదన పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బీజేపీ తమిళనాడు చీఫ్ అన్నామలై పాత్ర తగ్గించాలని పళనిస్వామి అమిత్ షాకు చెప్పినట్లు తెస్తోంది.

## పాకిస్థాన్ జైల్లో భారత మత్స్యకారుడి ఆత్మహత్య


న్యూఢిల్లీ, మార్చి,27 : పాకిస్థాన్‌లోని ఓ జైలులో భారతీయ మత్స్యకారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. జైలులోని బాత్రూంలో ఉరి వేసుకొని అతడు ప్రాణాలు తీసుకున్నట్లు జైలు సూపరింటెండెంట్ వెల్లడించినట్లు సమాచారం. భారత్-పాకిస్థాన్ జల సరిహద్దులపై సరైన అవగాహన లేక గౌరవ్‌రాం ఆనంద్ అనే మత్స్యకారుడు చేపల వేటకు వెళ్లి పాకిస్థాన్ అధికారులకు చిక్కాడు. అతడిని 2022 లో పాకిస్థాన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి అతడు కరాచీలోని జైలులో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి బాత్రూంలోకి వెళ్లిన 52 ఏళ్ల గౌరవ్‌రాం ఆనంద్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతసేపటికీ అతడు బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన జైలు అధికారి లోపలకి వెళ్లి చూడగా అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయి ఉన్నాడు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు మృతదేహాన్ని కోల్డ్ స్టోరేజీలో ఉంచనున్నట్లు పాకిస్థాన్ అధికారులు తెలిపారు.

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి...

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్,మార్చి 27 (తెలంగాణ పత్రిక): రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని, తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు. రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50 శాతం రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు, వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50 శాతం రాయితీ కల్పించడమనేది సమంజసం, సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.



## త్వరలో పుతిన్ చనిపోతాడు

### వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన జెలెన్‌స్కీ..!

(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి 27: రష్యా అధ్యక్షుడు పుతిన్ ను ఉద్దేశిస్తూ,ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు.పుతిన్ త్వరలో చనిపోతాడని ఆయన పేర్కొన్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.పుతిన్ త్వరలో చనిపోతాడు,అది వాస్తవం దీంతో ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ముగిసిపోతోంది.ఈ యుద్ధం కొనసాగాలని రష్యా కోరుకుంటోంది.ఇది ముగిసేలా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలి అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇటీవల పుతిన్ ఆరోగ్యంపై వచ్చినఊహాగానాలనేపథ్యంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.పుతిన్ దగ్గుతున్నట్లు,అతని కాళ్లు, చేతులు వణుకుతున్నట్లు ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## ఎసిబి వలలో జీడిమెట్ల ట్రాన్స్‌కో ఏఈ..

హైదరాబాద్,మార్చి,26,తెలంగాణ పత్రిక : ప్రజలను డబ్బుల కోసం పీడిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే%%. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టిమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ రేంజ్ యూనిట్-2 డిఎస్పి పి.శ్రీధర్‌నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



## భూములు అమ్మొద్దు..

### సీఎం రేవంత్‌కి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ...!

(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి27, హైదరాబాద్: ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పి) లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ అంశపై తాజాగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలని పేర్కొన్నారు.
మనం బ్రతకడానికి,మన సోకుల కు ప్రభుత్వ భూములు అమ్మొద్దు, ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాల న్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ,చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది. అని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలను గుర్తు చేశారు.
నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్యభరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో సహా సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ళ అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి,
ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. హైటెక్ సిటీ, బంజారాహిల్స్ వలే కాంక్రీట్ అడవిగా మారనివ్వొద్దు. పచ్చదనం కాపాడటం మన బాధ్యత. అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తాను రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆ 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని సూచించారు.




## విమానయానంలోకి కొత్తగా 3 సంస్థలు

తెలంగాణ పత్రిక బ్యూరో,మార్చి 27: దేశీయ విమానయా నరంగంలో ఈ ఏడాది కొత్తగా శంఖ్ ఎయిర్,ఎయిర్ కేరళ,అల్హింద్ ఎయిర్లుతమ విమాన సర్వీసులను, ప్రారంభించబోతున్నాయి. వీటికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాలు (ఎన్‌ఓసి)లు మంజూరయ్యాయి. కానీ డైరక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికేట్ల కోసం వేచి చూస్తున్నాయి. ఈ సర్టిఫికేట్ జారీ అయిన వెంటనే విమాన సర్వీసులు ప్రారంభించనున్నాయి.

## మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్‌తో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 27,(తెలంగాణ పత్రిక): తాటి,ఈత చెట్ల నుండి వచ్చే కల్లుతో వైన్, ఆరక్ తదితర అనుబంధ పదార్థాలు తయారు చేసే పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను కలిసారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ జానయ్య కాంబోడియా స్టడీ టూర్ వెళ్ళినపుడు అక్కడ ఈ పరిశ్రమ ఎంతో ఆర్థికంగా ఉపాధి కల్పిస్తుండడంతో తెలంగాణలో కూడా పరిశ్రమ ఏర్పాటుకు స్టీఫెన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తి మేరకు తెలంగాణలో కల్లు ఆధారిత పరిశ్రమల్లో భాగంగా తాటి ఈత చెట్ల నుండి వైన్, ఆరక్ తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణములో మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన స్టీఫెన్ ఈ పరిశ్రమ తెలంగాణాలో ఏర్పాటు చేయడం వల్ల గీత కార్మికులు వృత్తి పరమైన ఆర్థికాభివృద్ధిని పొందడమే కాకుండా,వాల్యూ అడిషన్, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అయన వివరించారు.తెలంగాణ కల్లు యూరప్‌కి ఎగుమతి స్థానికంగా కల్లు దుకాణాల ఏర్పాటు,గీత కార్మికులకు కనీసం ఆదాయం పెంపుదల ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు మార్కెటింగ్ విస్తరణతో పాటు రీసెర్చ్, డెవలప్మెంట్ విభాగం ఏర్పాటు చేయడం,తాటి,ఈత మొక్కలు త్వరగా పెరిగి అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల తయారుకుతాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. సమావేశంలో మంత్రులుపొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జర్మన్ ప్రతినిధి స్టీఫెన్, పారిశ్రామిక వేత్త రోహిత్ పాల్గొన్నారు.



## "బాసుమతి"వరి సాగు పై రైతుల ఆసక్తి..

# 200 ఎకరాల్లో 'శక్తి వర్ధన్'వరి పంట

### సాగు లాభదాయకమే.. రైతు వేల్పుల మల్లయ్య




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 27: సాధారణ వరి పంటల కన్నా బాసుమతి శక్తి వర్ధన్ కంపెనీకి చెందిన బాసుమతి 71 వరి రకం సాగు పట్ల రైతులు ఆసక్తి కనబరిచారు.దిగుబడి బాగానే ఉంటూ ధర సైతం ఇతర వడ్ల కన్నా ఎక్కువగా ఉండడంతో అన్నదాతలు సంబంధిత వరి సీడుపై మక్కువ చూపుతున్నారు. ప్రస్తుత వేసంగి వరి పంట కోసం వరంగల్,మహబూబాబాద్ జిల్లా ల్లో సుమారు 2000 ఎకరాలలో సాగు చేశారు. నెల్లికుదురు మండలం లో 200 ఎకరాలలో శక్తి వర్ధన్ కంపెనీకి చెందిన బాసుమతి 71 కు చెందిన బాసుమతి రకం వరి సాగు చేశారు. మండలంలోని శ్రీరామగిరి లో 50 ఎకరాలు, నెల్లికుదురు 50, మునిగల వీడు 50, రాజుల కొత్త పెల్లి,సీతారామపురంల లో 50 ఎకరాలలో బాసుమతి రకం పండిస్తున్నారు.వరి మంచి గంటతో చిక్కగా బలంగానే ఉంది.వరి పంట ప్రస్తుతం ఈని కంకులు పాలు పోసుకుని గింజ తయారవుతూ వెన్ను వంచేదశలో ఉంది. ఒక్కో వరి కంకికి చెందిన వెన్నులో సుమారు 220 గింజలు చొప్పున పొడవుగా బలంగా ఉంది. సాగులో పెట్టుబడి సైతం ఇతర సాధారణ రకాల తరహాలోనే ఉ ంటుంది.పంటకాలం నారుతో సహా 120 రోజులు. సాధారణ వరి సాగులో పెట్టుబడి సైతం రాకపోవడంతో తాను 2 ఎకరాలలో బాసుమతి శక్తి వర్ధన్ సీడ్ వరి రకం సాగు చేశానని మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన రైతు వేల్పుల మల్లయ్య యాదవ్ తెలిపారు.శక్తి వర్ధన్ వరి రకాన్ని సాగులో అనుభవజ్ఞులు మురళీకృష్ణారెడ్డి పరిచయం చేశారన్నారు.ఎకరాకి 20-25క్వింటాల కు పైగా దిగుమతి వస్తోంది.ధర క్వింటాల్ రూ. 3100 చొప్పున సంబంధిత సీడ్ యాజమాన్యం ఖరీదు చేస్తుందన్నారు.కంపెనీ సూచించిన యాజమాన్య పద్ధతులు పాటించినప్పటికీ పంట 70% నష్టపోయినట్లయితే ఎకరాకి రూ. 50 వేల చొప్పున చెల్లిం చడానికి సైతం బాండ్ రాసిచ్చారని వివరించారు. పెట్టుబడి ఇతర వరి రకాల తరహాలోనే ఉంటుందన్నారు.

# ప్రకటించనీ ధర్నాలకు అరెస్ట్ లా

### - ముందస్తు అక్రమ అరెస్ట్ లను కండించిన తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ - బిఆర్ ఎస్ మాజీ సర్పంచ్లకు భయపడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మంత్రులు




నర్సంపేట మార్చి 27 (తెలంగాణ పత్రిక) మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేసి దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ,ఖ నాపురం, నర్సంపేట పోలీసు స్టేషన్లో నిర్బందించడం జరిగింది,అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు బిఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేయడం జరిగింది బిఆర్ ఎస్ మాజీ సర్పంచ్ లకు,నాయకులకు భయపడుతున్న రెవంతరెడ్డి ప్రభుత్వం,పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలనలో మాజీ సర్పంచ్ లకి పెండింగ్ బిల్లు లు ఇప్పించకుండా మాజీ సర్పంచ్ లకు అన్యాయం చేస్తూన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేస్తాము అని గొప్పలు చెప్పుకుంటున్న అబద్దాల కాంగ్రెస్ పార్టీ మంత్రులు మాటలతో పబ్బం గడుపుతున్నరు అని ఏద్దెవ చేశారు. పేరుకేమో ప్రజాపాలన గొప్పలు చెప్పుకుంటూ. పాటిస్తున్నది మాత్రం రాక్షస పాలనల పరిపాలిస్తున్నారు. ఇప్పటికైన ప్రజా ప్రభుత్వం కళ్ళు తెరిచి మాజీ సర్పంచ్లు ధర్నాలు రాస్తారోకోలు చేయకుండా తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి గ్రామాలలోని ప్రజలు ఏదురు కుంటున్న సమస్యలని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.చేయాలేని పక్షంలో అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లము అందరం ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై మరోభారీ ఎత్తున్న ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాము. ఎలాంటి ఆధారం లేకుండా ఎలాంటి విషయం చెప్పకుండా బలవంతగా ఇంట్లో కెళ్ళి లాకొని అరెస్ట్ చేసి తీసుకుపోవడం దూర్మార్గం అయిన చెర్య అని నేను బా విస్తున్నాను ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగునా అని అడుగుతున్నాను పోలీస్ కమిషనర్ ఆర్డర్ అని పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏంత వరకు న్యాయం అని అడుగుతున్నాను అర్ధ రాత్రి 12కాక ముందు ఈ అరెస్ట్ వెనుక మర్మం ఏమిటి అని అడుగుతున్నాను. మండలములో 34మంది సర్పంచులు వుంటారు కానీ నన్ను ఒక్కడినే టార్గెట్ చేసి అరెస్ట్ చేయడం వెనుక ఏమి మతలబు ఉంది ఒక సారి సెలవు ఇవ్వాలి అని దుగ్గొండి పోలీస్ లను డిమాండ్ చేస్తున్నాను. నేను ఏమైనా నక్సలైటున నన్ను ఇంతగా మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు మీకు ఈ చెర్య సబబు ఏనా అని అడుగుతున్న

## ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా



పాలకుర్తి,మార్చి27(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదనిలి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు. ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ. వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని.రైతుల వరి పొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉ ద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరి పెల్లి కొమురయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ క్యాబ్ 24 వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మార్నేనీ రవీందర్ రావు



వర్ధన్నపేట, మార్చి 27 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 24 వ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ సందర్భంగా వారుఆర్థిక.లావా దేవీలపై,టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు మరియు పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్,ఆర్బీఐ మరియు నాబార్డ్ సర్కులర్ల అమలుపై,వ్యవసాయరుణాలు,రైతు రుణ మాఫీపై వారు సమీక్షనిర్వహించారు.అనంతరం టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరక్టర్ గా నూతనంగా నియమితులైన ఎడ్ల కృష్ణ రావు (వైకే రావు)ని రవీందర్ రావు బోర్డు డైరక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం గత కొన్నిరోజులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలదంచిన గోపి ని బోర్డు డైరెక్టర్లతో మరియు బ్యాంక్ అధికారులతో కలిసి చైర్మన్ గారు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో డైరక్టర్లు, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,కుంభం శ్రీనివాస్ రెడ్డి,చిట్టి దేవేందర్ రెడ్డి,అడ్డి బోజా రెడ్డి, మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు,కుంట రమేష్ రెడ్డి,ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు,మోహనయ్య,నాబార్డ్ సిజిఏం ఉదయ్ భాస్కర్ ,టేస్కాబ్ సీజీఏం జ్యోతి గారు, జిఏంలు సురేఖ,సుజాత,లత మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు...

# సాయిని నరేందర్ కు న్యాయం చేయాలి

### -అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన సాయిని నరేందర్! -ఆయన భూమిని కబ్జా చేయడం,రహాదారి నిర్మించడం సరికాదు! -అక్రమార్కులకు మున్సిపల్, ప్రభుత్వ అధికారుల మద్దతు! -సాయిని నరేందర్ కు ఏదైనా జరిగితే ప్రభుత్వం, అధికారులదే బాధ్యత! -సామాజిక,ప్రజా సంఘాలు ఆయనకు అండగా నిలవాలి! -డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్!



నర్సంపేట(తెలంగాణపత్రిక):ఓబీసీ జాక్ చైర్మన్,సామాజిక కార్యకర్త,న్యాయవాది సాయిని నరేందర్ కు చెందిన హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారు జవహర్ కాలనీలోని సర్వే నెంబర్ 27 లో ఉన్న ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆయనకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ ఏరియాలో ఆయన మాట్లాడుతూ సాయిని నరేందర్ మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక,బీసీ,మానవీయ ఉద్యమాలకు నాయకత్వం వహించిన నాయకుడని ఆయన భూమిని కబ్జా చేయడం సిగ్గుచేటని విమర్శించారు.తన భూమి కబ్జాకు గురౌతున్నదని గత మూడేళ్లుగా సాయిని నరేందర్ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి,హైకోర్టులో రిట్ దాఖలు చేసినప్పటికీ పట్టించుకోని అధికారులు ఆయన భూమికి రక్షణగా నిర్మించుకున్న ప్రహరీ గోడను అక్రమార్కులకు మద్దతుగా కూల్చడం ఎంత వరకు సమంజసమని ఆయన మండిపడ్డారు.సాయిని నరేందర్ కు భూమిలో రహదారి నిర్మించడం అక్రమమని ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వం,అధికారులే బాధ్యత వహించాలన్నారు.దళిత,బీసీ,సామాజిక,ప్రజాసంఘాల నాయకులు ఆయనకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య, పోలేపాక మధుకర్,జన్ను కొమురయ్య పోలేపాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లో ఓల్టేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు

### - అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని వైనం - ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలం ఇస్తామన్నా ముందుకు రాని అధికారులు - వెలగని లైట్లు, తిరగని ఫ్యాన్లు - విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలంటున్న ప్రజలు



కుకునూరుపల్లి, మార్చి 27,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ధర్మకాంట ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు తీవ్రంగా విద్యుత్ "లోఓల్టేజి" సమస్యను ఎదుర్కొంటున్నారు. లైట్లు వేస్తె ఫ్యాన్లు ఆగిపోవడం, ఫ్యాన్ వేస్తె లైట్ ఆగిపోయే పరిస్థితి ఉందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ నీరు కూడా సరిగ్గా సరఫరా కాకపోవడంతో బోర్ ద్వారా వచ్చే నీళ్లను వినియోగించుకునే ప్రయత్నం చేసినా బోర్ వేస్తెకూడా "లోఓల్టేజి" వల్ల నీళ్లు రాని పరిస్థితి ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. రోజు రోజుకి భానుడి ప్రతాపం ఎక్కువ అవుతుండడంతో ఉడకపోతకు తట్టుకోలేక పోతున్నామని ప్రజలు తమ బాధను వ్యక్తపరుస్తున్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు అక్కడ మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఈ సమస్య పట్ల విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఈ సమస్య దాదాపు సంవత్సర కాలం నుండి ఉండడం ఆలోచన చేయదగ్గ విషయం. గతంలో అధికారులకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరితే స్థలం అడిగినట్లు ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పుడు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి, గద్దె నిర్మాణం చేసేందుకు వీలుగా స్థలం ఇచ్చేందుకు పక్కన ఉన్న కాంట యజమాని సిద్ధం అయినా అధికారులు స్పందించకపోవడం గమనార్హం. దాదాపుగా అక్కడ 30నుండి 40కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు అక్కడ నివాసం ఉంటున్న వారి మాట. ఈ విషయమై కుకునూరుపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈని ఫోన్లో వివరణ అడిగే ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్న "లోఓల్టేజి "సమస్యకు పరిష్కారం చూపి, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలనిప్రజలు కోరుతున్నారు. చూడాలి మరి విద్యుత్ శాఖ అధికారుల స్పందన ఎలా ఉండనుందో.

## ఉపాధి కూలీల సమస్యలపై

# కదం తొక్కిన ఉపాధి కూలీలు

### - ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రదర్శన ధర్నా - ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీకేఎంఎస్. డిమాండ్




కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని.ఎంపీడీవో కార్యాలయం ముందు భారీ ప్రదర్శన ధర్నా నిర్వహించిన ఉపాధి కూలీలు. ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుల జాటోత్ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి జీవన భృతి 12000 ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నర గడుస్తున్నప్పటికీ నేటికీ జీవన మృతి ప్రకటించకపోవడం నష్టదాయకమని వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని. సంవత్సరానికి 200 రోజులు దినాలు కల్పించాలని. ఉపాధి కూలీ బీమా కల్పించాలని. ప్రమాదవశాత్తు చనిపోతే తగు నష్టపరిహారం చెల్లించాలని. పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు టెంట్లు తాగునీరు కల్పించాలని. పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలో జరుగుతున్న అవకాతలను వెలుగులోకి తీయాలని కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని. గత సంవత్సర పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సూపర్డెంట్ అంకుబాబుకి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అధ్యక్షత వహించగా పాల్గొన్నవారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆజాద్ ఏ ఐ యూకేఎస్. జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ. టి యు సి ఐ. జిల్లా ఉపాధ్యక్షులు వై.గోపాలరావు. జిల్లా నాయకులు ఎం రాజశేఖర్. రాయల సిద్దు. పిఓడబ్ల్యూ డివిజన్ నాయకురాలు కంచర్ల జ్యోతి. రేణుక. నిర్మల. ప్రవళిక. లక్ష్మి. ధనమ్మ. కుమారి. రేష్మ. అవిదా బేగం. పాటు ఈ కార్యక్రమం లో ఉపాధి కూలీలు వందలాది మంది పాల్గొన్నారు,జాటోత్ కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన వంటేరు ప్రతాప రెడ్డి



గజ్వేల్ టౌన్, మార్చి 27,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు

ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం ప్రజలు బయట నుండి అప్పులు చేసి వైద్యాన్ని చేయించుకోవడం జరుగుతుందన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరులో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేది అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో కూడా కోతలను విధించడం తక్కువ అమౌంట్ను సాంక్షన్ చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచి సిఎంఆర్ఎఫ్ అప్లికేషన్ పెట్టుకున్న వారికి గరిష్ట మొత్తం మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఆత్మ కమిటీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, నూనె కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గుంటుకు రాజు, బొగ్గుల చందు, సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, స్వామి, బాపురెడ్డి నాయకులు అహ్మద్, వేములఘాట్ ఉపసర్పంచ్ బాలకిషన్, హన్మంత్రెడ్డి, అశోక్, లక్ష్మణరావు, రజనీకాంత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతినిధులు తదితరులున్నారు.

## లబ్ధిదారులకుసిఎంఆర్ఎఫ్ చెక్కపంపిణీ ...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (తెలంగాణ పత్రిక), హత్నూర మండల%శీ% దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బొల్లారం లక్ష్మి నరసమ్మ ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ కు అర్జీ పెట్టుకోగా 45000/-రూపాయల మంజూరయ్యాయి. ఈరోజు దౌల్తాబాద్ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా చెక్కును వారికి ఇవ్వడం జరిగింది బాధితులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని పేదల ఆరోగ్యానికి భరోసాని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పటేల్ కిషన్ గౌడ్. పిలముల యాదయ్య నందు పిలముల నవీన్ ప్రశాంత్ పవన్ సుధాకర్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు...

# సంపాదకీయం

## ధరలపై కరువైన నియంత్రణ..!

ఓవైపు రోజు రోజుకు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌక బియ్యం మాత్రం 45 సంవత్సరాల తర్వాత కూడా రూపాయికే ప్రజలకు అందుతున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎగబడుతున్నారు. తనకు కార్డు రాలేదంటే, తనకు రాలేదని సంబంధిత అధికారులకు లెక్కలేనన్ని దరఖాస్తులు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాలకు సన్న బియ్యంను ఉగాది నుండి సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ మంత్రితో పాటు అధికారులు ప్రకటించారు. ఇంకేం ఉంది సన్న బియ్యం అయినా, దొడ్డు బియ్యం అయినా దళారులకు అమ్ముకునే ప్రజలకు మరింత ఆదాయం దక్కనుందనేది నిర్వివాదాంశం. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ఎక్కడా దాడులు జరగడం లేదని, జరిగినా కేసులు పెట్టడం, బియ్యాన్ని సీజ్ చేయడం షరా మామూలు అయిపోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకపోతే నిత్యవసర వస్తువుల ధరల్లో మళ్ళీ వంటనూనె ధరలు క్షేమంగా పెరుగుతున్నాయి. ఉల్లి ధరలు రిటైల్ మార్కెట్లో కిలోకు 30 నుండి 50 రూపాయల వరకు ఎగబాకాయి. చక్కెర, పప్పుల ధరలు కూడా సామాన్యులకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపు చేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహ నిర్మాణరంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహ నిర్మాణరంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించాలి. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వాస్తవ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకోవాలి. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి అసలు చర్చకే రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా ఆయా పార్టీల ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. దేశ పార్లమెంట్ కావచ్చు రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు అంతా ఇదే విధంగా ఉంది. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వచ్చే నేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేకపోతున్నారని ప్రశ్నించాలి. అచ్చేదిన్ మాటలకే పరిమితం అయింది, ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడం ఎలా, ఖర్చులు తగ్గించుకోవడం ఎలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. దీనికి తోడు పార్లమెంటులో అసెంబ్లీలో ప్రజాప్రతినిల జీతభత్యాలు ఇటీవల మళ్లీ పెంచుకున్నారు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటుపడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏమాత్రం భవిష్యత్తు ఆలోచన లేని పాలకులు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి, మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఏసీ కార్లలో తిరుగుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకులు చూసి చూడనట్టుగా ఉండడం, సామాన్యులపై అది మోయలేని భారంగా మారింది. రోజురోజుకు నిత్యావసర సరుకులు వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా మరోవైపు పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ ధరలు పెరుగుదల పేద ప్రజలను బ్రతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంటు తదితర చార్జీలను పెంచి సమాన్యుల నడ్డి విరుస్తున్నాయి. బెంగళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటను ముందే గుర్తించడం లేదు, నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికను రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికి తోడు జీఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యవసర వస్తువులు నూనె ధరలు బగ్గు మంటుండగా ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోకుండా ధరలు పెంచి పెను భారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి, పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి, దుబారాను అదుపు చేయాలి, అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలమని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై వారికి ఇస్తున్న డిఏ, టిఏలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలంనాటి ధరలను బేరీజు వేసుకొని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్యతరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టి చార్జీలు మోత మోగిస్తున్నాయి. ధరలపై నియంత్రణ పెంచి పరిస్థితిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

## రంగోత్సవ్ సెలబ్రేషన్లో జిడిఆర్

# హైస్కూల్ ఏడుగురు విద్యార్థుల ప్రతిభ

**- ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్లో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు**

**- జిడిఆర్ హైస్కూల్ ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి**




గజ్వేల్ టౌన్, మార్చి 27,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హైస్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సవిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ్ కాంపిటీషన్లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్ అని పేర్కొన్నారు. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన ప్రతిభను గుర్తించి జిడిఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారన్నారు. వారిలో 8వ తరగతి తవుడ అక్షరశ్రీ హ్యాండ్ రైటింగ్లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్,1వ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్సిడి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, 4వ తరగతి ఎన్ శ్రీహన్ ది ఎసెట్టిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు. మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

**సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి- 51 రోజు రిలే నిరాహార దీక్షలు**



పటాన్చెరు, గుమ్మడిదల/మార్చి 27 (తెలంగాణ పత్రిక): గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ, ఆరోగ్యం సమస్యలు పెరుగుతాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంప్రదించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో మండల ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 51 రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలో టెంట్ హౌస్ ఫ్రెండ్స్ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ చిమ్ముల జయపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘాల సమైక్య మాజీ అధ్యక్షులు మంద బలరాంరెడ్డి, సిపిఐ నాయకులు దోమడుగు బాల్రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి , మాజీ అధ్యక్షులు పోచుగారి మోహన్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్రెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, బుచ్చగారి బాల్రెడ్డి, ఆలేటి వెంకటరెడ్డి, జేఏసీ నాయకులు మంద భాస్కర్ రెడ్డి, ఎస్. జైపాల్ రెడ్డి, బుచ్చగారి రాంరెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి, సాయి ప్రతాప్, సుధాకర్ రెడ్డి, రమణారెడ్డి, అంజి గౌడ్, యాదగిరి, అయూబ్, తుడుం రవి, బిక్షపతి రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, నర్సింలు, యాదిరెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాండురంగ ఆలయ

# వార్షికోత్సవ ఊరేగింపు మహోత్సవం



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 27 రాయికోడ్ మండలకేంద్రమైన రాయికోడ్ లోని శ్రీరుక్మిణి పాండురంగ ఆలయ 14వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చడం జరిగింది, ముందుగా అర్చకులు శ్రీరుక్మిణి పాండు రంగడికి అభి షేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రతేకంగా అలంకరించిన వాహనంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి డప్పుచప్పుళ్ల మధ్య పిల్లలు,పెద్దలు,యువకులు భజన చేస్తూ, నృత్యాలు చేస్తూ మహిళలు నిండు కలశాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించిన తదుపరి శ్రీరుక్మిణి పాండురంగడికి మహా హారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు, ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు



## వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలను అందించాలనే ఉద్దేశం...

## నాగార్జున డెయిరీ సీఈఓ కృష్ణ ప్రసాద్, సేల్స్ మేనేజర్ శివకుమాం




నంగునూరు, మార్చి 27 (తెలంగాణ పత్రిక) :వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పదార్థాలను అందించాలనే ఉద్దేశంతో నాగార్జున డెయిరీ మిల్క్ పార్లర్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని డెయిరీ సీఈఓ కృష్ణ ప్రసాద్, సేల్స్ మేనేజర్ శివకుమార్ లు తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నాగార్జున డెయిరీ మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవంలో భాగంగా సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, నాయకులు కోల మహేందర్ గౌడ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని డెయిరీ మిల్క్ పార్లర్ ఏజెంట్ ఉల్లి చిన్న మల్లయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 లో పుల్లూరి ప్రభాకర్ రావుచే పెద్ద పాపాయిపల్లిలో స్థాపించబడి లక్ష మంది పాడి రైతుల కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ 70 వేల లీటర్ల పాలను దిగుమతి చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారులకు వంద శాతం నాణ్యమైన పాలు, పాల పదార్థాలు అందజేస్తూ రాష్ట్రంలో అత్యుత్తమ డెయిరీగా నాగార్జున డెయిరీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, మంత్రి రాంరెడ్డి, మద్దూరు నర్సింలు గౌడ్, కనకయ్య, బాలపోచయ్య, పాపిగారి నరేష్, బండి మల్లేశం, కంపెనీ ఏఎస్ఎంలు విజయ్, వెంకటేష్, రాకేష్ పాల్గొన్నారు.

## ప్రశంశ పత్రం, జ్ఞాపిక ను అందుకున్న. దళిత బిడ్డ వేల్పుల నందిని

### మహిళా ఉద్యోగులపై ప్రజా ప్రశంసలు, కురిపించిన. ఫైవ్ ఇంక్లైన్, మేనేజర్



కొత్తగూడెం:– గత సంవత్సరం వ్రాత పరీక్ష ద్వారా మంచి ఉత్తీర్ణత సాధించి. సింగరేణి జె ఎన్ ఈ టి.ఉద్యోగం (ఓర్ మాన్ )గా భూపాలపల్లి ఫైవ్ ఇంక్లైన్లో విధులు నిర్వహిస్తున్న సుజాతనగర్ గ్రామ నివాసి వేల్పుల నందిని అతికొద్ది కాలంలోనే తను నిర్వహిస్తున్న విధులలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్నందుకు. ఫైవ్ ఇంక్లైన్ మేనేజర్ తో పాటు మిగతా పై అధికారులు శాలువాతో సత్కరించి ప్రశంస పత్రం. జ్ఞాపిక ను అందజేశారు. చిన్న వయసులో ఉద్యోగం సాధించి మైనింగ్ విభాగంలో తాము కూడా పురుషులకు తీసిపోమని నిరూపిస్తున్న మహిళ ఉద్యోగులపై ప్రశంసలు కురిపించారు. ఇదే మరి అంబేద్కర్. మహిళలకు కల్పించిన స్వేచ్ఛ ఆర్థిక వెసులుబాటు హక్కు మహిళలు ఇలా గౌరవించబడడానికి కారణం ,సావిత్రిబాయి పూలే దంపతుల త్యాగం.

## నూతన డైరీ ఆవిష్కరించిన సి.ఎం రేవంత్ రెడ్డి...

**-తెలుగు తిథులు ఉండడం శుభపరిణామం**

**-ఒకేశాఖ ఓకే జీతం ఉండాలి.. జేఏసి**



పాలకుర్తి,మార్చి27(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ సలహాదారు కోడూరు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ నూతన తెలుగు సంవత్సరాది విశ్వావసు సంవత్సర తెలుగు తిథులతో కూడిన డైరీని అసెంబ్లీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చక ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని,ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చెయ్యాలని జేఏసీ కన్వీనర్ డి.వి.ఆర్ శర్మ కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.తెలుగు తిథులతో కూడిన డైరీ తయారు చెయ్యడం శుభ పరిణామం అని అర్చక ఉద్యోగ జేఏసీనీ అభినందించిన ముఖ్యమంత్రి.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి ఆనంద్ శర్మ.ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి




పాలకుర్తి,మార్చి 27(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ముద్రబోయిన సంతోష్ నూతన గృహప్రవేశం, కూతురి పుట్టినరోజు వేడుకకు హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట జిల్లా మండల గ్రామస్థాయి భారత రాష్ట్ర సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం...



పాలకుర్తి,మార్చి27(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ స్కూల్ నుంచి హనుమాన్ టెంపుల్ వెళ్లే రోడ్డు ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను మాజీ వార్డ్ మెంబర్ గాదేపాక ఎల్లయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మండల కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదేపాక భాస్కర్, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, ఆకుల నాగరాజు పాల్గొన్నారు..

## అక్రమ అరెస్టులు సరికాదు మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి



నర్సంపేట మార్చి 27 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుంచి గురువారం రోజు అసెంబ్లీ ముట్టడి కి రాష్ట్ర సర్పంచుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బయలుదేరుతున్న సర్పంచులను వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు అక్రమ అరెస్టులు సరికాదు సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా చెల్లించకపోవడం సరికాదన్నారు ఇప్పటికైనా అహర్నిశలు కష్టపడి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది నెక్కొండ మండల సర్పంచ్ల ఫోరం మాదాసు రవి మాజీ సర్పంచ్ అలంకానిపేట

## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద మహిళలకు వస్త్రదానం

సదాశివపేట,మార్చి 27, (తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జావేద్, పట్టణ అధ్యక్షుడు అంతయ్య, నహీ, మరియు జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాజేశ్ "రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని" బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జావేద్ చేతులమీదుగా పేద ముస్లిం మహిళలకు వస్త్రాల పంపిణీ చేశారు.



## అసెంబ్లీలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ మీద చర్చించినవర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, మార్చి 27 (తెలంగాణ పత్రిక):ఎస్సారెస్పీ డిబిఎం 48 ప్రధానంగా కాకతీయ కెనాల్ ను గతంలో మంత్రిగా కడియం శ్రీహరి పని చేసినప్పుడు కెనాల్ ప్రారంభించడం జరిగింది. ఈ కెనాల్ ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల వరకు సుమారు 1లక్ష 50 వేల ఎకరాల సాగు నీరు అందుతుంది. కాబట్టి దీనిని రీ జనరేషన్ చేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెనాల్ కాలువలో పూడిక కాదు కదా శుభ్రం కూడా చేయలేదు. దీని వల్ల కెనాల్ కి నీరు విడుదల చేసినప్పుడు నీరు అంతా పక్కదారి పట్టి వృధా అవుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. కావున మీ ద్వారా సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని అసెంబ్లీ లో కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల వేలం

నర్సంపేట మార్చి 27 (తెలంగాణ పత్రిక): జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏ ఈ ఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుంది అని తెలిపిన సిఐ ఆర్ నరేష్ రెడ్డి

## మాలిత్ర భూమి ఇది పోచమాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



తెలంగాణ పత్రిక మార్చ్ 27 జహీరాబాద్ బుధవారం మాలిత్ర భూమి ఇది పోచమాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం ఓంకారం గణపతి గౌరీ గాయత్రి మహా మృత్యుంజయ జపంతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం అష్టాదశ పీఠ స్తోత్రం భజన హారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్..

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 27, (తెలంగాణ పత్రిక), మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన మాజీ సర్పంచులను గురువారం నాడు ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు . మాజీ సర్పంచులు మచ్చ విజయ లక్ష్మి-నరేందర్ మాజీ సర్పంచ్ సిరిపుర. మాధవి-నవీన్ గౌడ్ మాజీ సర్పంచ్ మధుర,బాయికాడి సుధాకర్ మాజీ సర్పంచ్ నాగుల్ దేవ్ పల్లి గార్లు ఉన్నారు. ఈ సందర్భంగా మచ్చ నరేందర్ మాట్లాడుతూ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించలేని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తూ,పోలీసుల తో ముందస్తు అరెస్టులు చేయిస్తుందని దుయ్యబట్టారు.ఇకనైనా పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని సూచించారు.

## నత్తనడకన కొన"సాగు" తున్న బ్రిడ్జి పనులు

### - నెలలు గడిచినా పూర్తికాని బ్రిడ్జి

### - కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనం

చేర్యాల, మార్చి 27, (తెలంగాణ పత్రిక): చేర్యాల మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద నిర్మిస్తున్న కుడిచెరువు వర్షపు నీరు పోయే విధంగా పాత బ్రిడ్జిని తీసివేసి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటికీ అసంపూర్తిగా, నత్తనడకగా పనులు జరుగుతున్నాయి. సిద్దిపేట నుండి జనగాం వెళ్లే రోడ్డు మధ్యలో ఒక పక్క అసంపూర్తిగా కట్టి మరొక పక్క గుంతలు తీసి వదిలేశారు. ఈ ప్రాంతం వాహనాలతో నిత్యం రద్దీగా ఉండటం వల్ల పక్కల షాపులలో దుమ్ముచేరి వస్తువులు పాడైపోతున్నాయి. దుమ్ము, దూలి పీల్చుకోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎప్పుడో ఒకసారి దుమ్ము లేవకుండా నీరు పోసి చేతులు దులుపు కుంటున్నారు. బ్రిడ్జి పనులు మాత్రం నెలలు తరబడి జరుగుతూనే ఉన్నాయి. కొద్ది వర్షానికి బురద మయం అవ్వడం వల్ల ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణంలో ఉండటంవల్ల కనీసం ప్రమాద హెచ్చరికను బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. రాత్రి వేళలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ బ్రిడ్జి పూర్తిగా నిర్మాణం అయ్యేది ఎప్పుడో, ప్రయాణం సాఫీగా సాగేది ఎప్పుడో అని ప్రజలు అసహనానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జిని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# రానున్న రోజుల్లో ఆడపిల్లలదే బంగారు భవిష్యత్తు

## పెనుబల్లి మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్



పెనుబల్లి, మార్చి 27 (తెలంగాణ పత్రిక):ఆడపిల్లలు పుట్టడం అదృష్టం అని, రానున్న రోజుల్లో ఆడపిల్లలదే బంగారు భవిష్యత్తు అని పుట్టబోయే ఆడపిల్లలందరూ మా బంగారు తల్లులని పెనుబల్లి మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్ అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ ఏసిడిపిఓ మెహరున్నిసా ఆధ్వర్యంలో నిర్వహించిన పెనుబల్లి మండల పరిధిలోని గంగాదేవి పాడు గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన బాలింత బానోత్ కుందన,రమేష్ దంపతుల గృహంలో నిర్వహించిన బేటి జన్మోత్సవ్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురంధర్ పాల్గొని కుందన కుటుంబాన్ని అభినందించి, భర్త అత్త మామలను శాలువాలతో సన్మానించి స్వీట్ బాక్స్ ను, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఏ సిడిపిఓ మెహ్రూనిస్సా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మార్చ్ నెలలో పుట్టిన ఆడపిల్లల కుటుంబాలను న్యూ బోర్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం లో భాగంగా సన్మానించామన్నారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతను తొలగించి పుట్టిన ఆడపిల్లలను ప్రోత్సహించాలని ప్రాజెక్ట్ పరిధిలో పుట్టిన ఆడపిల్లల తల్లిదండ్రులను కుటుంబాన్ని ప్రతి బుధవారం వారి ఇంటి వద్దకు వెళ్లి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం మండల లెవెల్ చైల్డ్ ప్రొడక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు మల్లీశ్వరి, రాజ్యలక్ష్మిఅంగన్వాడి టీచర్లు కృష్ణకుమారి,మంగమ్మ, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాను నాయక్‌కు ఘనంగా నివాళులు



సుజాతనగర్ మండలం మార్చి 27( తెలంగాణ పత్రిక ) ఈరోజు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జాటోత్ రాను వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ జటోత్ రాను నాయక్ 75వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు లంబాడ మహా పోరాట యోధుడు జాటోత్ రాను నాయక్ 1950 మార్చి 20 న ముంద్రాయి దొర గుండాలతో పోరాడుతూ వీరమరణం చెందాడని అన్నారు నిజాం ప్రభుత్వం హెూం డిపార్ట్మెంట్ నివేదికలు పరిశీలిస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు ఆనాడు తెలిశాయని అన్నారు కమ్యూనిస్టు పార్టీ తెలంగాణకు రాకముందే రాను నాయక్ కుటుంబం దొరలను ఎదిరించి భూములపై తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసింది రాను నాయక్ కుటుంబమేనని అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ్ గుండాలను నిజాం రజాకారులను ఎదిరించిన ధైర్యశాలి రాను నాయక అని అన్నారు ఇలా అనేక పోరాటాలు చేస్తూ ఉంటే ఆయన ఆచూకీ కోసం అనేకమంది ద్రోహులను రజాకారులు నియమించుకున్నారు చివరకు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ముంద్రాయికి సమీపంలో నున్న నీలి బండ తండాలో రాను నాయక్ అతని ఉద్యమ సహచరుడుని పోలీసులు పట్టుకొని ముంద్రాయి భూస్వాముల గడిలో ఒక బండి చక్రానికి కట్టేసి అతి కిరాతకంగా హింసించి చంపుతుంటే ప్రజలు కన్నీరు మున్నీరయ్యె అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్ సంపత్ నాయక్ సీతారాం నాయక్ హుస్సేన్ నాయక్ కిషన్ నాయక్ రవి నాయక్ హర్సింగ్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్. మాజీ గ్రామ పంచాయతీ సర్పంచుల అరెస్టు!

వేంసూరు,మార్చి27,(తెలంగాణ పత్రిక):- బి.ఆర్.ఎస్.పార్టీ తరపున నాడు గెలిచిన గ్రామ పంచాయతీ సర్పంచులు అయిన నేటి మాజీ సర్పంచుల ను గురువారం వేంసూరు పోలీసులు అరెస్టు చేశారు.వివరాలలోకి వెళితే పదవిలో వున్న కాలంలో గ్రామ పంచాయతీ లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుంటే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వుండే దానికి నాటి సర్పంచులు,గ్రామ పంచాయతీల కార్యదర్శులు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి పరిపాలన సవ్యంగా సాగించారు.ఇంతలో ఎన్నికల కోడ్ వచ్చి ఆ బిల్లులు మంజూరు కాకుండా ఆగిపోయాయి.తరువాయి సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి బిల్లులు మంజూరు చేయకపోవడంతో మాజీ సర్పంచులకు భారంగా మారింది.దీంతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో చర్చ చేయాలని కోరుతూ గురువారం నాటి సర్పంచులు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మండల పరిధిలోని చౌడవరం గ్రామ పంచాయతీ



మాజీ సర్పంచ్ గాయం రా%శీ%బాబు,చౌడ వరం తండా మాజీ సర్పంచ్ మూడు రాందాస్,లింగపాలెం మాజీ గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర రమేష్ లను అరెస్టులు చేశారు.

# అక్రమ అరెస్టులు రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటైపోయింది సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 27 :న్యాయమైన సమస్యల సాధన కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయించడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటు అయిపోయిందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. గురువారం రాజాపేట మండలం జాల గ్రామం లో ఉదయం స్వగృహం నుండి గుంటి మధుసూదన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు.సొంత పూచికత్తు పై విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ బిల్లుల మంజూరి కోసం సర్పంచులు చేస్తున్న న్యాయపోరాటం అక్రమ అరెస్టులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.అక్రమ అరెస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శకు గురవుతూ ప్రజల్లో చులకన భావం ఏర్పడిందన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవాల సంఖ్యను పెంచాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 27:ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ సిబ్బంది రిజిస్టర్ ,ఓపి, ఇన్ పేషెంట్లు ,మందులు, ఇతర రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా? ప్రతిరోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు? ఎన్ని గర్భిణీ స్త్రీ కేసులు ఉన్నాయని? ప్రశ్నించారు. ఏమైనా సమస్యలున్నాయా ?అని ప్రశ్నించగా విద్యుత్ సమస్య ఉందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలని, ఆబార్షన్లను నియంత్రించాలని, అలాంటి వాటిని ప్రోత్సహించొద్దన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే విధంగా అర్హులైన జంటలను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.

# మాదిగలకు మంత్రిపదవులో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:: మోదుగు జోగారావు.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- కొత్తగూడెం నియోజవర్గ పరిధిలోని. చుంచుపల్లి మండల కేంద్రంలోని. మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు, మరియు, మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్ తో కలిసి యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ గౌ.ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ,తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు సముచిత స్థానం కల్పించి,తను అసెంబ్లీలో యస్.సి.వర్గీకరణకు చట్టం చేసినదాని సామాజిక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేసినారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరియు ఎం.పి.స్థానాలలో మాదిగలకు చట్ట సభలలో అవకాశం కల్పించలేదని,అందుకే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని,హైదరాబాద్ లో ఎం.యల్.సి.స్థానానికి యస్.సి.కార్పొరేషన్



మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని పత్రిక ప్రకటన ద్వారా కోరినారు.

## క్వింటాల్ బియ్యం అందజేత...- మృతుని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు



నంగునూరు, మార్చి 27 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఎడ్ల పోచయ్య వారం కిందట అనారోగ్యంతో మృతి చెందారు. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాగుల కృష్ణ ద్వారా విషయం తెలుసుకున్న టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి చెరో 50 కిలోల బియ్యం పంపించారు. మొత్తం క్వింటాల్ బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం ఎడ్ల పోచయ్య కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చెలికాని యాదగిరి, బీసీసేల్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్, కిషన్, శివప్రసాద్ గౌడ్, గడ్డం సాయి శ్యామ్, దేవులపల్లి శ్రీకాంత్, నీల రాకేశ్, ఎడ్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నింజ్ పనులను వేగవంతం చేయాలి ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 27)జహీరాబాద్ నియోజకవర్గం లో గతం లో ఏర్పడి నింజ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని నేడు అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావుగతం లో (2011 వ సంవత్సరం లో ) ఏర్పాటైన నింజ్ ప్రాజెక్ట్ లోని కంపెనీలకు సంబంధించి పనులు ప్రారంభించిన ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదు అని కావున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని దీని ద్వారా జహీరాబాద్ నియోజవర్గ ప్రజలకు ఉపాధి కలుగుతుంది అని కోరారు అలాగే జహీరాబాద్ నియోజవర్గం లోని బాలికల ఉర్దూ మీడియం కళాశాలలో లెక్చరర్లు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు అని వెంటనే ప్రభుత్వ లెక్చరర్లు ను నియమించాలని నియోజకవర్గ విద్యార్థినిల భవిషత్తును కాపాడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు

## తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి ను కలిసిన డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 27,(తెలంగాణ పత్రిక):తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజ్ ను మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఢిల్లీలో కలిశారు. న్యూఢిల్లీలోని అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యాలయంలో, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సమావేశమై పార్టీ పరిస్థితిపై చర్చించారు. పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయంకోసం కృషి చేయాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు నర్సారెడ్డి పేర్కొన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమం యొక్క ప్రధానలక్ష్యాన్ని జిల్లా అంతటా గ్రామాలలో పాదయాత్రల ద్వారా ప్రజలకు వివరించి విజయవంతం చేయాలని చెప్పినట్లు నర్సారెడ్డి తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పొన్నంతో చర్చించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, మార్చి 27, (తెలంగాణ పత్రిక)హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు మరియు పలు సమస్యలపై గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా శాసనసభ్యులు పర్నికా రెడ్డి, యశశ్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా!

సత్తుపల్లి,ఆర్,సి,మార్చి27, (తెలంగాణ పత్రిక):- గురువారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచులకు అధికారంలో వున్నప్పటి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదారాబాద్ వెళ్లకుండా ఖమ్మంజిల్లా కల్లూరు పట్టణ పోలీసులు మాజీసర్పంచులను అరెస్ట్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా గౌరవ మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచులను శాంతియుత పోరాటానికి హైదారాబాద్ వెళ్లకుండా అరెస్టులు చేయించడం హేయమైన చర్య అని మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్ అన్నారు.అరెస్టయిన వారిలో కప్పలబంధం గ్రామ మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్,బత్తులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శీలం పుల్లారెడ్డి,చంద్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్,యజ్ఞనారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ,ఎర్ర బోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ తదితరులు వున్నారు.

# సుజాతనగర్‌లో మెడికల్ షాపుల మాయాజాలం

## - నామమాత్రంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

సుజాతనగర్ మండలం మార్చి 25( తెలంగాణ పత్రిక :సుజాతనగర్ మండలంలోని మెడికల్ నిబంధన పాటించని మెడికల్ షాప్ లు మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి.. కానీ సుజాతనగర్ మండల కేంద్రంలో మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.: మీకు తల నొప్పోందా..? జ్వరం వస్తోందా? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు, అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. తలెత్తిన అనారోగ్యం గురించి చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులూ ఇస్తారు. ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో... ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఈ విధంగా సుజాతనగర్ లో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. అల్లోపతి మెడిసిన్ విచ్చలవిడి అమ్మకాలపై ఔషధ నియంత్ర అధికారులు పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు చేయడం. నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా మంది దుకాణదారులు పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొందరు దగ్గుకు వాడే సిర్పలు తాగుతున్నారు. కోరెక్స్, పెన్సిడ్రిల్ వంటి ఔషధాలు కొంత మత్తును కలిగిస్తాయి. ఆల్కహాల్, ఇతర మత్తు పదార్థాలకు బానిసైనవారు అవి దొరకని సమయాల్లో మెడికల్ సిర్పలు వాడుతున్నారు. ఈ తరహా సిర్పలు డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరెన్ని, ఏమి అడిగినా ఇచ్చేస్తున్నారు. ఎక్స్పైర్డ్ మందులూ అమ్ముతున్నారట డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన కంపెనీ ఔషధాలు లేకుంటే, వాటికి బదులు వేరే కంపెనీ మందులను అంటగడుతున్నారు. ఏమన్నా అంటే.. 'సేమ్ ఫార్ములా.. కంపెనీ మాత్రమే వేరు. ఇది కూడా దానిలాగే పనిచేస్తుంది.' అని చెబుతున్నారు. జిల్లాలో పనిచేసే డ్రగ్ ఇన్స్పెక్టర్ల అడ్రెస్సే లేదు. వారు ఎక్కడ ఉంటారో.. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్నారు. అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది,, సుజాతనగర్ లో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి.. మెడికల్పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను




నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు. మామూళ్ల మత్తులో... డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిస్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్సంటేజీలు మాట్లాడుకొని... జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లగొప్పు పుల్లయ్య అత్త గురజాల జయలక్ష్మ జల దశ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు




సుజాతనగర్ మండలం మార్చి 27 (తెలంగాణ పత్రిక):ఈరోజు సుజాతనగర్ మండల లో సిరిపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లగొపు పుల్లయ్య అత్తగురజాల జయలక్ష్మి దినదశ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ బచ్చలకూర శ్రీనివాసరావు,కాట్రాల తిరుపతిరావు, కొండ కృష్ణ నర్రా శివరామకృష్ణ నల్లగొపు పుల్లయ్య గండమల భాస్కర్ భూక్యా శంకర్ చప్పిడి వెంకటేశ్వర్లు కొంపెల్లి ఐలయ్య కిషన్ ప్రసాద్ లిక్కి నాగరాజు కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో 'పొదెం' భేటీ:పార్టీ పురోగతిపై చర్చ



కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఏజెన్సీ. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు 'పొదెం' వీరయ్య, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో న్యూఢిల్లీలోని ఏఐసీసీ పంచాయతీరాజ్, కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా 2018 నుంచి జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, 2023 ఎన్నికల తర్వాత జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పొలిటికల్ సినారియో పై చేర్చించారు.పార్టీ పటిష్ట అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇతర కార్యకలాపాలపై కూడా కులంకషంగా చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకుంటానని, పార్టీ నాయకులు కార్యకర్తలకు తగిన గుర్తింపు త్వరలోనే లభిస్తుందని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారని 'పొదెం' వెల్లడించారు.

## పాల్వంచ మండల కేంద్రంలో అక్రమ. ఇసుక తోలకాలు




కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. దంతల బోరు. గ్రామపంచాయతీ నుండి. నాగారం మీదుగా. పాల్వంచకు నిత్యం పదుల సంఖ్యలో. ట్రాక్టర్లతో ఇసుక రవాణా జరుగుతుంది. ఒకపక్క ప్రజా ప్రభుత్వం. రేవంత్ రెడ్డి. ఇసుక అక్రమార్కులపై. కఠినంగా వ్యవహరించాలని. జిల్లా అధికారులకు. హెచ్చరికలు జారీ చేసిన. నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న అధికారులను. మామూలు మత్తులో దూకుతున్న అధికారులను. పైన చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని. లేకుంటే అక్రమ ఇసుక రవాణా. విచ్చలవిడిగా. దోపిడి గురవుతున్న. ప్రభుత్వ ఆదానికి గండి కొడుతుంది దళారులను. నీకేనా ఆపే నాథుడు లేరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి. ఇసుక మాఫియా పైన. చర్యలు తీసుకోవాలని. వారిపై పిడిఎఫ్ కేసులు పెట్టాలని. జరీ మన విధించి జైలుకు పంపాలని. ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. లేని పక్షంలో. జిల్లా కలెక్టర్ కి నివేదిక అందిస్తామని. వారి హెచ్చరిస్తున్నారు.

## సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు కు ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 26మార్చ్ ( తెలంగాణ పత్రిక)మెండు రాజమల్లుకు, టి. పి. సి. సి. రాష్ట్ర కన్వీనర్ యాస యుగేందర్, ఐ. ఎల్. పి. ఎ. రాష్ట్ర సభ్యులు మారపాక రమేష్ కుమార్, మాట్లాడుతూ మెండు రాజమల్లు అనేక ఆర్థిక కష్టాలను ఎదుర్కొని కిందిస్థాయి నుండి అనగా ఒక గుమస్తా మెజిస్ట్రేట్గా ఎదగడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు కొత్తగూడెం లీగల్:: హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మెండు రాజమల్లు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా కొత్తగూడెంలో బాధ్యతలు స్వీకరించారు. ఐ. ఎల్. పి. ఎ.రాష్ట్ర బాధ్యులు మారపాక రమేష్ కుమార్, టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ యుగంధర్ నాయుడు మెండు రాజమల్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎల్. పి. ఎ. నాయకులు చిన్నికృష్ణలు పాల్గొన్నారు.



## ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన మరియు వాటర్ బాటిల్స్ వితరణ



పినపాక, మార్చి 27(తెలంగాణ పత్రిక):నిట్ట రాంబాబు జ్ఞాపకార్థం ప్రాథమికోన్నత పాఠశాల బండారుగూడెంలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన మరియు వాటర్ బాటిల్స్ వితరణను వారి కుటుంబ సభ్యులు నిట్ట సుజాత ప్రియ ప్రణయాలు అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ స్వర్ణ జ్యోతి మరియు టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్ లు హాజరై మాట్లాడుతూ ఇట్టి నిట్ట రాంబాబు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులు వారి పని చేసిన పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు భోజన వితరణ మరియు వాటర్ బాటిల్ సందటం ఎంతో అభినందనీయం అన్నారు సామాజిక సేవ సామాజిక స్పృహలను విద్యార్థులలో పెంపొందించడానికి ఆయన జ్ఞాపకార్థం ఈ విత్తరణలను అందించారు అని అన్నారు విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమ అనురాగాలను మరిచిపోకుండా వారి ఆత్మకు శాంతి కలిగే విధంగా ఈ వితరణ అందించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఇట్ట రాంబాబు సార్ టీచర్లు గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు బొల్లు ఐలయ్యయాక్షన్ ఫర్ ఇంటిగ్రేట్ డెవలప్మెంట్ ప్రతినిధి నాగుల జ్యోతి స్కూల్ హెచ్ఎం సావిత్రి స్కూల్ టీచర్స్ రామారావు సరస్వతి మరియు కుటుంబ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27 :2024-25విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని ప్రభుత్వ, మరియు ప్రైవేటు కళాశాలల యందు చదువుచున్న యస్.సి. యస్.టి. బి.సి. ఈబి.సి.,మైనారిటీ విద్యార్థినీ,విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఇంత వరకు దరఖాస్తు చేసుకొని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ గడువు పొడిగించిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) డి.కె.వసంతకుమారి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 100% పోస్ట్ మెట్రిక్ ఉపకార వేత నాలు (ఫ్రెష్ మరియు రెన్యువల్) ఉపకార వేతనాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది.31.05.2025 వరకు గడువు కలదని, అదే విధంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థినీ/విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ 100 % జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థినీ, విద్యార్థుల యొక్క బ్యాంక్ అకౌంట్ వివరములు తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.ఆదే విదంగా ఆధార్ కార్డులో మరియు స్టడీ సర్టిఫికెట్స్ ఒకే విధమైన వివరములు కలిగి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్చేసుకోవాలని తెలిపారు.విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ పాస్ వెబ్ సైట్ http://telanganae pass.cgg.gov.in (E- Pass Portal) నందు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

### అన్నపూజ,పలరసాలు, సప్తవర్ణాలతో బోలా శంకరుడికి అభిషేకాలు.





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27 రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన మైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని గురువారం పరమశివుడికి విశేష పూజలు జరిగాయి.ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాళ్ల శేఖర్ పద్మ దంపతులు, రంగ నర్సింలు లక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో భజన భక్తి గీతాలతో మార్మోగింది. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం,వివిధ పలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి. భక్తులచే అభిషేకాలు,తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో బిర్రు శ్రీనివాసులు,బిర్రు లక్ష్మీ,బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కూనూరు బిక్షపతి, నంగునూరు రాజు,పెద్ది సంతోషిని,ఉప్పల స్వప్న, మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు

గరిడేపల్లి,మార్చి 27(తెలంగాణ పత్రిక):సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్ న గర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఈ ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు ఘననీయంగా పెరగడం వలన ఎక్కువమంది విద్యార్థులు, అదేవిధంగా సమాజంలో ఎన్నో కుటుంబాలు చాలా మంది సైబర్ నేరాల బారిన పడటం జరుగుతుందన్నారు.కాబట్టి ఈ విషయంపై విద్యార్థులు తమ యొక్క కుటుంబ



సభ్యులకు అవగాహన కల్పించి,సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలను ప్రోత్సహించడం జరిగింది.

## పాముకాటుకు గురైన మాజీ ఎంపీటీసీ ను పరామర్శించిన సండ్ర!



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి27, (తెలంగాణ పత్రిక)- సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు విసంపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల పాముకాటుకు గురికాగ మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం పట్టణంలో గల కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్నారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వరరావుని పరామర్శించి,బి. ఆర్.ఎస్. అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. వెంకటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిసిస్తూ భవంతున్ని వేడుకుంటున్నానని సండ్ర తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మార్చి 27, (తెలంగాణ పత్రిక)కృష్ణ జిల్లా, విసన్నపేట మండలం, లక్ష్మీపురం గ్రామంలో గురువారం జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్సనల్ ఫోటో గ్రాఫర్ రాజా కుమారుడి అన్నప్రాసన వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా!

సత్తుపల్లి,ఆర్,సి,మార్చి27, (తెలంగాణ పత్రిక):- గురువారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచులకు అధికారంలో వున్నప్పటి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదారాబాద్ వెళ్లకుండా ఖమ్మంజిల్లా కల్లూరు పట్టణ పోలీసులు మాజీసర్పంచులను అరెస్ట్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా గౌరవ మాజీ ప్రజా ప్రతినిధులైన సర్పంచులను శాంతియుత పోరాటానికి హైదారాబాద్ వెళ్లకుండా అరెస్టులు చేయించడం హేయమైన చర్య అని మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు నందిగం ప్రసాద్ అన్నారు.అరెస్టయిన వారిలో కప్పలబంధం గ్రామ మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్,బత్తులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శీలం పుల్లారెడ్డి,చంద్రుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్,యజ్ఞనారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి సూర్యనారాయణ,ఎర్ర బోయినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ తదితరులు వున్నారు.



# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27 :సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ..యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు.ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని,అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని,గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు.దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు .డిఆర్డిఓ,ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు.వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్,ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని,దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని,ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు.అసెంబ్లీ నియోజకవర్గాలు,మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్,పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం,క్యాంటీన్,చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు.మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు.జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా,సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని,మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా,సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత,డి.ఈ.ఓ. సత్యనారాయణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఆడపిల్లలకు స్వీట్లు, ప్రశంసా పత్రం అందజేత



వేంసూరు, మార్చి 27, (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామపంచాయతీలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు పుట్టిన ఆడపిల్లలకు స్వీట్లు మరియు ప్రశంసా పత్రాన్ని ఎంపీడీవో రాజారావు, ఐ సి డి ఎస్ సి డి పి ఓ. కనకదుర్గ అందజేశారు. శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భవాని, పంచాయతీ సెక్రటరీ శివసాయి, మరియు అంగన్వాడీ టీచర్లు. వీర వెంకమ్మ, పద్మ, శాలిని, రమాదేవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట డిపో మేనేజర్ గా మురళీ కృష్ణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27 యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ గా సి.ఎచ్ మురళీ కృష్ణ గురువారం భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆర్టీసీ డిపో కార్మికులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపో కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణ కు డిపో సిబ్బంది ముత్యాలు, మనోజ్ కుమార్,శ్రీనివాస్ లు స్వాగతం పలికారు.

## నీటి ఎద్దడి సమస్యకు నిధులు కేటాయించాలి: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27: అసెంబ్లీ లో గురువారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నీటి సమస్య పై మాట్లాడారు.గ్రామాలలో సర్పంచులు ఎంపిటిసిలు లేకపోవటం వల్ల నీటి ఎద్దడి ఎక్కువైందన్నారు.మన ప్రభుత్వం లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో విలేజ్ సెక్రటరీ లకు కొన్ని నిధులు ఇవ్వాలని దీని ద్వారా మంచినీటి ఎద్దడి తిరుతుందన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు మంజూరు చేయాలని కోరారు.నీటి ఎద్దడి కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.భక్తులు ఎక్కువగా వచ్చే ప్రాంతం కావున నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.మిషన్ భగీరథ కోసం 210 కోట్ల తో మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని.ఈ పనులను తొందరగా ప్రారంభీంచాలని ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా గీసుకొండ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మిడివెల్లి పట్టాభి ఉద్యోగ విరమణ అభినందన సన్మానసభ

వరంగల్ జిల్లా మార్చి 27 (తెలంగాణ పత్రిక): వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మిడివెల్లి పట్టాభి ఉద్యోగ పదవీ విరమణ అభినందన సన్మాన సత్కార కార్యక్రమం, స్థానిక హైస్కూల్ మైదానంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సత్కార కార్యక్రమానికి స్థానిక హైస్కూల్ ఇంచార్జీ విటోభా అధ్యక్షత వహించగా, వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, జనగాం జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ , యూటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు చావ రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాజు, పిఆర్టీయు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి,గీసుకొండ ఎంపిడిఓ, ఎంఈవో, వివిధ మండలాల ఎంఈవో లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పట్టాభి బంధుమిత్రులు, విద్యార్థులు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉపాధ్యాయ వృత్తిని క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి వేలాది మంది విద్యార్థులను ఉన్నతశిఖరాలను అధిరోహింపజేసిన పట్టాభి ని జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్ అభినందించారు.



## యువత బెట్టింగ్లకు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

### మాజీ ఆర్టీఏ మెంబర్‌బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు పంతం కృష్ణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 27 :యువత బెట్టింగ్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాజీ ఆర్టీఏ మెంబర్‌బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు పంతం కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెట్టింగ్ యాప్లలో డబ్బులు పెట్టి ఆర్థికంగా కృంగిపోయి అప్పుల పాలై, ఆస్తులు అమ్ముకొని, అవమానాలపాలై ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో యువత ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకొని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని అన్నారు. లోన్ యాప్లు కూడా చాలా ప్రమాదంగా మారాయని కొంత మొత్తంలో లోను తీసుకుంటే అధిక మొత్తంలో వడ్డీలు వేసి కట్టని వారిపై అసభ్యకరంగా వారి మిత్రులకు కుటుంబ సభ్యులకు పోస్టులు పెట్టడంతో అవమానాలు భరించలేక కొందరు ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన చెందారు.చాలామంది యువకులు భారీ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నారని అవమానం భరించలేక బయటపెట్టని వారు చాలామంది ఉన్నారని అన్నారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు పెద్దలు గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు.పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందన్నారు. ప్రస్తుతం మత్తు పానీయాలు తాగడం సేవించడం సర్వసాధారణం అయిపోయిందని ఇలాంటి ఆచారాన్ని వదులుకొని సన్మార్గంలో నడిచినప్పుడే సమాజం మనల్ని గౌరవిస్తుందన్నారు. ఏది ఏమైనా యువతే దేశానికి భావి భారత పౌరులు కాబట్టి సన్మార్గంలో నడిచినప్పుడే అన్ని రంగాలలో మంచి జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని మోసగించిన నిందితునికి 27 ఏళ్లు జైలు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 27: నల్లగొండ జిల్లా కనగల్ మండల పరిధిలోని పర్వతగిరి గ్రామానికి చెందిన నల్లబోతు జగన్ గుర్రంపోడు మండలం శాఖపురం గ్రామానికి చెందిన యువతికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన తరువాత మాట మార్చగా బాధితురాలు నిందితుడు నల్లబోతు జగన్ పైన గుర్రంపోడు పోలీస్ స్టేషన్లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించి సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించగా నిందితునికి జిల్లా అదనపు సెషన్ %ఉ% ఎస్సి ఎస్టీ కోర్ట్ క్రింది విధంగా దోషిగా నిర్ధోషించబడింది. నిందితుడికి 10 సంవత్సరాలు జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా. ఎస్సీ ఎస్టీ చట్టంలోని సెక్షన్ 3(2)(వి) కింద నేరానికి నిందితుడికి పది (10) సంవత్సరాల జైలు,1000 రూ...జరిమానా.ఐపీసీ సెక్షన్ 420 కింద నేరానికి నిందితుడికి ఏడు (7) సంవత్సరాల జైలు,1000/- జరిమానా.నిందితునికి మొత్తం 27 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిందనీ జిల్లా ఎస్పితెలిపారు.ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించినా అప్పటి విచారణ అధికారులు:ఎస్ డి పి ఓలు మహేశ్వర్,ఆనంద్, ఏఎస్ఐ ఎండి ఖలీల్ అహ్మద్,గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్, ప్రస్తుత ఏఎస్పి పి.మౌనిక ఐపీఎస్, ఎస్ హెచ్ ఓ:పి.మధు,సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పిఎస్ గుర్రంపోడ్, సీడీవో ఇంతియాజ్ హమ్మద్,లైజన్ అధికారులు పి.నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ పై ఉపన్యాసం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి పవన్ కుమార్ విద్యార్థులకు అప్లికేషన్స్ ఆఫ్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ పైన ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా నిత్యజీవితంలో డిఫరెంటిల్ ఈక్వేషన్స్ యొక్క అనువర్తనాలను ఉదాహరణ ల ద్వారా అత్యంత సరళ పద్ధతిలో వివరించారు. ఈ ఉపన్యాసం ఇచ్చినందుకుగాను డాక్టర్ డి పవన్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మరియు గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రావణ్ కుమార్ లు అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు,ధర్మపురి,డాక్టర్ అడివిష్ణు, వాణి, డాక్టర్ బిక్షమయ్య, మనోహర్, , కృష్ణప్రసాద్, శ్రీనివాస మహేష్, శైలజ, జగన్నతం, మహేష్, దీపిక, భార్గవి లు పాల్గొన్నారు



## పిల్లలకు కుంగ్ ఫు ఉచిత శిక్షణ కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో విక్రమ్ ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం బాగుండాలని నేపథ్యంతో ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లలు జ్ఞానం పెరగడంతో పాటు బరువు అధికంగా పెరగకుండా ఉంటుందని, మానసిక ఒత్తిడి కి గురి కాకుండా, తమ ఆత్మ రక్షణ ప్రయత్నమే కాకుండా ఆరోగ్యం కూడా బాగుంటుందని, ఎప్పుడు ఇంటిలోనే ఉండకుండా ఇలాంటి కార్యక్రమాలకు పిల్లలను ప్రోత్సహించాలని తద్వారా పిల్లల ఆరోగ్యంతో పాటు ఎదుగుదలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దాదాపు 70 మంది పిల్లలు హాజరవుతున్నారని ఇంకా పిల్లలు ముందుకు రావాలని సూచించారు

## చింతామణి పల్లిలో దారుణ హత్య



కామారెడ్డి, మార్చి 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతామణి పల్లి గ్రామంలో దారుణ హత్య జరిగింది. ముత్యంపేటకు చెందిన గొల్ల రమేష్ ను దారుణంగా కట్టెలతో దాడి చేసి గాయపరచడంతో గాయాలపాలై ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు చింతామణి పల్లి గ్రామస్తులు తెలిపారు. కారు అమ్మకం కొనుగోలు విషయంలో గొడవ జరిగి దాడి జరిగింది. కారు డబ్బుల కోసం చేసిన దాడిలో ముత్యంపేట గ్రామస్తులు చనిపోయాడని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు ఆటంకం కలగకుండా దోమకొండ ఎస్సై డి స్రవంతి ఆధ్వర్యంలో లతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వినాయక్ నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి, మార్చి27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోనివినాయక్ నగర్ కాలనీలో గల సమస్యలపై ప్రధానంగా నీటి సమస్య ,డ్రైనేజీ, రోడ్లు మొదలగు సమస్యలపై గురువారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆ కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఈ వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకుంటామని, తగినన్ని వాటర్ ట్యాంకర్ లని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలపై నిధులు వచ్చాక ఒక్కొక్క సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం, కోశాధికారి డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ రవీందర్, విజయ్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి , డి.రాజు, రిపోర్టర్ సంజీవ్, నర్సయ్య, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి- లోకేష్ కుమార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 27:ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ,సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకెపి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు.యుడిఐడి నంబర్లు , సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు . సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు.సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా మార్చి 27 (తెలంగాణ పత్రిక) వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభతరమైన మార్కెట్ అందుబాటులో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈలాంటి రైతు ఉత్పాదక మేళాలు రైతుల్లో కొత్త అధ్యాయానికి బాటపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు. మండలాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు . ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్ పి ఓ లు అభివృద్ధి సాధించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించేలా ఒక ఎఫ్ పి ఓ తయారుచేసిన టీ కప్పుల మాదిరిగా వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణ చేయాలని అన్నారు. రైతు ఉత్పాదక సంస్థల ద్వారా రైతులు ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ 2025 కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 40 కి పైగా ఎఫ్ పి ఓ లు వ్యవసాయ అనుబంధ శాఖలు 10కి పైగా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. సాంకేతికత బదిలీలో భాగముగా వివిధ విషయ నిష్ణాతులు , ఎఫ్ పీ ఓ లకు రైతు ఉత్పత్తి దారు సంఘాల స్వావలంబన, వ్యవసాయ అనుబంధ రంగాలలో పాటించవలసిన మెలకువలు, వివిధ రుణ సదుపాయములపై అవగాహన, బాంకు లింకేజ్, విభిన్నతతో, వైవిధ్యంగా ఎఫ్పీ వోలు చేపట్టవలసిన కార్యక్రమాలు, కార్యచరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి పథకాలు వాటి సద్వినియోగం, వివిధ శాఖలకు చెందిన విషయ నిష్ణాతులతో అనుసంధానం తదితర అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి సంగీతలక్ష్మి, సంఘటితంగా నిర్వర్తించవలసిన కార్యక్రమాలు,... జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయం పౌల్ట్రీ, పశువుల గొర్రెల పెంపకం పైన....ఆపేడ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ ఎగుమతి తదితర అంశాలపై, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ శరత్ బాబు, విత్తన ఉత్పత్తి, వివిధ లైసెన్సులు పొందే ప్రక్రియ, హిందుస్థాన్ ఇండియా లిమిటెడ్,వెంకట సుధాకర్ సురక్షిత పురుగుమందుల వాడకంపై అవగాహన, సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ శ్రీనివాస్ ... మార్కెటింగ్ లింకేజీ పైన అవగాహన, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఉమా రెడ్డి, వ్యవసాయ సాగులో అధునాతన పద్ధతులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వరంగల్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి వాణిజ్య అంశాల పైన,... కరాని రాజేష్, ఎండుమిర్చి ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతుల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ మేళలో వివిధ ఏఫ్ పీ ఓలు 40 స్టాళు ఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదుగ్స్ ప్రథమ, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు అందించడం తో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతినిధులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ మూడు రోజుల మేళాలో సుమారు 40 ఎఫ్.పి.ఓలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని, విక్రయించాయని, దాదాపు 2500 మంది రైతులు ఈ మెళను సందర్శించారు. సుమారు లక్షన్నర రూపాయల ఎఎఫ్ పీఓల ఉత్పత్తులు స్టాళ్లలో అమ్మకం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి( డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్) రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పగడాల హత్య కు నిరసనగా సూర్యాపేట లో భారీ నిరసన ర్యాలీ

### - రీచ్ ఇండియా సంస్థ చైర్మన్ రెవ ధరవత్ లాకు రేణుక భాయ్ - తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు - ఇరుగు సంసోన్,బిషప్ దుర్గం ప్రభాకర్

### - సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(తెలంగాణ పత్రిక ) : సూర్యాపేట ఖమ్మం రోడ్డు లోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్, రీచ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ లో తెలంగాణా మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు ఇరుగు సంసోను, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడుతూ బుధవారం పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకుడిని హత్య చేసిన దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని,న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు.



సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల హత్య ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన పిరికి పందా చర్య అనీ అన్నారు ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్,రెవ పంది మార్క్పట్టణ కోశాధికారి పాస్టర్ స్పర్జన్ రాజు,పాల్వాయి అజయ్ పాస్టర్ సామెల్ 100 మంది పైగా పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

కామారెడ్డి, మార్చ్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి ) కామారెడ్డి జిల్లా లో ఇద్దరు పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు వారిని సస్పెండ్ చేసినట్లు కామారెడ్డి జిల్లా రాజేష్ చంద్ర ప్రకటించారు. బాన్సువాడ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ ఎస్ కిరణ్, హోంగార్డు ఎం గంగాధర్ లను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పాత బాన్సువాడ లో జరిగిన ఒక కల్లు దుకాణం ఘటనలో గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి పై దురుసుగా పోలీసులు ప్రవర్తించినందుకు క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేసినట్టు కామారెడ్డి జిల్లా ఎస్పీ ప్రకటించారు. విధుల నిర్వహణలో పోలీసులు ఏలాంటి దురుసు ప్రవర్తన, అతిగా ప్రవర్తించడం చేయవద్దని నిబంధనల మేరకు పోలీసులు విధి నిర్వహన చేపట్టాలని డ్యూటీలో దురుసుగా, అతిగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే తగిన చట్టరీత్య తీసుకుం టామని కామారెడ్డి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులన్ని త్వరలో పూర్తి చేస్తాం

### -రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్





ధర్మసాగర్, మార్చి 27 ( తెలంగాణ పత్రిక) :తెలంగాణలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్ని త్వరలో పూర్తి చేస్తామని నీటిపారుదల ఆయకట్టు పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం దేవాదుల ప్రాజెక్టు థర్డ్ ఫేస్ దేవన్నపేట్ పంపు హౌస్ లో మోటార్లను రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆన్ చేసి 584 క్యూసెక్కుల నీటిని పంపిణీ ప్రారంభించారు.అక్కడి నుండి నేరుగా ధర్మసాగర్ రిజర్వాయర్ నీటి విడుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నీటి ద్వారా జనగామ జిల్లాలోని 60 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. త్వరలోనే తెలంగాణలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జాయింట్ కలెక్టర్ ,నగర మేయర్ గుండు సుధారాణి దేవాదుల నీటిపారుదల అధికారులు ఆఫీసర్లు ఇంజనీర్లు వివిధ శాఖలకు చెందిన జిల్లా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాదికి ముందే చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలి

### సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 27 ఉగాది కంటే ముందే ఇందిరమ్మ చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్ ముందు చేయూత లబ్ధిదారులైన రెడ్డిపల్లి బిక్షం, పోలగాని లచ్చయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... నెల పూర్తికావస్తున్నా ఇంతవరకు చేయూత పెన్షన్కు సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయలేదని, రాష్ట్రంలో అనేక జిల్లాలకు నిధులు విడుదల అయినప్పటికీ సూర్యాపేట జిల్లాకు నిధులు విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు పెన్షన్లు అందించే వాళ్ళని ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు అంతా కూడా నెల చివరికి వచ్చినప్పటికీ కూడా పెన్షన్లకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించారని, కనీసం ఈ ప్రభుత్వ మైనా వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తే గత ప్రభుత్వం మాదిరిగారే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి సహా ప్రతినెల ఒకటో తేదీన లక్షలాది రూపాయల జీతాలు తీసుకుంటూ,,,దివ్యాంగులు వయోవృద్ధులు వితంతువులకుఇచ్చే ?2,000 పెన్షన్ లు ఇవ్వకుండా నెల చివరిదాకా వారిని అరిగోసపెడుతున్నారని ఇది ప్రభుత్వాలకు తగదు అని ఆయన హితవు పలికారు. గత ఎన్నికల సందర్భం లో చేయూత పెన్షన్లు రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ ఎర్రటి ఎండల్లో ప్రతిరోజు వయోవృద్ధులు వికలాంగులు పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని, అందువల్ల ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించే ప్రక్రియ తెలంగాణలో కూడా చేపట్టాలని ఆయన కోరారు

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### - రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలి

### - కంటి శస్త్ర చికిత్స సేవలను మెరుగుపరచాలని సూచించిన కలెక్టర్





వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 27 తెలంగాణ పత్రిక: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు, గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రారంభించిన కంటి శస్త్ర చికిత్స విభాగంలో సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ సి డి క్లినిక్ ను, అదేవిధంగా, మైత్రి ట్రాన్స్( ట్రాన్స్ జెండర్) క్లినిక్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీ ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం డిఈకి పలు సూచనలు చేశారు. అనంతరం, డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాల్స్ ని నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్ భవనాలను సందర్శించిన కలెక్టర్ నెలన్నర లోపు పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పించేందుకు అప్పగించాలని ఆదేశించారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొత్తం ఆగస్టు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, ఎన్ సి డి డాక్టర్ రామచంద్ర, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ లోకానికి తీరనిలోటు

### - సమగ్ర విచారణ జరిపి కారకులను వెంటనే అరెస్ట్ చేయాలి

### -ఎమ్మార్పీఎస్ కొడిమ్యాల మండల ప్రధాన కార్యదర్శి దుబ్బాక అరుణ్

జగిత్యాల జిల్లా, మార్చి 27 (తెలంగాణ పత్రిక) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కు మృతికి సంతాపంగా పాస్టర్స్, క్రైస్తవ నాయకులు, యువకులు కొవ్వొతులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ నాయకులు, లోకానికి తీరని లోటని, వారి మృతిపై పలు అనుమానాలు రేకెత్తుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులను అరెస్ట్ చేసి న్యాయం చేయాలాని, ఇది రెండు రాష్ట్రాల సమస్య కాదని, దేశ వ్యాప్తంగా క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి క్రైస్తవులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రశాంత్, ఏలీయా, ఎలీషా, జాన్సన్, క్రైస్తవ నాయకులు ఆదిత్య, పవన్,



కె. ప్రవీణ్, యం. ప్రవీణ్, యువజన నాయకులు అఖిల్, సతీష్, చరణ్, రాకేష్, ప్రేమ్ కుమార్, దానియేలు, సన్నీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను తన దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తా:ఏఎంసి ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 27 నిజామాబాద్ నగరంలోని గాంధీ గంజ్ లో గల కూరగాయల మార్కెట్ ను నిజామాబాద్ ఏఎంసీ ఛైర్మన్ ముప్పగంగారెడ్డి గురువారం పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డ్రెయినేజీ మరమ్మతుల పనులను పరిశీలించారు.

# మహిళా సాధికారితకు కృషి చేయాలి...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 27 టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలను తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మరకంటి భవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గడుగు గంగాధర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కౌన్సిల్లో మహిళా సాధికారతపై చర్చించడం అభినందనీయమన్నారు. మహిళా సాధికారతకు అందరం కలిసి కృషి చేస్తే సమాజంలో మార్పులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ను కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన నిజామాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారి...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 27నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ని మర్యాద పూర్వకముగా కలసిన నిజామాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా, ని స్వాగతిస్తూ అభినందించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత...

### - గ్రామస్తులకు ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 27. కోటగిరి మండల పరిధిలోని లింగాపూర్ శివారులోని అడ్కస్ లింగమయ్య గుట్ట ప్రాంతంలో గల 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలని తహసిల్దార్ కాంబ్లె గంగాధర్ కు లింగాపూర్ గన్నారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసుకున్నారని ఆరోపించారు. ఆ భూమిని సర్వే చేసి కబ్జాదారుల నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేగాం హన్మంతు సహకార సంఘం మాజీ చైర్మన్ భీమ్రావు పటేల్ పండిత్ రావు శ్రీధర్ గైని రాములు నీరడి రాములు గంగారం



భూమయ్య గంగాధర్ గన్నారం లింగాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీ.సీ.పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య మరియు ఎస్.ఐ గోవింద్ మరియు వారి సిబ్బందితో కలిసి వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పొట్టి గుట్ట తండా శివారులో జాకోర అడవి ప్రాంతంలో పేకాటాడుతున్న స్థావరంపై రైడ్ చేయడం జరిగింది.పదిమంది పేకటరాయుళ్ళునగదు 58,310/- రూపాయలుస్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం వారిని వర్ని ఎస్. హెచ్. ఓ. మహేష్ కి అప్పగించనైనది.



# అసభ్యంగా ప్రవర్తించిన విలేకరిపై కేసు నమోదు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-27 అసభ్యంగా ప్రవర్తించిన విలేకరిపై కేసు నమోదు ఘటన నిజామాబాదు జిల్లాలో జరిగింది. పోలీసుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెండోరా మండలం పోచంపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ ఇల్లు కట్టుకుంటున్న సమయంలో నరేందర్ గౌడ్ అని విలఖరి ఎస్సారెస్పీ జేఈకి ఫిర్యాదు చేసి అక్రమంగా కట్టుకుంటున్న ఈ ఇల్లు నిలిపివేయాలని కోరాడు. ఆ ఇల్లు మళ్లీ కట్టుకోవాలంటే అదే మహిళ కు రూ. 20000 జేఈ కి కచ్చితంగా ఇవ్వవలసిందని చెప్పాడు. జేఈ విలేకరి మాటకు తిరస్కరించినప్పుడు మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వవలసిందిగా మహిళ కోరడం జరిగింది. నరేందర్ గౌడ్ అనే విలేఖరి డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఆ మహిళాపై నానా బూతులు మాట్లాడుతూ ఆమెపై నిందలు వేశాడు. నువ్వు ఇల్లు కట్టుకోవాలంటే నా దగ్గరికి రావాల్సిందే అని బెదిరించాడు. సామూహిక లైంగిక దాడి చేశాడని మహిళ అతనిపై మెండోరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మెండోరా పోలీస్ స్టేషన్లో సెక్షన్ 354 కింద కేసు నమోదు చేసినట్లు మెండోరా ఎస్సై తెలిపారు.

# ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంగా మధుసూదన్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-27 నిజామాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా మధుసూదన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూటీ రీజనల్ మేనేజర్ సరస్వతి బదిలీపై రంగారెడ్డి రీజియన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు ఉద్యోగులు స్వాగతం పలికారు.



# ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు స్పందించిన ముఖ్యమంత్రి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27అసెంబ్లీ సాక్షిగా సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి.సోమవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా జరుగుతున్నాయి అని మాట్లాడటం జరిగింది.అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్నా కథనాలపై విచారణ జరపాలని ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని దోషులు



ఎంతటి వారినైనా ఉపేక్షిచకుండా చర్యలు తీసుకొవాలని అసెంబ్లీలో డిమాండ్ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి బుధవారం అసెంబ్లీలో సిట్ వేసి విచారణకు ఆదేశించడం జరిగింది.బెట్టింగ్ యాప్ ల నుండి యువతను రక్షించాలని బెట్టింగ్ యాప్ ఓనర్లపై చర్యలు తీసుకోవాలన్నా డిమాండ్ కు స్పందించి ముఖ్య మంత్రి గారు సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించడం పట్ల ఎమ్మెల్యే ధన్ పాల్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రమోస్షన్స్ కోసం ఎమ్మెల్సీకి జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ వినతి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27 జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ వివిధ జిల్లాల నుంచి నూతనంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్ రెడ్డిని కలిసి జిహెచ్ఎం అందరికి ప్రమోషన్స్ ఇప్పించాలని కోరడం జరిగింది. మే నెలలో ఇప్పించడానికి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. అలాగే అడిషనల్ డైరెక్టర్ లింగయ్యని కలిసి వెబ్ ఆప్షన్స్ వద్ద ఆగిపోయిన జిహెచ్ఎం ప్రమోషన్స్ ని ఇప్పించవలసిందిగా కోరగా మే నెలలో ఇప్పించడానికి ప్రభుత్వ అనుమతి పొందుతామని చెప్పడం జరిగిందిని తెలిపారు. కావున జిహెచ్ఎమ్ ఆస్పిరెంట్స్ అందరూ ఏకతాటిపై ఉండి వెబ్ ఆప్షన్స్ వచ్చేవరకు అన్ని జిల్లాల జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ స్పందించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ జస్వంత్, కృపాల్ సింగ్, దిలీప్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

# తిరుమల డెంటల్ కాలేజీ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో: బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 27 నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల లో బిజెపి కమిటీ ఆధ్వర్యంలో తిరుమల డెంటల్ కాలేజీలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు కులచారి.దినేష్ పాల్గొన్నారు.డిచ్ పల్లి మండల అధ్యక్షులు కర్ణ.చంద్రకాంత్, బీజేవైన్ జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ రెడ్డి,సురేష్ జనరల్ సెక్రటరీ సురేష్, విజయ్,శ్రీనివాస్ గౌడ్,రమణ, లక్ష్మణ్,విట్టల్ పాల్గొన్నారు.



# వన్ నేషన్,వన్ ఎలక్షన్ తో ప్రజలకు మేలు

ఎల్లారెడ్డి, మార్చ్27(తెలంగాణ పత్రిక):ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ ప్రజలకు మేలు జరుగుతుందని బీజేపీ ఎల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ లింగారావు,జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ అన్నారు.సదాశివనగర్ మండలంలో గురువారం 'ఒకే దేశం,ఒకే ఎన్నిక' అనే అంశంపై బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లింగారావు,విఠల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో లోక్ సభ,అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఖర్చు తగ్గుతుందన్నారు.ఈ విధానంతో ఆర్థికంగా వృద్ధి చెంది స్థిరమైన పాలన పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు.దీనిపై సమగ్ర అధ్యయనం చేసి కోవిందు కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చక్రధర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ




మైపాల్ యాదవ్,నాయకులు పాలబోయిన సాయిలు,హారిక,జైపాల్ రెడ్డి, మోహన్ రాజు,చంద్రనాయక్,కటికే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీల ఏర్పాటు

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 27:సమాజంలో నానాటికీ పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వినియోగము యువత జీవితాలను పాడు చేస్తుందని, దీనిని నివారించుటకు గాను ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యాసంస్థలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఎంపిక చేసిన అధ్యాపకులకు గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం హైదరాబాద్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య గారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో మాదకద్రవ్యాలు వాటి దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. మనం తక్షణం మేల్కొని అప్రమత్తంగా మన యువతను కాపాడుకోవాలని అన్నారు. నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల




నుండి కోఆర్డినేటర్ రమేష్ గౌడ్, సభ్యులు డా. ఏం. రామస్వామి, డా. పి. రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# నిజామాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం డెయిరీ 2025 విడుదల

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27 జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన చాంబర్ లో విడుదల చేశారు, ఉద్యోగులు అందరూ సమిష్టి కృషి చేయాలని జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ శ కిరణ్ కుమార్ సార్, రెడ్ క్రాస్ ఛైర్మన్



బూసా ఆంజనేయులు, బిసి సంక్షేమ శాఖ అధికారీ స్రవంతి, జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టీ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు కరిపే మధుసూదన్, భూమన్న, సుధాకర్, ఉత్తమ్, నరసయ్య, శ్రీధర్ తదితరు లు పాల్గొన్నారు.

# స్వశక్తి సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా వర్తింపు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27రాష్ట్రంలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం లోన్ బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తింపజేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. గురువారం సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సందర్భంగా బీమా పథకాల గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత జిల్లా అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు.బీమా సదుపాయం వివరాలను స్వయం సహాయక సంఘాల సభ్యులందరికి తెలియజేయాలని, చనిపోయిన సభ్యుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లోన్ బీమా, ప్రమాద బీమా వివరాలను, వాటి ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. లోన్ బీమా స్వయం సహాయక సంఘం సభ్యులుగా ఉండి (18 %-% 60 సంవత్సరాలు) బ్యాంకు లోన్ తీసుకొని సహజ మరణం పొందినట్లయితే, అట్టి మహిళ మరణించిన తర్వాత చెల్లించవలసిన అప్పు నిల్వ మొత్తాన్ని వారి తరపున ప్రభుత్వమే బ్యాంకుకు చెల్లిస్తుందన్నారు. ఇట్టి మొత్తం 2 లక్షలకు మించకుండా చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ బీమాకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భీమా సంస్థకు చెల్లించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా స్వయం సహాయక సంఘం సభ్యులుగా ఉండి ప్రమాదవశాత్తు మరణించినట్లయితే లోన్ బీమా క్రింద రూ. 10 లక్షల ఇన్సూరెన్సు మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ప్రమాదం జరిగి శాశ్వత వైకల్యానికి గురైతే రూ.10 లక్షలు, యాభై శాతం వైకల్యం సంభవించినట్లయితే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ మొత్తాన్ని చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ రెండు బీమా సౌకర్యాలు గత సంవత్సరం 2024 మార్చి 14 వ తేదీ నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ బీమా పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇటీవలి కాలంలో మరణించిన స్వయం సహాయక సంఘాల సభ్యుల వివరాలను ఆన్ లైన్లో నమోదు చేయడంతో పాటు చనిపోయిన సభ్యుల క్లెయిమ్ డాక్యుమెంట్స్ ను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. బీమా పథకాల ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని డీఆర్డీఓ సాయాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు సూచించారు.

# నిజామాబాద్ జిల్లా బిసి ఉద్యోగుల సంఘం డైరీ 2025 విడుదల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27 జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన చాంబర్ లో విడుదల చేశారు, ఉద్యోగులు అందరూ సమిష్టి కృషి చేయాలని జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ శ కిరణ్ కుమార్ సార్, రెడ్ క్రాస్ ఛైర్మన్ బూసా ఆంజనేయులు, బిసి సంక్షేమ శాఖ అధికారీ స్రవంతి, జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టీ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు కరిపే మధుసూదన్, భూమన్న, సుధాకర్, ఉత్తమ్, నరసయ్య, శ్రీధర్ తదితరు లు పాల్గొన్నారు.

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు







## - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

## - పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి సంఘాలకు చెల్లించేలా చర్యలు

## - కుట్టు కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

## - నవంబర్ వరకు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి

## - సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27లి సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సీఈఓ డి. దివ్య దేవరాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణ జరపని పక్షంలో, ఆ కేంద్రాలను ఐకేపి మహిళా సంఘాలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుని, వాటిని స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని, దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు జరిగేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని, పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని తెలిపారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ లకు సూచించారు.మూడు నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి, స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ చార్జెస్ 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా నెలకొల్పబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్, ఎల్డీఎం అశోక్ చౌహాన్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మెప్మా పిడి రాజేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలకు టోకరా వేసిన బీ జే పీ మహిళ నాయకురాలు



## - పోలీసులతోపాటు అర్బన్ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా అధ్యక్షుడికి బాధితుల ఫిర్యాదు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ బీ జే పీ నాయకురాలు కోటి రూపాయలకు టోకరా వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన సమీప బంధువుల వద్ద వడ్డీ ఆశ చూపి కోటి రూపాయలకు టోకరా వేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత పోలీసులు ఫిర్యాదు పై స్పందించకపోవడంతో బిజెపి నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారికి గురువారం ఫిర్యాదు చేశారు. నగరంలోని పూసాల గల్లీకి చెందిన బిజెపి మహిళా నాయకురాలు తన బంధువుల దగ్గర అధిక వడ్డీలు చెల్లిస్తానని ఆశ కల్పించి తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేయడంతో బాధితులు నగరంలోని వన్ టౌన్,రెండవ టెన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవడంతో నిజామాబాద్ ఏసిపి వెంకటరెడ్డికి ఫిర్యాదు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. అక్కడ కూడా న్యాయం జరగడంతో సదరు మహిళ నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే, బిజెపి జిల్లా అధ్యక్షుడు కి ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పార్టీ పేరు చెప్పి తమని బెదిరింపులకు పాల్పడుతుందని సదరు మహిళపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కోటగిరి సొసైటీలో బోనస్ చెల్లింపుల్లో గోల్ మాల్...

## - బోనస్ చెల్లింపుల్లో కీలక పాత్ర వహించిన సొసైటీ చైర్మన్?



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 27.మండల కేంద్రంలోని సహకార సంఘంలో రైతులకు బోనస్ చెల్లింపుల్లో బారిగా అక్రమాలు జరిగాయని బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. బోనస్ డబ్బులను రైతులకు అందకుండా చైర్మన్ రైస్ మిల్లర్లు కాంట్రాక్టర్లు నాయకులు సుమారు 20 లక్షల రూపాయలు కాజేశారని మండిపడ్డారు. రైతుల వడ్లు కొనుగోలు చేసినట్టు పత్రాలను సృష్టించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్మినట్లుగా పత్రాలను సమర్పించి బోనస్ డబ్బులను వారి ఖాతాలో జమ వేసుకున్నారని పేర్కొన్నారు. వారి ఖాతాలో ఉన్న డబ్బులను ప్రభుత్వం తరఫున ఎంక్వయిరీ చేసి రికవరీ చేయాలని వారు కోరారు. కోటగిరి సొసైటీలో 618మంది రైతులకు బోనస్ మొత్తం రెండు కోట్ల 88 లక్షల, 76 వేయిల 200రూపాయలు వచ్చాయని తెలిపారు. సొసైటీ చైర్మన్ సతీమణి ఖాతాలో 1,60,000, పత్తి లక్ష్మణ్ ఖాతాలో రెండు లక్షల 83600 జల్లాపురం శ్రావణ్ ఖాతాలో రెండు లక్షల పదివేలు, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాతాలో ఆరు లక్షల 50 వేలు, శ్రీనివాస్ ఖాతాలో మూడు లక్షల 5000 వేల రూపాయ లు జమాయని ఆధార్లతో సహా నిరూపిస్తామన్నారు. ఆ సొమ్మును రికవరీ చేసి సొసైటీ ఖాతాలో జమ చేయాలని అన్నారు. ఈ బోనస్ చెల్లింపు అక్రమాలపై పూర్తి బాధ్యత సొసైటీ చైర్మన్ వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్ధత వల్లే పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకు

## -బీఆర్ఎస్వీ యువజన నాయకులు అభిలాష్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-27 నిజామాబాద్ జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్వీ జిల్లా యువజన నాయకులు అభిలాష్ ఆధ్వర్యంలో ప్రతీక సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ చేతగానితనం వల్ల అధికారుల అసమర్ధతవల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్ లో పేపర్ లీకు జరిగింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కై కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటని, పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే కూడా రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీఆర్ పై నకిరేకల్ లో అక్రమకేసు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు. పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి చిల్లర వేషాలు మానుకోవాలి.. పోలీసులు చట్ట ప్రకారం నడుకుంటే మంచిదని, పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంమేము న్యాయ పరంగా కొట్లాడుతామని, ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి. మేము అధికారంలోకి వచ్చాక అన్ని తెలుస్తామన్నారు. ఈ సమావేశం లో సొంతే చిన్నారం(రమేష్), ప్రశాంత్, మధు, గంగాధర్, నితిన్, యునుస్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా ఉత్పత్తిలో విజయం సాధించిన ఆర్‌ఎఫ్‌సిఎల్

**- 400వ యూరియా రవాణా గూడ్స్ రైలును జెండాఊపి ప్రారంభించిన సి.జి.ఎం. %డ%ఉద్యోగులు**
**- మేక్ ఇన్ ఇండియా చొరవతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసిన యాజమాన్యం, ఉద్యోగులు.**
**- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆర్ ఎఫ్ సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస**





గోదావరిఖని:మార్చి 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్ ఎఫ్ సి ఎల్ అనేది దేశంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో రైతులకు సరసమైన ధరలకు సరిపడినంత మరియు సకాలంలో యూరియాను అందించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు మేక్ ఇన్ ఇండియా చొరవతో మరియు పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని ఉత్పత్తి పరంగా ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నది ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ బుధవారం రోజు నాటికి 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి రైల్వే ద్వారా 400 రేక్ ల యూరియా ఉత్పత్తిని పంపిణీ చేసింది.ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్. సి.జి.ఎం. ఉదయ్ రాజహంస, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు, కార్మికులు, వ్యవసాయ శాఖ సిబ్బంది 400వ యూరియా రవాణా గూడ్స్ రైలు జెండాను ఊపి ప్రారంభించారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 2025 ఆర్. ఎఫ్.సి.ఎల్.తెలంగాణ మరియు పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు 11.70 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్. తరపున చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస, పెద్దపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పరిపాలన శాఖకు,కేంద్ర రసాయన మరియు ఎరువుల మంత్రిత్వ శాఖకు,భారతీయ రైల్వే ఇతర వాటాదారులకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి తీరనిలోటు



**- మండల పాస్టర్స్ అధ్యక్షులు యం. స్వామి..**

జగిత్యాల జిల్లా, మార్చి 26 (తెలంగాణ పత్రిక) :జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేందంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సారంగాపూర్ మండల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజమండ్రిలో ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ పట్ల చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని, మృతిపై పలు అనుమానలు వున్న నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలంపాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యం. స్వామి, కమిటీ సభ్యులు పాస్టర్స్ రంజిత్ కుమార్, పి. రాజ్ కుమార్, రాజ్ కుమార్,డానియల్, అప్పం సంతోష్, మాణిక్యం,డానియల్, ప్రకాష్, సురేష్, జనార్ధన్,మనోజ్ పాల్గొన్నారు..

# వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కేటాయింపు చేయాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ,మార్చి,27, తెలంగాణ పత్రిక. వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం అవసరం అని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు వీటికి నిధులు కేటాయించాలి అని కోరారు.వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆది శ్రీనివాస్ సూచించారు.అంతేకాక, మహిళా భద్రతను పెంపొందించేందుకు వేములవాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరం అని అన్నారు. అలాగే, వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నియోజకవర్గంలో రోడ్డు విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించిన ఆయన, మోహన్ రావు పేట నుండి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తంగ్రియాల నుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు



కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

## వడగల్ల వానలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి




మెట్టుపల్లి., మార్చి, 27, ( తెలంగాణ పత్రిక.) మెట్పల్లి మండలంలోని పలు గ్రామాలలో సోమవారం రోజున వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వము ఆదుకోవాలని టిడిపి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ఏ ఎస్ ఆర్ తండా, రంగారావుపేట, మెట్ల చిట్టాపూర్, తదితర గ్రామాలలో వడగళ్ల వాన వల్ల నష్టపైన రైతు కుటుంబాలను పరామర్శించి రైతులను ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేసినారు .ఏ ఎస్ ఆర్ తండాలో ఆరబెట్టిన ధాన్యంపై కవర్లు కప్పినప్పటికీ వడగళ్ల వాన వల్ల తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు .వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జెల్లి రాజ గణేష్, సిహెచ్ నరసింహ , చందు ,ఎండి షాదుల్లా ,ఫిరోజ్ ఖాన్, సిద్దు గంగులోతు మార్వార్, గంగులోతు కర్ణ, జి ప్రభాకర్, జి బాపులాల్ ,జై రమేష్ ,జి తిరుపతి ,దాసు, గంగాధర్, గంగుల గంగ భూమయ్య ,బుచ్చి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ను సందర్శించిన జిల్లా అధికారి

మెట్టుపల్లి , మార్చి, 27,( తెలంగాణ పత్రిక ) మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిడ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సమావేశ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మెట్పల్లి సందర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్శన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సహకార సంఘ అధికారి మనోజ్ కుమార్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్. సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, శాఖ ఫీల్డ్ అధికారి అశోక్, మెట్పల్లి మచ్చ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్ పాల్గొన్నారు. ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సందర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మచ్చ కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందాలని 70 సంవత్సరాలు లోపు ప్రతి ఒక్క మచ్చ కార్మికులు ఇన్సూరెన్స్ పేరు నమోదు చేసుకోవాలని ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం 350 రూపాయలు ప్రతి సంవత్సరం ప్రతి కార్మికు ఇన్సూరెన్స్ రూపంలో ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులు కడుతుందని దీనిని మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వానికి సంచార వెహికల్స్ చేపల వంటకాలు వాహనం అలాగే చేపల రవాణా వాహనాలు సబ్సిడీతో ప్రభుత్వం ఆదేశాలు వస్తే



సొసైటీకి సమాచారం ఇస్తామని వాటికి దరఖాస్తు చేసుకోవాలని వారి పేర్లు ప్రభుత్వానికి పంపిస్తామని చెరువుల అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టే కార్యక్రమాలు పట్టణ మత్స్య పరిశ్రమకు తెలియజేస్తామని వాటిని అధ్యక్షులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే చెరువుల్లో ప్రభుత్వం పంపిణీ చేప పిల్లలు సకాలంలో వచ్చే విధంగా అలాగే ఎక్కువ చేపలు వచ్చేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని మత్స్య కార్మికులు లబ్ధి పొందాలని అన్నారు . ఈ కార్యక్రమానికి విచ్చేసి మత్స్య కార్మికులకు పలు ప్రభుత్వ పథకాల లబ్ధి విషయాలు తెలియజేసిన అధికారులకు మర్యాదపూర్వకంగా ఘనంగా శాలువాతో సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, కుడుముల సాయన్న ,మగ్గిడి సురేష్ ,ఆర్మూర్ గంగన్న, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, పరిమి నరసయ్య, పారిపెల్లి రమేష్, మాన్కాల పోచయ్య , మాన్కాలచిన్నయ్య, ఆర్మూర్ రాజేష్ ,ఆర్మూర్ నరేందర్ ,తోపారం నాగయ్య గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ రోజున ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగర వేద్దాం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు



వేములవాడ,మార్చి,27, తెలంగాణ పత్రిక. వేములవాడ ఈనెల 30వ తేదీన జరిగే ఉగాది పండగ సందర్భంగా ప్రతి ఇంటిపై కాషాయ జెండాలను ఎగురవేద్దామని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలు డిసెంబర్ 31ని విడనాడాలని హిందూ సంప్రదాయమైన ఉగాదిని ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంగా జరుపుకొని మన పిల్లలకు సమాజానికి తెలియజేసే విధంగా సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్లి ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని ఈ యొక్క ఉగాది రోజున ప్రతి ఇంటిపై కాషా జెండాను ఎగురవేసి ధర్మంపై మన యొక్క నిబద్ధతను చాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు నరసయ్య, శెట్టిపల్లి రవి కిషోర్, రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ పై ప్రత్యేక సమావేశం...

**- వేములవాడ పట్టణం లో పట్టణఅర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం**

వేములవాడ,మార్చి,27, తెలంగాణ పత్రిక. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచన మేరకు గురువారం వేములవాడ పట్టణంలో జై బాబు జై భీమ్ జై సన్విధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎండి అవేజ్, పట్టణ కోఆర్డినేటర్ చంద్రకళ అర్బన్ కోఆర్డినేటర్ దొబ్బేటి నరసయ్య పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చినప్పటి నుండి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈనెల 29న నిర్వహించే పాదయాత్ర కోసం వేములవాడ పట్టణంలో అన్ని వార్డులను కలుపుకొని రోడ్డు మ్యాపును తయారు చేయాలని వారు సూచించారు ఆ కార్యక్రమంలో గత ప్రభుత్వ వైఫల్యం ఎండ కడుతూ ప్రజలకు వివరించాలని సూచించారు. బిజెపి సొత్తు కాదని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి పరీక్షించాలని రాష్ట్ర ప్రతినిధి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ, అర్బన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య, సాగరం వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు వస్తారు కృష్ణ, విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు కూరగాయల కొమరయ్య, పులి రాంబాబు గౌడ్,, తోటరాజు, పీర్ మహమ్మద్,తుమ్ మధు, స్వామి, ఎర్రం ఆగయ్య, నాగుల రాము, అన్నారం శ్రీనివాస్, సల్మాన్ రెడ్డి, కొండా శేఖర్, అంబాటి చందు, అరుణ్ తేజా చారి,



ఈన్నారం సాగర్, దూలం భూమేష్, గుర్రం తిరుపతి, లింగంపల్లి కిరణ్, అక్కన పెళ్ళి నరేష్, కుతడి రాజేష్, తదితరులు ఉన్నారు.

# కుమ్మరి కులస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించిన పోచమ్మ బోనాలు

ఎలిగేడు, మార్చ్27, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలోని కుమ్మరి కులస్తులు, గ్రామ ఇలవేల్పైన పోచమ్మ తల్లికి బోనాల పండుగ నిర్వహించినారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు ముందుగా పోచమ్మ బోనాలు నిర్వహించడం ఆనవాయితీ, అందులో భాగంగా ప్రతి ఇంటి నుండి బోనం చేసి ఆడపడుచులు నెత్తి మీద బోనాలు ఎత్తుకొని



డప్పు చప్పులతో, ఊరేగింపుగా శివసత్తుల పూనకాలతో, పురవీధుల్లో గుండా తిరుగుతూ గ్రామంలోని మహాలక్ష్మి, భూలక్ష్మి దేవతలకు ప్రతి ఇంటి నుండి తీసుకువచ్చిన మంచినీరును దేవతలను తడిపి అనంతరం కుంకుమ పసుపులతో అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ అని, అనంతరం పోచమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం ఒడి బియ్యం సమర్పించి. ప్రజలంతా సుఖ సంతోషాలతో అ అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలను పాడిపంటలను చల్లగా చూడాలని ఆ తల్లిని వేడుకున్నారు.



# ప్రవీణ్ పగడాల మృతికి సంతాపాన్ని తెలిపిన కొడిమ్యాల క్రిస్టియన్ అసోసియేషన్

**- అధ్యక్షులు బొల్లుమల్ల జీవన్ కుమార్ ఇండియా**



జగిత్యాల జిల్లా, మార్చి 26 (తెలంగాణ పత్రిక) :క్రైస్తవ మత ప్రచారకుడు డాక్టర్ ప్రవీణ్ పగడాల దుర్మరణానికి చింతిస్తూ జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రార్థన మందిరం వద్ద కొడిమ్యాల క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లుమల్ల జీవన్ కుమార్ ఇండియా క్రిస్టియన్ అసోసియేషన్ నాయకుల అందరితో కలిసి తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల 14 అనాథ పిల్లలను చేరదీసి విద్యానందిస్తున్నాడని అనేకమంది నిరుపేద యువతకు ఉద్యోగాలు కల్పించాలని దైవత్వమును గూర్చి గొప్పగా ప్రకటించిన మేధస్సుగలవాడని కొనియాడారు శుక్రవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి సంతాప కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు, క్రీస్తు సైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ అమలు చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్.**
**- మండల రెవెన్యూ అధికారి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోవినతి పత్రం అందజేత.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఈరోజు మండల రెవెన్యూ అధికారి కి మహిళా బీడీ కార్మికులకు 4వేల రూపాయలు పెన్షన్ అమలు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే సాధారణ మహిళలకు 2500 పెన్షన్ అమలు చేయాలని, సిలిండర్ సబ్సిడీ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి మహిళా బీడీ కార్మికుల ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ముసం రమేష్, మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జవాజీ విమల, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, మరియు జిల్లా నాయకులు రామంచ అశోక్, మహిళా బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్...

**- ఎలాంటి పిలుపు లేకుండా మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేశారు**
**- తాజా మాజీ సర్పంచ్ లు**




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మాజీ సర్పంచ్ లు అసెంబ్లీ ముట్టడికి మేము ఎలాంటి పిలుపు ఇవ్వకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అక్రమంగా మమ్ములను తాజా మాజీ సర్పంచ్లను అక్రమ అరెస్టులు చేస్తున్నారు కరోనా కష్టకాలంలో కూడా మేము ముందుండి గ్రామంలో ఎక్కడికక్కడ ఏ గ్రామ సర్పంచ్ ఆ గ్రామంలో అభివృద్ధి పనులు చేసినాము , నాకు రావలసిన పిండిగ్ బిల్లు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ , మండలంలో ని సర్పంచ్ ల అందరినీ ఈరోజు అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది ఈ అక్రమ అరెస్ట్ లో చిందం రమేష్ తడగొండ సర్పంచ్, మల్లాపూర్ సర్పంచ్ శంకర్, మల్కాపూర్ సర్పంచ్ నరేష్, బోయినిపల్లి సర్పంచ్ గుంటి లతా శంకర్, సర్పంచ్ ఆరేపల్లి లతా రాజు, లను ఉదయం ఐదు గంటలకు అరెస్టు చేసి ఇంతవరకు విడిచిపెట్టడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వమా మేము గ్రామంలో పనిచేసిన బిల్లులు ఇవ్వాలని కొట్లాడుతున్నాము అడుగుతున్నాము అయినా ఈరోజు ఎలాంటి పిలుపు లేకుండా ఎందుకు అక్రమంగా అరెస్టు చేస్తున్నారు అని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందించిన కానిస్టేబుల్

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 27 కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామ జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం 100 ప్లేట్లను కానిస్టేబుల్ రాచమల్ల నవీన్ గురువారం అందించారు మధ్యాహ్నం భోజనం సమయంలో ప్లేట్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వాటిని అందించినట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపి శ్రీనివాస్, జవాజీ రవి, హెచ్ఎం కిషన్ రావు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు




# ఉద్యోగుల పి.ఎఫ్, ఈఎస్ఐ సకాలంలో చెల్లించాలి

**- వారధి సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 27:వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం సకాలంలో చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందని అన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ సకాలంలో ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రికి జగిత్యాల ఎమ్మెల్యే వినతి

మార్చి 27 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిశారు. జగిత్యాల నియోజకవర్గం లో 6 వేల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉగాది తర్వాత కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

# ఆర్థిక సహాయం అందించిన తూడి లచ్చన్న యువసేన

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గ్రామంలో కొన్నిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన సురకాని మల్లేశం, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి 10000/-రూపాయలు మరియు 25కేజీ రైస్ బ్యాగ్ ఇవ్వడం జరిగింది.. మృతుడు మల్లేశం,కి భార్య, చిన్న పాప,బాబు ఉన్నారు..ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు తూడి లచ్చన్న,యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.తూడి లచ్చన్న ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంబోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో తూడి లచ్చయ్య, ఆధ్వర్యంలో సూర్య నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ఈరోజు మల్లాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమాన్ని తూడి లచ్చన్న చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం మరియు డాక్టర్స్ బృందం పాల్గొని గ్రామంలోని ప్రజలకు టెస్టులు చేసి ఉచిత మెడిసిన్ ఇవ్వడం జరిగింది..లిసమాజ సేవకుడు తూడి లచ్చన్న నుమర్యాదపూర్వకంగా కలిసిన తడగొండ గ్రామ యువకులు పెద్దలులితూడి లచ్చన్న, చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ముగ్ధులై తడగొండ యువకులు పెద్దలు మర్యాదపూర్వకంగా తూడి లచ్చన్న ను కలవడం జరిగింది.







# ఏప్రిల్ మూడున ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాక

వేములవాడ,మార్చి,27, తెలంగాణ పత్రిక వచ్చేనెల ఏప్రిల్ 3వ తేదీన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులు జిల్లాలో పర్యటించనున్నారు. చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుస్రం నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్ వచ్చే నెల 3వ తేదీన జిల్లాలోని వేములవాడకు సాయంత్రం 06.00 గంటలకు చేరుకుంటారు. 4 వ తేదీన ఉదయం 06.00 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుంటారు. ఉదయం 11.00 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.



# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ అందజేత

**- వీణవంక ఎస్సై తోట తిరుపతి..**




తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 27.వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కురిమిండ్ల రవీందర్ ఆగస్టు 3, 2024 తేదీన,తన రెడీమి సెల్ ఫోన్ పోగొట్టుకోగ వెంటనే వీణవంక పోలీస్ వారిని కలిసి సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోగ, బుధవారం సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో సెల్ ఫోన్ రికవరీ చేసి భాధితుని కి అందచేయడం జరిగింది. ఈ సంవత్సర%శీ% లో రెండు సెల్ ఫోన్లు భాదితులకు అందుచేయడం జరిగిందని,ఇప్పటి వరకు మూడు ఫోన్లు వీణవంక పోలీస్ స్టేషన్లో అందచేయడం జరిగింది. ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ.. ఎవరైనా భాదితులు వారి సెల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే వెంటనే వీణవంక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగలరన్నారు.

# ఎల్ఐసి ఇన్సూరెన్స్ చెక్ అందజేత..

**- సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ శాస్త్రి.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 27. వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి లాలయ్య ఇటీవలే మరణించగా, అతని పై ఎల్ఐసి ఇన్సూరెన్స్ ఉండగా, గురువారం ఎల్ఐసి ఇన్సూరెన్స్ చెక్కును మృతురాలి భార్యకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ శాస్త్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం కిరణ్ కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ మార్క అంజిబాబు, పల్లెర్ల కిరణ్, కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళను వేధించిన వ్యక్తి అరెస్టు..

**- మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు.సి.ఐ. ఇంద్రసేనారెడ్డి. అపరిచితుల తో మహిళలు అప్రమత్తంగా ఉండాలి.**




గోదావరిఖని :మార్చి 27( తెలంగాణ పత్రిక ప్రతినిధి) గోదావరిఖని గంగానగర్ చెందిన ఒక మహిళను వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సుందిళ్ల గ్రామానికి చెందిన బోగిరి విజయకుమార్ అనే యువకున్ని పట్టుకొని విచారణ అనంతరం అరెస్టు చేశామని తెలియజేశారు. మహిళ మాట్లాడిన ఫోన్ రికార్డు ఆసరాగా చేసుకుని మహిళలను వేధించడం ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలియజేశారు కాబట్టి మహిళలు అపరిచితుల వ్యక్తుల తో ఎక్కువసేపు మాట్లాడటం కానీ మెసేజ్లు పంపడం కానీ ఫొటోస్ పంపించడం కానీ చేయకూడదని వాటి వల్ల చాలా క్లిష్టతరమైన సమస్యలు ఎదురయితాయని తెలియజేశారు. మహిళల విషయంలో గానీ కళాశాల విద్యార్థుల విద్యార్థుల పట్ల కానీ పోకిరిల ఆగడాలను అరికట్టడానికి పోలీసు వ్యవస్థ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తుందని పెట్రోలింగ్ పెంచామని తెలిపారు. మహిళల పట్ల పోకిరీలు అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

# తాజా మాజీ సర్పంచ్‌లు అక్రమ అరెస్ట్




గొల్లపల్లిమార్చి, 27(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి లోని మండల వ్యాప్తంగా అక్రమంగా తాజా మాజీ సర్పంచ్ ను అక్రమ అరెస్టులు కరోనా కష్టకాలంలో కూడా మేము ముందుండి గ్రామంలో ఎక్కడికక్కడ ఏగ్రామ సర్పంచ్ ఆ గ్రామంలో అభివృద్ధి పనులు చేసినాము , మాకు రావలసిన పెండింగ్ బిల్లు ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ , మండలంలో ని సర్పంచ్ లను గురువారము ఉదయం పోలీసు అక్రమంగా అరెస్ట్ చేశారు ఈ అక్రమ అరెస్ట్ లో నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవి, నల్ల శ్యామ్ ,బల భక్తుల కిషన్, మేము గ్రామంలో పనిచేసిన బిల్లులు ఇవ్వాలని అడుగుతున్నాము తప్ప ఎందుకు మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేస్తున్నారు అని అన్నారు.

# గుర్తిద్దాం.. భవిత కేంద్రంలో చేర్పిద్దాం



చదువుకు దూరమైన ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలను గుర్తించేందుకు సమగ్రశిక్షా చొరవ చూపుతోంది. వారిని భవిత కేంద్రంలో చేర్పించడమే లక్ష్యంగా ప్రతి మండలంలో ఇంటింటా సర్వేకు శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల ఎంఈవోలు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టిన ఉపాధ్యాయులకు తోడుగా వెళ్లి బాధిత తల్లిదండ్రులను ఒప్పిస్తున్నారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి రూపొందించిన యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. శారీరక, మానసిక దివ్యాంగుల కోసం కొన్నేళ్ల కిందట భవిత కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బ్రెయిలీ నైపుణ్యాలు పెంపొందించడం, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం తదితర సేవలు అందిస్తున్నారు. తొమ్మిది వరకు ఇంటింటా సర్వే: మే ఒకటి నుంచి క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతోంది. జిల్లాలోని 31 భవిత కేంద్రాల్లో 672మంది సేవలు పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 62మంది ఐఈఆర్పీలు, 31మంది వాలంటీర్లు ఉన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 416మందిని గుర్తించారు. వారిని భవిత కేంద్రంలో చేర్పించడానికి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను వర్తింపజేయడంతో పాటు మిగిలిన వారితో సమానంగా ఎదగడానికి సమగ్రశిక్షా చర్యలు తీసుకొంటోంది. బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలకు విద్యతో పాటు వారికి అవసరమైన పరికరాలు అందించి వారంలో ఒక రోజు ఫిజియోథెరపీ చేయిస్తారు. రవాణా భత్యం కూడా ప్రతి నెలా చెల్లిస్తారు. బడిలో చేర్పించడమే లక్ష్యం: ప్రతి చిన్నారిని వారి వయసుకు తగిన పాఠశాలలో చేర్పించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలుచేస్తున్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా

# గూగుల్ మీ ప్రతీ మాట వింటోంది..

## ఇలా చెక్ పెట్టిండి..!



(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి27:

*మీరు దేని గురించి అయినా ఫ్రెండ్స్‌తో మాట్లాడిన తర్వాత అదే వస్తువు,లేదా సబ్జెక్ట్ గురించి మీ ఫోన్‌లో యాడ్స్ రావడం గమనిం చారా? ఇలా ఎందుకు వస్తుందో తెలుసా?*

మీరు మాట్లాడుకునే ప్రతి సంభాషణను గూగుల్ వింటుంది. మన మొబైల్ ఫోన్‌లోని మైక్రో ఫోన్ గూగుల్‌కు ఆక్సెస్ ఇస్తోంది. ప్రతి ఆండ్రాయిడ్ ఫోన్‌లో యూజర్లు గూగుల్ సర్వీసులను పొందడానికి అకౌంట్ సైన్ ఇన్ చేస్తారు. యాప్ ఇన్‌స్టాలేషన్ సమయంలో వినియోగదారులు కెమెరా, కాంటాక్ట్‌లు, లొకేషన్ మరియు మైక్రోఫోన్ యాక్సెస్ చేయడానికి పర్మిషన్ ఇస్తారు.

దీంతో మీ పర్సనల్ అన్నీ గూగుల్ వినేస్తోంది.మీకు తెలియకుండానే గూగుల్ మీ లోకేషన్, పర్సనల్ డేటా,మైక్రో ఫోన్ యాక్సెస్ చేయడానికి పర్మిషన్ ఇస్తారు.మీ ఫోన్ ఎవరైనా హ్యాక్ చేస్తే గూగుల్ ద్వారా మీరు మాట్లాడుకునేది మొత్తం తెలుసుకోవచ్చు. మీరు ఫోన్‌లో మాట్లాడుకున్నది,కూడా రికార్డ్ చేయకున్నా ఆటోమేటిక్‌గా గూగుల్ వినేస్తోంది. ఇతరులతో మాట్లాడిన గూగుల్ వినకుండా ఉండాలంటే ఈ చిన్న సెట్టింగ్ మీ ఫోన్‌లో చేసుకోండి.

మీ మాటలు గూగుల్‌కు వినపించకుండా ఇలా చేయండి

ఆండ్రాయిడ్ డివైజ్‌లో సెట్టింగ్ ఆప్షన్‌కు వెళ్లండి. క్రిందికి స్క్రోల్ చేసిగూగుల్ సెట్టింగ్‌లపై క్లిక్ చేయండి మీమొబైల్‌లో లాగిన్ అయ్యిన్న గూగుల్ అకౌంట్‌ను సెలెక్ట్ చేసుకోండి.

డేటా అండ్ ప్రైవసీ ఆప్షన్‌లోకి వెళ్లండి. వెబ్-యాప్ యాక్టివిటీపై క్లిక్ చేయండి. సబ్‌సెట్టింగ్‌ల కింద ఆడియో,

వీడియో యాక్టివిటీని చేర్చండి. అందులో గూగుల్ పర్మిషన్ ను క్యాన్సల్ చేసుకోవచ్చు. ఈ సెట్టింగ్ తర్వాత మీరు మాట్లాడుకున్న ఆడియోను ఫోన్‌లోని గూగుల్ రిసీవ్ చేసుకోలేదు.ఇలానే మీ లొకేషన్, కెమెరాని కూడా కంట్రోల్ చేయొచ్చు.

# భయపెట్టే పచ్చదనం



పచ్చదనం కంటికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. భూగోళాన్ని రక్షిస్తుంది. అందుకే పెద్దఎత్తున చెట్లను పెంచాలని పర్యావరణవేత్తలు చెవిన ఇల్లు కట్టుకుని చెబుతుంటారు. కానీ, అంటార్కిటికా దీనికి భిన్నం. అక్కడ పెరుగుతున్న పచ్చదనం శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. భూగోళం భవిత ఏమిటన్న భయాన్ని కలిగిస్తోంది. ఏ వాతావరణ మార్పులను అడ్డుకోవడానికి చెట్లను పెంచాలని చెబుతారో, ఆ మార్పుల కారణంగానే అంటార్కిటికాలో పచ్చదనం పెరుగుతుండటమే దీనికి కారణం. దుప్పటి పరిచినట్టు కిలోమీటర్ల తరబడి తెల్లటి మంచు తప్ప మరేమీ కనపడని హిమఖండం అంటార్కిటికా వాతావరణ మార్పుల కారణంగా క్రమేణా వేడెక్కుతుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఉష్ణతాపానికి తరతరాలుగా ఇక్కడ పేరుకుపోయిన మంచు వేగంగా కరుగుతోంది. ఎంతగా అంటే, ఎప్పుడూ మైనస్ డిగ్రీలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు వేసవిలో పది డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వేడి గాలులు కూడా వీస్తున్నాయి. భూగోళం మీద ఉష్ణోగ్రత పెరుగుదల రేటు అత్యధికంగా అంటార్కిటికాలోనే నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. ఫలితంగా గత ఐదు సంవత్సరాల కాలంలోనే నాలుగు లక్షల మీటర్ల మేర పచ్చదనం విస్తరించింది. హిమానీ నదాలు కరుగుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే సముద్రమట్టాలు పెరిగి భూగోళం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇదొక్కటే కాదు, ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారి సహారాను ఇటీవల వరదలు ముంచెత్తడం కూడా ఇటువంటి ఆందోళన కలిగించే పరిణామమే! సెప్టెంబర్ నెలలో చోటుచేసుకున్న సహారా వర్షాలు, వరదలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనం ప్రకారం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులతో పాటు కలవరపరిచే వరదలు కూడా సహారా భవిష్యత్తులో భాగం కానున్నాయి. ఇసుక ప్రవాహాలకూ దారి తీసే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం హెచ్చరించింది. అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం రూపొందించిన 2024 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్టు ముంచుకొస్తున్న సంక్షోభం గురించి చేసిన హెచ్చరికను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఉద్గారాల నియంత్రణలో వివిధ దేశాల ప్రభుత్వాలు తమ లక్ష్యాలను చేరుకున్నప్పటికీ ప్రపంచ ఉష్ణోగ్రతల స్థాయి 2.7 సెల్సియస్ డిగ్రీలకు పెరిగే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరించింది. సౌర, పవన ఇంధనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధన వినియోగం తగ్గకపోగా ఏటికేడాది మరింతగా పెరుగుతోందని ఈ నివేదికలో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.మన దేశంమీద కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గత వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చవి చూడగా, వర్షాకాలంలో భారీ వరదలు సృష్టించిన నష్టాలతో దేశం అతలాకుతలమైంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాంలతో పాటు మన రాష్ట్రానికి కూడా నైరుతి రుతుపవనాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదల కారణంగా తరచూ ముంపునకు గురయ్యే ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విజయవాడ కూడా చేరింది. అధికారిక లెక్కల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రుతపవనాల సంబంధిత విపత్తుల వల్ల 1,400 మంది అధికంగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 200 మంది మరణించారు. ఆస్తి నష్టం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నివారణ చర్యల కంటే, విపత్తు అనంతర ఉపశమన చర్యలపైనే ప్రభుత్వాలు అధికంగా దృష్టి సారించడం ఈ పరిస్థితికి కారణం. వాతావరణ మార్పుల ప్రభావం అనివార్యంగా మారిన పరిస్థితుల్లో ప్రోయాక్టివ్ విధానాల అమలుకు ప్రభుత్వాలు సిద్ధం కావాల్సి ఉంది. ఈ దిశలో అవసరమైన సమగ్ర చర్యలను దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నవంబర్ నెలలో ఐక్యరాజ్యసమితి వార్షిక వాతావరణ చర్చలు (కాప్-29) అజర్‌బైజాన్‌లో జరగనున్నాయి. ఈ సమావేశంలోనైనా మన దేశం స్వతంత్ర గళం వినిపించాలి. ఉద్గారాల విషాన్ని వెదజల్లడంపై సంపన్న దేశాలను నిలదీయాలి. అటువంటి స్వతంత్ర వైఖరే వాతావరణ మార్పుల విపత్తుల నుండి మన దేశాన్ని, అంటార్కిటికా వంటి మంచు ఖండాల్ని, మొత్తం భూగోళాన్ని కాపాడుతుంది.

# ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!



ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది. ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్- బ్రకోలిజి క్వినోవా- బాదం స్వీట్ పొటాటో యాపిల్



## ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్..!

**మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్థతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్థాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు. రోజూ క్రమం తప్పకుండా సబ్జా గింజలు కలిపిన నీటిని తీసుకుంటే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఇన్‌స్టాగ్రాం రీల్స్‌లో పాలక్ చెప్పుకొచ్చారు.**

# ఉద్యోగులు-మానసిక ఆరోగ్య ప్రాధాన్యత

'ఆరోగ్యం అంటే పూర్తిగా శారీరక, మానసిక దృఢత్వం. సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం. అంతే కానీ కేవలం వ్యాధి, బలహీనత లేకపోవటం కాదు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్, ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, వైద్యుడు జార్జ్ బ్రోక్ చిషోల్మ్ చెప్పారు. నేటి సమాజ పరిస్థితులకు అద్దం పట్టే వాక్యమిది. చాలా మందికి శారీరక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు, చికిత్సా ఎంపికలు తెలిసినప్పటికీ, వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియదు.

ప్రతి వ్యక్తీ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పటిష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతారు. ఇది ఒక అంశమైతే, మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగ రంగంలో ఉన్నారు. ఈ మేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదాలను గుర్తించి, నివారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరినీ హెచ్చరిస్తోంది. గత సంవత్సరం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి "జాతీయ పురోగతి" కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. అమెరికాలో టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ మనిషి తన వృత్తిలో విజయవంతం కావడానికి వారానికి 100 గంటలు పని చేయాలని సూచించారు. కానీ దీర్ఘ కాలం విశ్రాంతి లేకుండా పని చేయటం వాస్తవానికి మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతికూలమైనదని మానసిక శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది.

దానికి తార్కాణం ఈ మధ్య ఎర్నెస్ట్ యంగ్ కంపెనీలో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ పెరైల్ పని ఒత్తిడి వలన మరణించటం దేశమంతా సంచలనం కలిగించింది. అదే విధంగా, మరో సంఘటనలో ఉద్యోగిని బ్యాంకులో పని చేస్తుండగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగింది. ఈ సంఘటనపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ తన ట్విట్టర్‌లో విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్పొరేటు విధానాలతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. పని ఒత్తిడి గురించి ప్రభుత్వాలు, కంపెనీలు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నిజానికి మానవ వనరులు కోల్పోవడమనేది పూడ్చలేని లోటు. దీర్ఘకాల పని గంటలు, ఉద్యోగ సంస్థలలో అభద్రతా వాతావరణం, అణచివేత లాంటి కారణాలు ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

వ్యక్తిగత, జాతీయ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం ప్రధానమైన, ప్రభావవంతమైన చోదక శక్తిగా నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్.ఎం.హెచ్.ఎస్) భావిస్తోంది. ఎన్.ఎం.హెచ్.ఎస్ 2015-16 నివేదిక ప్రకారం, భారతదేశంలో 10.6 శాతం పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇతర రుగ్మతలకు, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం 70 శాతం నుండి 92 శాతం మధ్య ఉందని సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలు (6.9 శాతం), పట్టణేతర మెట్రో ప్రాంతాలు (4.3 శాతం)తో పోలిస్తే పట్టణ మెట్రో ప్రాంతాల్లో (13.5 శాతం) మానసిక రుగ్మతల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. ఒత్తిడితో కూడిన జీవన పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, ఎదిగే అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం మానసిక ఆరోగ్య ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి మానసిక క్షోభను పెంచడానికి దోహదం చేస్తాయి. మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుకి ప్రాథమిక అంశం వంటిది. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణలో చేసిన మెరుగుదలలను వేగవంతం చేయడానికి, వాటి ప్రభావాన్ని పెంచడానికి ప్రస్తుత కార్యక్రమంలో అంతరాలను పరిష్కరించడానికి పూనుకోవాలని సర్వే నొక్కి చెప్పింది. విధానపరమైన కొన్ని ముఖ్యమైన సిఫార్సులు కింది విధంగా ఉన్నాయి.

ప్రతి లక్ష జనాభాకు 0.75 మంది సైకియాట్రిస్టుల నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణానికి అనుగుణంగా లక్ష జనాభాకు మానసిక వైద్యుల సంఖ్యను మూడుకు పెంచే ప్రయత్నాలను రెట్టింపు చేయాలి. ఎక్సలెన్స్ సెంటర్ల సేవలతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణ నిపుణులు, యూజర్లు తమ అవసరాలను అర్థం చేసుకోవడానికి సమగ్ర మార్గదర్శకాలను రూపొందించాలి. పీర్ సపోర్ట్ నెట్‌వర్క్‌లు, స్వయం సహాయక బృందాలు, కమ్యూనిటీ ఆధారిత పునరావాస కార్యక్రమాలను పెంపొందించడం మొదలైనవి మానసిక రుగ్మతల కుంగుబాటును తగ్గించడానికి, తమదనే భావనను పెంపొందించడానికి సహాయపడతాయి. నిర్ణయాలు తీసుకోవడం, సేవా ప్రణాళికలు, సలహా ప్రయత్నాలలో%ా%మానసిక ఆరోగ్య సమస్యలతో వ్యక్తిగత అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఆరోగ్య సేవల వ్యక్తి-కేంద్రీకృత, రికవరీ ఓరియెంటేషన్‌ను మెరుగు పరచవచ్చు. మానసిక ఆరోగ్యం, పని దగ్గర సంబంధం కలిగి ఉండటం వలన సహాయక పని వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ప్రయోజనం, స్థిరత్వాన్ని అందిస్తుంది.



మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవి%ా% పని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి. సిబ్బంది టర్నోవర్‌పై ప్రభావం వేస్తాయి.

కార్యాలయంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటం, అవగాహన కార్యక్రమాలు రూపొందించటం, సహేతుకమైన వసతిని, సాధారణ సహాయక సమావేశాలను నిర్వహించటం, తరచుగా విరామాలను షెడ్యూల్ చేయడం, లాంటి చర్యలు యాజమాన్యం తీసుకోవాలి.

కార్యాలయంలోని ఒత్తిడిని గుర్తించి వాటిని పరిష్కరించేందుకు యజమానులు నిర్వాహకులకు శిక్షణ అందించాలి. శిక్షణ పొందిన నిర్వాహకులు తమ బృందాలకు సమర్థవంతంగా మద్దతు ఇవ్వగలరు.

మానసిక ఆరోగ్య ప్రమాదాలను నిరోధించే విధానాలను రూపొందించడానికి, శ్రేయస్సును ప్రోత్సహించడానికి,

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే సహాయక కార్యాలయాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, యజమానులు, ప్రతినిధి సంస్థలు కలిసి పని చేయాలి.ప్రతి ఉద్యోగి తామ స్వంత శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకోవచ్చు. ఒత్తిడిని నిర్వహించడానికి, మానసిక ఆరోగ్యంలో మార్పులను గుర్తుంచుకోవడానికి పద్ధతులను నేర్చుకోవాలి. విశ్వసనీయ స్నేహితుడు, అవసరమైతే కుటుంబ సభ్యుడు, సహోద్యోగి, సూపర్‌వైజర్, ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు కోసం సంప్రదించాలి.పని ప్రదేశం ఎప్పుడు నిశ్శబ్దాన్ని ఛేదించి, ఉద్యోగులకు మద్దతు ఇచ్చే పవిత్ర క్షేత్రం అవుతుందో, మానసిక ఆరోగ్యం గురించి సంభాషణలు జరుగుతాయో, అప్పుడు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య వారు నినదించిన "పని ప్రదేశంలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యత" సందేశానికి సార్థకత చేకూరుతుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఊస తిరుగుతున్న సీడ్ వరి పొలాలు... ఆందోళన లో అన్నదాతలు.

**- సిరులు కురవాల్సిన సీడ్ పొలాలు.. అధిక పెట్టుబడితో రైతన్నలు దిగాలు..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 27.వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో రబీ సీజన్లో ఆడ- మగ సీడ్ వరి పొలాలు, గత సంవత్సరం కంటే ఈసారి వివిధ కంపెనీ ప్రతినిధులు, పోటా పోటీగా రైతు సోదరులకు అగ్రిమెంట్లు చేసుకుని, పంట పండిన పండకున్న అగ్రిమెంట్ రూల్స్ ప్రకారం, అమౌంట్ ఇవ్వడం జరుగుతుందని, రైతులను మాటలతో నమ్మించి, అవసరమైతే ఆర్థికంగా లేని వారికి ఆర్థిక సహాయం చేసి, వరి నాట్లను వేయించడం జరిగింది. పోటాపోటీ వరి నాట్లలో, మేల్ ఫిమేల్ వ్యత్యాసం కారణంగా, నిర్ణీత సమయంలో నాట్లు వెయ్యకపోవడం వల్ల, వాతావరణ సహకరించగా, భూమిలో మార్పుల కారణంగా, మేల్ ఫిమేల్ సరైన సమయంలో పూత దశకు రాకపోవడంతో కొన్ని సీడ్స్ వరి పొలాలు సెట్ కావడం లేదని, మరికొన్ని పొలాలలో అధిక తేమ వల్ల, నివారణ చర్యలు చేపట్టకపోవడం వల్ల వరి గొలుసు తెల్లగా మారడం, ఊస తిరగడం జరుగుతుందని, వరి నాటి నుండి ఇప్పటివరకు వరి పొలాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, చేసిన కష్టానికి ప్రతిఫలం వస్తుందని సమయానికి, ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని, అధిక లాభాలు వస్తాయని ఆశతో,అధిక పెట్టుబడులు పెట్టడం జరిగిందని, సీడు వారి పొలాలు సిరులు కురిపిస్తాయి అనుకుంటే, అన్నదాతలను అప్పులపాలు చేసేటట్లే ఉన్నాయని, అంతేకాక వేసవి తాపానికి ఏప్రిల్ మాసంలో వడగళ్ల వానలు వచ్చే అవకాశం ఉందని, ఇకపైన దేవుడే దిక్కని, అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తూ.. మెయిల్ ఫిమేల్ సరిగ్గా సెట్ కానీ, రైతులకు కంపెనీ నుండి సహాయం అందించాలని, సీడ్స్ కంపెనీలను ప్రభుత్వం నియంత్రిస్తూ రైతులను ఆదుకోవాలని, అన్నదాతలు వేడుకుంటున్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ పై ప్రత్యేక సమావేశం



**- వేములవాడ పట్టణం లో పట్టణఅర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం.**

వేములవాడ,మార్చి,27, తెలంగాణ పత్రిక. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచన మేరకు గురువారం వేములవాడ పట్టణంలో జై బాబు జై భీమ్ జై సన్విధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎండి అవేజ్, పట్టణ కోఆర్డినేటర్ చంద్రకళ అర్బన్ కోఆర్డినేటర్ దొబ్బేటి నరసయ్య పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చినప్పటి నుండి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈనెల 29న నిర్వహించే పాదయాత్ర కోసం వేములవాడ పట్టణంలో అన్ని వార్డులను కలుపుకొని రోడ్డు మ్యాపును తయారు చేయాలని వారు సూచించారు ఆ కార్యక్రమంలో గత ప్రభుత్వ వైఫల్యం ఎండ కడుతూ ప్రజలకు వివరించాలని సూచించారు. బిజెపి సొత్తు కాదని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి పరీక్షించాలని రాష్ట్ర ప్రతినిధి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ, అర్బన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య, సాగరం వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు వస్తారు కృష్ణ, విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు కూరగాయల కొమరయ్య, పులి రాంబాబు గౌడ్,, తోటరాజు, పీర్ మహమ్మద్,తుమ్ మధు, స్వామి, ఎర్రం ఆగయ్య, నాగుల రాము, అన్నారం శ్రీనివాస్, సల్మాన్ రెడ్డి, కొండా శేఖర్, అంబాటి చందు, అరుణ్ తేజా చారి, ఈన్నారం సాగర్, దూలం భూమేష్, గుర్రం తిరుపతి, లింగంపల్లి కిరణ్, అక్కన పెళ్ళి నరేష్, కుతడి రాజేష్, తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ ఫలాలు బీసీలకు అందించడమే మా లక్ష్యం

మార్చి 27 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం బీసీ రిజర్వేషన్ ఫలాలు బీసీ కులాల్లోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. జగిత్యాల లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందన్నారు. ఈ మేరకు వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన జగిత్యాల కలెక్టర్

మార్చి 27 తెలంగాణ పత్రిక (జగిత్యాల పట్టణం) రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు రాగా, కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జగిత్యాల లో గురువారం పర్యటించనున్న నేపథ్యంలో వారు మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు



# వ్యవసాయ శాఖ మంత్రికి జగిత్యాల ఎమ్మెల్యే వినతి

మార్చి 27 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిశారు. జగిత్యాల నియోజకవర్గం లో 6 వేల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉగాది తర్వాత కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..



# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశం..






**- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ కాశ్మీర్ టూ కన్యాకుమారి పాదయాత్ర.**
**- గాంధీ,అంబెడ్కర్ ఆశయాలను కొనసాగించాలి.**

హుజురాబాద్ మార్చి 27 (తెలంగాణ పత్రిక)ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ రెండు నుండి జరిగే రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు.గురువారం రోజున ఇళ్ళందకుంట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బీజేపీ నాయకులు పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించేలా మాట్లాడారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ,రాజ్యాంగం కోసం బీ.ఆర్.అంబేద్కర్ కష్టపడ్డారని అలాంటి వారిని బీజేపీ విస్మరిస్తుందని అన్నారు.బీజేపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకవిధానాలను దేశమంతటా వివరించాలని వీధి,వీధికి ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు.రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని దానికి రాహుల్ గాంధీ పాదయాత్ర నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొంగోని నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 27మేడిపల్లి మండల కేంద్రంలోని బొంగొని సుల్తాన్ తండ్రి బొంగొని నర్సయ్య గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,మాజీ సర్పంచులు బొంగొని రాజా గౌడ్, తేలు నరేష్, నవీన్ రెడ్డి, గడ్డం జలందర్ రెడ్డి, బొంగొని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.



# లింగాపూర్ మోడల్ స్కూల్లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"






**- విద్యార్థినీ విద్యార్థులకు ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాల పై అవగాహన అవసరం**
**- హర్యానా వేషధారణలో ఆకట్టుకున్న ప్రదర్శనలు**
**- లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం**

రామగుండం/ గోదావరిఖని: మార్చి 27 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)లింగాపూర్ మోడల్ స్కూల్లో గురువారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం ఇతర రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాల పై అవగాహన అవసరమని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు హర్యానా సంస్కృతిపై అవగాహన నిర్వహించామని అన్నారు. వివిధ రాష్ట్రాలలోని సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహార నియమాలు, తదితర విషయాలు పరస్పరం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మూడు నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు హరియాణా రాష్ట్ర భాషను నేర్పిస్తున్నామని అన్నారు. దీంతో పాటు అక్కడి భౌగోళిక పరిస్థితులు, పంటలు, చారిత్రక పరిస్థితులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర, క్రీడలు, కవితలు, జానపద పాటలు, చిత్రలేఖనం తదితర వాటిని నేర్పిస్తున్నమని అన్నారు. హర్యానా వేషధారణలో విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మంత్రివర్గంలోకి చేర్చాలి

**- బీసీ సంఘం నాయకులు బొమ్మెన ప్రశాంత్**



భీమారం తెలంగాణ పత్రిక మార్చి 27వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీస్కుకోవాలి. గురువారం భీమారం మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అండగా కృషి చేశారన్నారు. 30 ఏళ్లుగా ప్రజల్లో కష్టాల్లో తమదైన శైలిలో పోరాటాలు చేస్తు కాంగ్రెస్ పార్టీని బలపర్చిన నాయకుడు అది శ్రీనివాస్ అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అండతో నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీలో కూడా తనదైన శైలిలో స్పందిస్తున్న నాయకుడు పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన ఆది శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటే బీసీలకు న్యాయం చేసినట్లుగా అవుతుందన్నారు.

# మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకోండి

**- ప్రభుత్వ పథకాల అప్లికేషన్లకు అదనపు వసూల్**
**- బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ**



గోదావరిఖని: మార్చి 27 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ధనార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్న మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని గురువారం రామగుండం తహశీల్దారుకు బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. మీసేవ కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వ పథకాల అప్లికేషన్లకు, వివిధ సర్టిఫికెట్ల దరఖాస్తులకు అదనపు రుసుము వసూలు చేస్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోచోట చేస్తున్న మీసేవ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని లైసెన్సు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

## చెరువు అభివృద్ధికి మంజూరైన ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు

మెట్టుపల్లి, మార్చి, 27, ( తెలంగాణ పత్రిక. )మెట్టుపల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామంలోని మాదిగ కుంట చెరువు పునరుద్ధరణ అభివృద్ధి పనుల కోసం మంజూరైన 12 లక్షల 53వేల రూపాయల విలువైన ప్రొసీడింగ్ పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు గ్రామస్తులకు అందజేశారు. మెట్టుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని అన్నారు ఈ నిధుల మంజూరి కి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు సహకరించిన రాష్ట్ర భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శాఖల



అధ్యక్షులు జెట్టి లింగం, తీపి రెడ్డి అంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్,దిలీప్ గౌడ్,భూమేష్, షేక్ మహమ్మద్, మాజీ సర్పంచ్ కాశీం గంగాధర్, లక్ష్మారెడ్డి,రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందించాలి..

**- రైతు సంఘాల సమైక్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక,మార్చి 27.ఎండల తీవ్రత దృష్ట్యా పంటలు ఎండి పోతున్న రైతులకు మరో మూడు వారాల పాటు చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించాలని ఇందుకు నీటిపారుదల అధికారులు కెనాల్ వెంబడి నిరంతర పర్యవేక్షణ చేయాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్, శంకరపట్నం, వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోని కాకతీయ కాలువ పరిధిలోని డిబిఎం.4 నుండి డిబిఎం.9 ఉపకాలువల వెంట గురువారం రైతుల తో కలిసి పోలాడి రామారావు పర్యటించి రైతుల పొలాలను పరిశీలించారు.కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం తో చాలా మంది రైతుల పొలాలకు నీళ్ళు అందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని రామారావు విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్మికుంట వరకు గల చివరి ఆయకట్టు



రైతాంగానికి నీళ్ళు సరిగా అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారని తన పరిశీలనలో తేలిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రామారావు డిమాండ్ చేశారు.మరో 3 వారాల పాటు రైతాంగానికి సాగునీరును అందించి చివరి ఆయకట్టు రైతులు పంటలను కాపాడాలని పోలాడి రామారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట అమాయకులకు ఎర

**- రూ.57 లక్షలకు పైగా కాజేసిన సైబర్ నేరగాడు.**
**- జల్సా రాయుడు ఏకనాథ్ షెల్కే పట్టుకున్న సైబర్ క్రైమ్**
**- అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తులను నమ్మవద్దు**
**- రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ**

గోదావరిఖని: మార్చి 27 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లాభాల పేరిట అమాయకులకు ఎర వేసి జల్సాలకు అలవాటుపడ్డ వ్యక్తి గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి రూ.57 లక్షలకు పైగా కాజేసిన సైబర్ దొంగను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర, అహల్య నగర్ ప్రాంతానికి చెందిన నవనాథ్ ఏకనాథ్ షెల్కే అనే 20 సంవత్సరాల వ్యక్తి జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు వివరాలు తెలిపారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తులను నమ్మవద్దు అని ప్రజలకు సూచనలు చేశారు. సైబర్ మోసానికి గురైతే( సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ ) వెంటనే 1930కి కాల్ చేయాలని కోరారు.

## స్పందన అనాధాశ్రమంలో సిద్ధాంత్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**- పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తనయుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు.**


హుజురాబాద్ మార్చి 27 (తెలంగాణ పత్రిక)పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపెల్లి స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి




గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు..





**- ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్**
**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

సిరిసిల్ల, మార్చి27,(తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ఆదేశించారు. ప్రజా భవన్ ప్రజావాణి దరఖాస్తులు, ఎన్ బీఎఫ్ఎస్ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఒకే ఆర్జీని పట్టుకొని పదే పదే రాకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన వారి సమస్యలు తప్పకుండా పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్ బీ ఎఫ్ ఎస్ పై ప్రచారం చేయాలని, అర్హులందరికీ సహాయం అందేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, ఆర్డీవో లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 25వ డివిజనులో ఉచిత వైద్య శిబిరం

**- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం**
**- మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు.**

గోదావరిఖని: మార్చి 27 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాం అని రామగుండం నగరపాలక సంస్థ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని ప్రజలకు సూచించారు. బిపి, షుగర్, గుండె స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని




అన్నారు. డాక్టర్ల సూచనలు, సలహాలు తప్పక పాటించి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు.

## ఈద్గా, కబ్రస్థాన్ లను పరిశీలన..

**- సందర్శించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

హుజురాబాద్ మార్చి 27 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, కబ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి కబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పరిశుద్ధ కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, కబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు, ఈద్గా



ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు సమాజ సేవ అవసరం

**- గోడ నిర్మాణం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్.**
**- ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా.**


గోదావరిఖని: మార్చి 27 ( తెలంగాణ పత్రిక(ప్రతినిధి)విద్యార్థులకు చదువుతో పాటు సేవాగుణం, సమాజ సేవ అవసరం అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు విఠల్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వారం రోజుల ప్రత్యేక క్యాంప్ సందర్భంగా నాలుగవ రోజు ప్రహరీ గోడను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సరి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..... ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం సమాజ సేవ అని తెలిపారు. ప్రత్యేక క్యాంపు సందర్భంగా తమ పాఠశాలను ఎన్నుకొని పచ్చదనం పరిశుభ్రత నిర్వహిస్తున్న వాలంటీర్లను, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లను మండల పరిషత్




పాఠశాల హెడ్ మాస్టర్ కొమ్ము సమ్మయ్య ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, డాక్టర్ నరేష్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**- గంభీరావుపేట తహసిల్దార్ మారుతీరెడ్డి**
**- పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయ అధికారి సల్లావుద్దీన్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వరి తెగుళ్లపై నేడు పలు పత్రికలో వచ్చిన వాటికి తహసిల్దార్ స్పందించారు నేడు తాహసిల్దార్ మారుతీరెడ్డి ఆధ్వర్యంలో రైతులను వ్యవసాయ అధికారులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి , వారికి అన్ని విధాల సూచనలు ఇస్తుండాలని తాహసిల్దార్ మారుతిరెడ్డి రైతులతో పాటు రైస్ మిల్లర్స్ యజమానులకు తూకం విషయాలలో పాటించవలసిన అంశాలను అలాగే ట్రాక్టర్ హార్వెస్టర్ నడిపించే వారికి, తగు సూచనలు చేశారు రైతులపై నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించలేదని హెచ్చరించారు వ్యవసాయ అధికారి



అల్లావుద్దీన్ మాట్లాడుతూ ఇకనుండి రైతులకు అన్ని విధాల అందుబాటులో ఉంటు తగు సూచనలు ఇస్తామని చెప్పారు మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ తెగులకు నష్టపోయిన రైతుల పొలాలు అధికారులు వ్యవసాయ అధికారి సల్లావుద్దీన్ తో పాటు సిబ్బంది పరిశీలిస్తూ వరి పంటకు కాండం తొలిచూపురుగు మరియు తెగుళ్లు వచ్చినాయని రైతులకు తెలుపుతూ వాటికి సంబంధించిన నివారణ చర్యల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ (రాజు) పంతులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వేలం పాటలో తైబజర్‌ను దక్కించుకున్న పోరండ్ల రమేష్

హుజురాబాద్ మార్చి 27 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో తైబజర్ ఫీజులు వసూలు చేయుటకు నిర్వహించిన వేలం పాటలో పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ విజేతగా నిలిచారు. ఆయన రూ.40,61,000 లక్షలకు వేలం దక్కించుకున్నారని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, తైబజర్ ఫీజుల వసూలు కోసం పలు మండలాల నుండి 23 మంది డిమాండ్ డ్రాఫ్ట్ (డి డి ) తీసుకుని వేలం పాటలో పాల్గొన్నారని పేర్కొన్నారు. వాటిలో పోరండ్ల రమేష్ అత్యధిక ధరకు వేలం గెలుచుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెనేజర్ జి.



రాజి రెడ్డి, ఆర్ ఐ భాస్కర్,సదానందం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గట్టు మల్లిఖార్జున భ్రమరాంభికా దేవి కల్యాణ మహోత్సవం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 27.చొప్పదండి, కొలిమికుంట, మల్లన్న పల్లి గ్రామాల శివారులోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శ్రీ గట్టు మల్లిఖార్జున భ్రమరాంబికా దేవి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు అగ్ని గుండాల మహోత్సవం నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గంటల వ్యవధిలో దొంగ పట్టివేత...

**- 3 ద్విచక్ర వాహనాల స్వాధీనం నిందితుడని రిమాండ్ కు తరలింపు**
**- గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్**





గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 27రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలోని జగదాంబ తండ గ్రామానికి చెందిన బాధావత్ గోపాల్ నిన్నటి రోజున రాత్రి 8 గంటలకు పనులు ముగించుకొని అతని కోళ్ల ఫారం లోపల తన బైకును ఉంచి గేటు తాళం వేసి మరల ఉదయం అనగా ఈరోజు ఉదయం 5 గంటలకు లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన 30000 విలువగల బైకును ఎత్తుకు వెళ్ళినారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని విచారించిన అనంతరం ఈరోజు మధ్యాహ్నం వాహనాలు తనిఖీ చేస్తుండగా బండితో నిందితుడు అయినా మహమ్మద్ మునీర్( 37) తండ్రి పేరు మొహమ్మద్ గౌస్ సంవత్సరాలు కామారెడ్డి పట్టుకోవడం జరిగింది . గంభిరావుపేట మరియు కామారెడ్డికి చెందిన మరో 2 ద్విచక్ర వాహనాలను కూడా నిందితుడు నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది అనంతరం నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించామనిఅనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించి దొంగతనాల కట్టడికి సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం వ్యవహరించిన ఏఎస్ఐ కె శ్రీనివాస్ రెడ్డి, పిసి బాల శ్రీనివాస్ ను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు

# ఆదిలాబాద్ - బోథ్ - అడెల్లి రోడ్డు కొరకు అసెంబ్లీలో ప్రస్తావించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి - మార్చ్ 27:–బోథ్,ఇచ్చొడలో షాదిఖాన మంజూరు చేయాలి అని గురువారం రోజునా అసెంబ్లీలో జరిగిన క్వశ్చన్ హావర్ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ - బోథ్ - అడెల్లి రోడ్డు కొరకు గత ప్రభుత్వం 18 కోట్లు మంజూరు చేసిందని ఇంకా 4 కోట్ల రూపాయలు అవసరం ఉన్నాయని ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఇచ్చొడలో షాదీఖాన నిర్మాణం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ప్రభుత్వం రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే షాదీఖాన మంజూరు చేయాలని కోరడం జరిగింది.

# మంచి నీటి సమస్యను తీర్చాలని వినతి



రెబ్బెన (తెలంగాణ పత్రిక) మార్చి 27:భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు మల్రాజ్ రాంబాబు పాసిగం గ్రామ పంచాయతీ పరిధిలోని వరదలగుడలో మంచినీటి సమస్య పై గురువారం రోజు రెబ్బెన మండల ఎంపిడిఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న కారణంగా భూ జలాలు అట్టొడికి పోవడంతో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఓను కోరడంతో రెండు రోజులలో పరిష్కరిస్తామని హామి ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో జుమ్మిడి ప్రేమ్ సాగర్ సతీష్ సునీల్ మహేందర్ గౌడ్ అనిల్ వెంకటేష్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి..



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి-మార్చి 27: బోథ్, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండల కేంద్రంలోని గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని తెలియజేయడం జరిగింది. స్థానికుల తెలిపిన ప్రకారం మన్నూర్ గ్రామంలోని జాతీయ రహదారిపై సిమెంటు లారీ నిలబడి ఉంది. ఇచ్చోడా వైపు నుండి అదిలాబాదు వైపు వెళ్తున్న ఐచర్ వాహనం సిమెంట్ లారీని వెనుక నుండి ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఐచర్ క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు గుర్తించి ఎస్సై మహేందర్ మృతదేహాన్ని రిమ్స్ కు తరలించడం జరిగింది. గుడిహత్నూర్ ఎస్సై తెలిపారు


# పెద్ద కర్మ (తెర్వీ) కార్యక్రమానికి హాజరైన ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్



తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి -మార్చి 27:బోథ్ ,నార్నూర్ మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ కైలాష్ నాయక్ తెర్వి కార్యక్రమం గురువారం రోజునా స్వగ్రామం భీంపూర్ లో చేసారు. ఈ కార్యక్రమానికి బంజారా ధర్మ గురువు దేవి భక్త శేకర్ మహారాజ్ అలాగే ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ 2 నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాథోడ్ కైలాష్ నాయక్ కుమరుడు రాథోడ్ రాజు బంజారా సంప్రదాయపరంగా దేవి భక్త శేకర్ మహారాజ్ శుభ హస్తములచే గ్రామ నాయక్ గా పగడి కట్టిచారు. ఈ కార్యక్రమంలో బంజారా ప్రముకులు గ్రామాస్తులు ప్రజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# నేను అండగా ఉంటా... మౌనిష్ రెడ్డి



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 27:-బోథ్,తలమడుగు మండలం భరంపూర్ గ్రామానికి చెందిన చంద్రకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడదంతో గురువారం రోజు వారి నివాసానికి వెళ్లి పరమర్శించి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసిన ఉదారాతను చాటిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిశ్ రెడ్డి. కుటుంబానికి ఎప్పుడు మేము తోడుగా ఉంటామని భరోసాని ఇవ్వడం జరిగింది. ఆయన వెంట నవీన్ గౌడ్, మల్లేష్,మల్లారెడ్డి, గాండ్ల రాజు, రమేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# పెద్ద కర్మ (తెర్వీ) కార్యక్రమానికి హాజరైన ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్సి -మార్చి 27:-బోథ్ ,నార్నూర్ మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ కైలాష్ నాయక్ తెర్వి కార్యక్రమం గురువారం రోజునా స్వగ్రామం భీంపూర్ లో చేసారు. ఈ కార్యక్రమానికి బంజారా ధర్మ గురువు దేవి భక్త శేకర్ మహారాజ్ అలాగే ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ 2 నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాథోడ్ కైలాష్ నాయక్ కుమరుడు రాథోడ్ రాజు బంజారా సంప్రదాయపరంగా దేవి భక్త శేకర్ మహారాజ్ శుభ హస్తములచే గ్రామ నాయక్ గా పగడి కట్టిచారు. ఈ కార్యక్రమంలో బంజారా ప్రముకులు గ్రామాస్తులు ప్రజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంత్ తపస్వి డా!!రామారావ్ మహారాజ్ గారి విగ్రహం పునః ప్రతిష్టపన

**-శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను అనుసరించండి**
**- పిలుపునిచ్చిన బంజారా దిక్ష గురు మహాయోగి శ్రీ ప్రేమసింగ్ మహారాజ్**





కొమురంభీమ్ ఆసిఫాబాద్ సిర్పూర్ యు మార్చి 27,తెలంగాణ పత్రిక కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల్ కేంద్రం యందు శ్రీ సంత్ తపస్వి డా!!రామారావ్ మహారాజ్ గారి విగ్రహం పునః ప్రతిష్ట కార్యక్రమం అందరి సమ్మతం మేరకు పునః ప్రతిష్టించడం జరిగింది,ఇట్టి కార్యక్రమం శుభ సందర్భంగా ముఖ్యఅతిథిగా దిక్ష గురు శ్రీ ప్రేమసింగ్ మహారాజ్ పాల్గొని ఈ కార్యక్రమం లో పాల్గొన్నా బంజారా సోదరుల కష్టసుఖాలుతెలుసుకున్నారు,బంజారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అనుసరించిన విధానాలను అనగా ఇతరులతో మర్యాదగా ఉండాలని, అబద్ధాలు,బి బిచాడీలు చెప్పవద్దని, దొంగతనాలు చేయవద్దని, గుడుంబా తాగవద్దని బిపెళ్లిళ్లలో, శుభకార్యాలలో అధిక ఖర్చులు తగ్గించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బంజారా దిక్షలు మాల వేసుకున్న భక్తులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు, ఈ కార్యక్రమం లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు రాథోడ్ శంకర్ నాయక్, గుగ్లోత్ రవి నాయక్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాధవత్ శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఝుర్పులా తిరుపతి ధర్మ ప్రచారక్ బాధవత్ ఇందులాల్,లావ్ డ్యా దుప్ప నాయక్,అజ్మీరా బలరాం నాయక్, చౌహన్ గునవంత్ రావ్,నూణావత్ గోవింద్,ఆడే లక్య నాయక్, రాథోడ్ రూపులాల్, జాదవ్ రవీందర్ ,జాదవ్ లోకేందర్,లారా మోహన్, అజ్మీరా తిరుపతి, జాటోత్ వస్రం కారోబారి, చౌహన్ దత్త,నుర్సింగ్ సేవాలాల్, నరహరి రంజిత్, రవీందర్,చిరంజీవి,రాథోడ్ సేసేరావ్,రాందాష్ నాయక్,అల్ ఇండియా బంజారా సేవా సంగ్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ నాయక్, బానోత్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


# తాజా మాజీ సర్పంచుల అరెస్టు...

**- పెండింగ్ బిల్లుల విడుదలకై అసెంబ్లీ ముట్టడికి యత్నం**
**- ముందస్తు సమాచారంతో మాజీ సర్పంచులను అరెస్టు చేసిన లోకేశ్వరం పోలీసులు**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 27 (తెలంగాణ పత్రిక): గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం ఆయా సర్పంచులు ఖర్చు చేసిన బిల్లుల విడుదలకై గురువారం రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ బయలుదేరటానికి సిద్ధమైన లోకేశ్వరం మాడలానికి చెందిన ఆయా గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులను ముందస్తు సమాచారం మేరకు లోకేశ్వరం పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విడుదల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా అరెస్టు చేసి మనోవేదనకు గురి చేయటం సమంజసం కాదని మండిపడ్డారు. ఇప్పటికే ఎందరో సర్పంచులు గ్రామ అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయినా కూడా ప్రభుత్వం చలనం లేకుండా చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం సర్పంచ్ల పెండింగ్ బిల్లులను విడుదల చేసి సర్పంచ్లను ఆదుకోవాలని అన్నారు. అరెస్టైన వారిలో లోకేశ్వరం, హావర్గ, జోహార్ పూర్, వాట్టొలి మాజీ సర్పంచులు కపిల్, భుజంగ్ రావు, దిగంబర్, సాయన్న ఉన్నారు.

# అసెంబ్లీలో పిప్రి ఎత్తిపోతల పథకం ప్రస్తావన...



**- 18 కోట్ల నిధులు విడుదల చేయండి**
**- ప్రభుత్వాన్ని కోరిన ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 27 (తెలంగాణ పత్రిక): పిప్రి ఎత్తిపోతల పథకం నిర్మాణానికై అదనపు నిధుల కోసం గురువారం ముదోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అసెంబ్లీలో ప్రస్తావించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పిప్రి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయటం కోసం అదనంగా 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి మరో మూడు నెలలే గడువు ఉన్న నేపథ్యంలో తక్షణమే జీవో విడుదల చేయాలన్నారు. పనులు పూర్తయితే 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని, పిప్రి, మొహళ, నగర్, ధర్మోరా, బాగాపూర్, రాయపూర్ కాండ్లి, లోకేశ్వరం, నగర్ తండాలకు సాగునీరు అందుతుందన్నారు. విద్యుత్ కు సంబందించిన పనులు మినహా అన్ని పనులు పూర్తి కావడం జరిగిందని తెలియజేసారు. ఇప్పటివరకు ప్రభుత్వం 40 కోట్లు ఖర్చు చేసిందని తక్షణమే ప్రభుత్వం మరో 18 కోట్లు విడుదల చేస్తే తక్కువ ఖర్చుతో రైతాంగానికి ఎక్కువ సాగునీరు అందుతుందన్నారు. దీంతో నీటి పారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది.

# ఘనంగా గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదిన వేడుకలు...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 27:-బోథ్,ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ అంజనీపుత్ర సేవా సమితి అలాగే మెగా ఫ్యామిలీ సేవా సమితి ఆధ్వర్యం లో గురువారం రోజు మెగాస్టార్ చిరంజీవి కుమారుడు గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా అభిమానులు నిర్వహించారు. ఈ జన్మధయాన్ని పురస్కరించుకొని స్థానిక కళావతి బ్లడ్ బ్యాంక్ నందు అభిమానులు రక్తదానం చేసి కేక్ కట్ చేసి తదనంతరం స్థానిక రిమ్స్ హాస్పిటలో గల శ్రీ సత్య సాయి ట్రస్ట్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కరెంట్ జీరో బిల్లు రాని వారి దరకాస్తుల స్వీకరణ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక27చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో కరెంట్ జీరో బిల్లు,వంటగ్యాస్ సబ్సిడీ పథకం కు దరకాస్తు చేసుకున్న రాని వారికి మళ్ళీ దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రవి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో భాగంగా గతంలో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం మరియు గ్యాస్ సబ్సిడీ మొదలగునవి అప్లై చేసుకోగా కొంతమంది కి అవి అమలు కాలేదు.అట్టి వారికి ప్రభుత్వం మళ్ళీ అవకాశం ఇచ్చిందని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి- బోల్గం నరేందర్ గౌడ్



ఊరుకొండ మార్చి 27 (తెలంగాణ పత్రిక) గురువారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్ల పని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్.మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన మాధారం గ్రామస్తులు.రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉంటుంది అని నరేందర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పాల్గొని హర్ష వ్యక్తం చేస్తూ ఎంపీ డికె అరుణమ్మా కి ధన్యవాదములు తెలియజేశారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 27 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలో ఆటో యూనియన్ కార్మికుడు మహ్మద్ ఆఫీస్ తన కొడుకు మహ్మద్ సోయాక్ ఎనిమిది సంవత్సరాలు బాబుకు రెండు కాళ్లు నరాల బలహీనత వల్ల రెండు కాళ్లు నడవడం లేదు, వైద్య సహాయం కోసం మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఉంగులం తిరుమల్ గులాం ఖాదర్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు జనుంపల్లి బిచుపల్లి యాదవ్,గౌస్. గంధం పరంజ్యోతి, మహమ్మద్ వహీద్, మహమ్మద్ ఖాదర్, తోట శ్రీనివాసులు, పూడూరు మోహన్, ఆంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు తాతారాం తదితరులు పాల్గొన్నారు.

## సిరసనగండ్ల దేవస్థానంలో టెంకాయ వేలం 11 లక్షల పదివేల



తెలంగాణ పత్రిక చారకొండ:శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సిరసనగండ్ల ఆలయంలో గురువారం రోజున జరిగిన కొబ్బరికాయల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. వేలంపాటలో షాద్నగర్ చెందినటువంటి షాద్నగర్ గ్రామ వాస్తవ్యులు కే నవీన్ 11 లక్షల పదివేల రూపాయలకు దక్కించుకున్నారు.ఆలయ ఈవో ఆంజనేయులు, ఆలయ చైర్మన్ కమిటీ చైర్మన్ రామ్ శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ కార్యక్రమం

పినపాక, మార్చి (తెలంగాణ పత్రిక)రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నిర్వహించబడును మణుగూరు మండలం అశ్వాపురం మండలం పినపాక మండలం కరక గూడెం మండలం ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీకి తమ విలువైన సలహాలను సూచనలను ఇవ్వాలని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపినారు.సెల్ నెంబర్. 9959225963



# ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి27(తెలంగాణ పత్రిక): జిల్లాలోని ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మరికుంటలో గల అటవీశాఖ పరిధిలోని ఎకో పార్కుని జిల్లా కలెక్టర్, జిల్లా అటవీశాఖాధికారి కెవివిఎస్ ప్రసాద్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులోని 700 మీటర్ల వాకింగ్ ట్రాక్ పై నడుస్తూ పరిశీలించారు. నిత్యం పార్కుకి ఎంతమంది వస్తున్నారు, చిన్నారులకి పెద్దలకి ఎంత టికెట్ తీసుకుంటున్నారు అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం, పార్కు అభివృద్ధి సంబంధించి కలెక్టర్ అటవీశాఖాధికారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్ కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని సూచించారు. నిత్యం పార్కుకి వచ్చే వాకర్స్ కి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ ని పరిశుభ్రంగా నిర్వహించాలన్నారు. పార్క్ కు వచ్చేవారికోసం ఎంట్రెన్స్ వద్ద, ఇంకా పార్క్ లోని పలు ముఖ్యమైన ప్రదేశాల్లో ఫోటోగ్రఫీకి అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఎకో పార్కులోని చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో జంతువుల బొమ్మలు సహా ఇతర అదనపు ఆటసామాగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

### -ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి



తెలంగాణ పత్రిక చారకొండ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన ఆర్కంటి నారయ్య, బయ జంగమ్మకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలది బాలరాజ్ అన్నారు. ఇటీవల జూపల్లి గ్రామానికి చెందిన ఆర్కటి నారయ్య మరియు బయ జంగమ్మ అనారోగ్యానికి గురి కావడం జరిగింది.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం వాళ్ల స్థాయికి మించి ఎక్కువ కావడంతో గురువరం వారికి కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్కంటి నారయ్యకు 60,000 రూపాయలు చెక్కును వారి సతీమణి రేణుకకు మరియు జంగమ్మకు 34000 రూపాయలను సీఎంఆర్ఎఫ్ చెక్కును పాలది బాలరాజ్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి జంగయ్య , గిరి యాదవ్ , మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్, వెంకటయ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్యత్తులో అగ్రభాగాన నిలుస్తుంది

**- వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు :మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 27 తెలంగాణ పత్రిక: వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల (పెద్దగూడెం వనపర్తి) ను మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు. విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల వేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్, చిట్యాల.రాము, బాగ్యరాజ్, శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసనగండ్ల జాతరకి కోదాడ- జడ్చర్ల రహదారిని పరిశీలించిన అధికారులు

### - భక్తులకు రహదారులపై ఎలాంటి రవాణా సమస్యలు ఇబ్బంది జరగదు- ఎస్ఐ శంషాద్దీన్



తెలంగాణ పత్రిక చారకొండ:చారకొండ మండలంలోని దక్షణాద్రి అపర భద్రాద్రిగా పేరుగాల్సిన సిసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి శ్రీరామనవమి సందర్భంగా జాతరకి పెద్ద ఎత్తున లక్షణాది భక్తులు సిరిసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయాన్ని వచ్చి ప్రతి సంవత్సరం దర్శించుకుంటారు. పెద్ద ఎత్తున జాతరకి భక్తులు దర్శించుకుంటారు కాబట్టి వారికి ఎలాంటి రవాణా ఇబ్బందులు, సమస్యలు రాకుండా కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి పై మర్రిపల్లి సారా బండ తండా వద్ద మలుపులను ఎన్ హెచ్ డి ఈ రమేష్, ఎస్సై శంషాద్దీన్ తో కలిసి రోడ్డును పరిశీలించారు. జాతీయ రహదారిపై మూలం మార్పులు వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి అదే విధంగా మర్రిపల్లి, చారకొండ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై శంషాద్దీన్ అన్నారు. వారి వెంట మర్రిపల్లి మాజీ సర్పంచ్ నరేష్ నాయక్, ఎన్ హెచ్ ఏఈ కరుణాకర్, కానిస్టేబుల్ నాగయ్య ఉన్నారు .

# సత్తుపల్లి మండల గులాబీ పార్టీ మాజీ సర్పంచ్ లు (ప్రివెంట్) అరెస్ట్!



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి27,(తెలంగాణ పత్రిక):- సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను,వెంటనే చెలించాలని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లను,సత్తుపల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. గురువారం తెల్లవారుజాము నుంచే సత్తుపల్లి మండలంలోని బి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్ట్ లు చేయడం జరిగింది. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా,పెండింగ్ బిల్లులు రాక,చాలా మంది మాజీ సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారు అని..అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అని సర్పంచ్ లు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పెండింగ్ బిల్లులను చెలించాలని సత్తుపల్లి మండల సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్నారు.అరెస్ట్ అయిన వారిలో:- సత్తుపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మందపాటి వాసురెడ్డి ,రామనగరం సర్పంచ్ వేల్పుల కళావతి,కాకర్లపల్లి సర్పంచ్బీ కంచర్ల రమాదేవి,సిద్దారం సర్పంచ్ సాధు ఉదయలక్ష్మి,సదాశివునిపాలెం సర్పంచ్ మందపాటి సరస్వతీ ,రామగోవిందపురం సర్పంచ్ బేతిని శ్రీనివాసరావు ,నారాయణపురం సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి ,రుద్రాక్షపల్లి సర్పంచ్ పూచి చిలకమ్మ ,పాకలగూడెం సర్పంచ్బీదుగ్గిరాల వాణి, రేగళ్లపాడు సర్పంచ్ వడ్డంగి విజయ ఉన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, మార్చి 27, ( తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి, కల్లూరు ప్రభుత్వాసుపత్రుల్లో నూతన డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం అసెంబ్లి సమావేశాల్లో ప్రస్తావించారు. మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో డయాలసిస్ రోగుల సంఖ్య పెరగడంతో పెనుబల్లి, కల్లూరు 50 పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని దీని వల్ల సత్తుపల్లి ఆసుపత్రికి తగ్గి రోగులకు సకాలంలో సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎక్కువ ఖర్చయ్యే అవకాశం ఉంది కనుక స్థానికంగానే వీటిని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు

## బషీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 27): ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ కి చెందిన బషీర్ ఇటీవల దాడి లో గాయాలై ఖమ్మం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స చేయించుకొని వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారినీ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని ఎవ్వరికీ బయపడొద్దు అని వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దాడి చేసిన వారి పై పోలీస్ అధికారులను కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతానన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,వెంకట్రావు,ఖాజా మియా,హుస్సేన్,శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆదేశానుసారం పట్టణములో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 27): మన మాల పల్లెల్లో వివరించాల్సిందిగా రాష్ట్ర శాఖకు ఆదేశానుసారం ఇచ్చారు ఈ పిలుపుమేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ ఈ కార్యక్రమాన్ని స్థానిక రామన్న గుట్టలో కాలనీలో ప్రారంభించారు ఈ సందర్భంగా వర్గీకరణకు వ్యతిరేకంగా చెప్తుంటే కొందరు మాకు తెలవదు అన్నా అంటున్నారు ఎస్సీలుగా కలిసుందాం మనల్ని ఏ బి సి గా విభజించారు ఉద్యోగాలు లోన్లు మనకు సంబంధించినటువంటి వాటిల్లో మనకు చాలా అన్యాయం జరుగుతుందని చట్టం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లి ఉపేందర్ జిల్లా ప్రచార కార్యదర్శిపాగా యోనా యోనా నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న జిల్లా యువజన అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ మర్సకట్ల వెంకటేశ్వర్లు రాయల శ్రీను శంకర్ మద్దెల ఉపేందర్ శివ తదితరులు పాల్గొన్నారు

## దశదిన కర్మల్లో పాల్గొన్న, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ బండపల్లి వీరయ్య ఇటీవల మరణించారు. గురువారం జరిగిన దశదిన కర్మల్లో,కొత్వాల, పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాల్వంచ పట్టణ పరిధిలని సీతారాంపట్నం లో మెట్టు బసవా రెడ్డి, మెట్టు వీరా రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి ల తండ్రి దశదిన కర్మల్లో,కొత్వాల,పాల్గొని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, వై. వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, గంధం పెద్ద రామయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణం ప్రాంతాన్ని సందర్శించి

### - బాధితులను పరామర్శించి. వారి బాగోలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలో బుధవారం కుప్పకూలిన ఐదంతస్తుల భవన నిర్మాణ ప్రాంతాన్ని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సందర్శించారు. గురువారం భద్రాచలంలోని భవనం కుప్పకూలిన ప్రాంతాన్ని, మృతులను వెలికితీసే రెస్క్యూ ఆపరేషన్ ను,కొత్వాల, పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ, సహాయకచర్యల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి,పాటిల్, జిల్లా ఎస్పి. రోహిత్ రాజ్. లతో పాటు,జిల్లా యంత్రాంగం మొత్తం నిమగ్నమైవున్నదన్నారు, ఆచూకీ లభ్యం కానీ ఉపేందర్ కోసం రెస్క్యూ ఆపరేషన్ జరుగుతున్నదని, త్వరతగతిన ఆచూకీ తెలుస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నదని, ఎవ్వరూ అధైర్య పడవద్దని,కొత్వాల, తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు,మాజీ



జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి,యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై,వెంకటేశ్వర్లు, తదితరులుహాపాల్గొన్నారు

## మహిళలు ఉద్యోగం చేసినపుడే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది - బలుసు మురళీ కృష్ణ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 27): ఖమ్మం నగరంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా టాటా ఎక్సెల్సి సౌజన్యంతో సమర్థానం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కొనసాగిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ధ్రువపత్రాలను అందచేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు సంతోష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా బలుసు మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే వృత్తి నైపుణ్యత శిక్షణ చాలా అవసరం అని కంప్యూటర్ శిక్షణతో విజయాలు సాధించవచ్చని అన్నారు . మహిళలు ఎలాంటి క్లిష్ట పరిస్థితులను అయినా ఎదుర్కోవాలి అంటే ఉద్యోగంతోనే అది సాధ్యమవుతుందన్నారు . ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు . సమర్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు బ్యాచ్ లు ముగించడం మహిళలకి ఉచిత శిక్షణతో చేయూతను అందించడం పట్ల నిర్వాహకులను విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగనబోయిన సతీష్ , సమర్థానం దివ్యంగుల సంస్థ ప్లేస్ మెంట్ ఆఫీసర్ వెంకట రమణ , విట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్ , అవులూరి సౌమ్య మేనేజర్ కల్లెపు అఖిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## భారత విభూషణ్ అవార్డు అందుకున్న మాల జాతి ముద్దు బిడ్డ పాగి (పాట) వెంకన్న కు ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య తరుపున అభినందన సన్మానం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 27): పాట వెంకన్న గా పేరు తెచ్చుకున్న మాల జాతి ముద్దు బిడ్డ పాగి వెంకన్న విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 జిసియస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత విభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా వారిని ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి వారిని అభినందించినరు . పాగి వెంకన్న ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ సభ లో ఆద్యంతం సభకు హాజరైన ప్రజానీకాన్ని , సభ్యులను , అతిథులను ఎంతో ఉత్తేజ పరిచి వారికి మాల జాతి మీదున్న గౌరవాన్ని వేదిక మీద నుండి పాట రూపంలో తెలుపడం ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య సభ్యులకు ఎంతో గర్వ కారణం అని అన్నారు . ఈ సందర్భంగా వారికి మన పిఎంవిఎస్ సభ్యుల అందరి తరుపున అభినందనలు తెలుపడం జరిగింది ప్రగతి శీల మాల విద్యార్థి సమాఖ్య తరుపున హాజరైనవారు గౌరవ అధ్యక్షుడు గుడిపుడి కృష్ణయ్య , అధ్యక్షుడు దాసరి




వీరబాబు , ప్రధాన కార్యదర్శి పాలకుర్తి భాస్కర్ , జాయింట్ కార్యదర్శి గుజ్జు కృష్ణ , కోశాధికారి ముత్తమాల ప్రకాష్ లు ఉన్నారు .

## అసెంబ్లీలో తీర్మానం చేసిన కొత్తగూడెం కార్పొరేషన్ లో సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను ఉపసంహరించుకోవాలనిఏడు గ్రామ పంచాయతీల కార్పొరేషన్ పోరాట వ్యతిరేక కమిటీ కన్వీనర్ కున్సోత్ ధర్మ



సుజాతనగర్ మండలం మార్చి 27 (తెలంగాణ పత్రిక)ఈరోజు సుజాతనగర్ సిపిఎం ఆఫీస్ లో సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను విలీన వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నర్రా శివరామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో పోరాట కన్వీనర్ కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ కార్పొరేషన్ వ్యతిరేకంగా గత జనవరి నెలలో ప్రచార జాత నిర్వహించి కలెక్టర్ ఆఫీస్ కు వేలాదిమందిగా వచ్చారని మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగూడెం కార్పొరేషన్ ప్రవేశపెట్టిన దాంట్లో సుజాతనగర్ ఏడు గ్రామపంచాయతీలను కలుపుతూ ప్రవేశపెట్టినటువంటి కార్పొరేషన్ తీర్మానాన్ని బలపరుస్తూ స్థానిక శాసనసభ్యులు కార్పొరేషన్ ని బలపరిచారని ఇంకా గ్రామీణ ప్రాంతంగా ఉన్న ఏడు గ్రామపంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా ఎలాంటి ప్రజా అభిప్రాయ సేకరణ సేకరించకుండా గ్రామ సభలు నిర్వహించకుండా అఖిలపక్ష నాయకులను సంప్రదించకుండా సుమారు 5000 మంది వ్యవసాయ కూలీలు ఉన్న ఈ ప్రాంతంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కోల్పోతారని పన్నుల భారం పెరుగుతుందని ఇప్పటికిప్పుడు సుజాతనగర్ పట్టణ వాతావరణం రాలేదని చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తిదారులు అత్యంత పేదలు ఉన్న ఈ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు సంప్రదించకుండా అసెంబ్లీలో తీర్మానాన్ని చేయడానికి వ్యతిరేకిస్తున్నామని రానున్న కాలంలో ఏడు గ్రామపంచాయతీ ప్రజలను కలుపుకొని విలీన ఉపసాహరణ అయ్యేవరకు పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సహాయ కన్వీనర్ వీర్ల రమేష్ కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ చప్పిడి వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ కొమరారెడ్డి కొంపెల్లి అయిలయ్య లిక్కి నాగరాజు కున్సోత్ కిషన్ మద్దెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) మార్చి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రముహా అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్



గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి?

### - అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా? -కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

డోర్నకల్ మార్చి 27 (తెలంగాణ పత్రిక): 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మరిపెడ మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బాణాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు. కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు .దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదని విమర్శించారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందని ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో రాష్ట్ర ప్రభుత్వం దళిత సమాజానికి సమాధానం




చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5 నుండి 30 వరకు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన జాతర్ల సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సామాజిక ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి యువకులు మేధావులు పాల్గొనాలని కోరారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, సీనియర్ నాయకులు పాల్వాయి దుర్గయ్య, గౌరవ అధ్యక్షులు మల్లెపంగు విజయ్ ,మండల నాయకులు వడ్లకొండ గంగరాజు, జినక అరుణ అశోక్, గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, చింత వెంకటేష్, నందిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలి

వర్ధన్నపేట మార్చి 27 (తెలంగాణ పత్రిక) మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ లో ఏప్రిల్ 27న జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం బిఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభకు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) హాజరవుతారని రాబోయే కాలమంతా బిఆర్ఎస్ పార్టీ దేనని నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల తరపున ఉండాలని కోరారు వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లూనావత్ పంతులు, మాజీ జిల్లా రైతుబందు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు మండలాధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచులు బండి సంతోష్,



వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, దర్నోజు దేవేందర్, మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్య రవి, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాసాని వెంకట్, భూక్య వీరన్న, దేవీలాల్, నాయకులు చిరుత విజయ్, బద్రు నాయక్, దొమ్మటి రాజు, కందికట్ల ప్రవీణ్, రవీందర్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## 50 ఆకుల తునికాకు కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్




పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- మార్చి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, వేసవి కాలంలో ప్రభుత్వం చేపడుతున్న తునికాకు 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ (ఎంఎల్) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, కొత్తగూడ తాసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపెల్లి రవి మాట్లాడుతూ.. మరో పంట లాగా సాగుతున్న తునికాకు సేకరణ జరుగుతూ ఉంటుందని, గిరిజనులు ఎక్కువగా దీని మీదనే ఆధారపడి జీవిస్తుంటారని, అలాంటి కష్టానికి అనుగుణంగా 50 ఆకుల కట్టకు, ఐదు రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. ఎండనకా, రాళ్లు, రప్పలు, గుట్టలు ఎక్కుతూ ఎంతో కష్టపడుతూ తునికాకు సేకరించడం జరుగుతుందని, అదేవిధంగా పాములు,పురుగులు, అడవి జంతువుల బారిన పడి అనేకమంది చనిపోవడం కూడా గతంలో జరిగిందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఆలాంటి ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబానికి,10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయాలు, దెబ్బలు తగిలిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వమే నేరుగా చెల్లించి వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు కల్లాలలో ఇతరత్రా పనులు చేస్తున్న వారికి గతంలో ఇచ్చిన డబ్బులకంటే 20% పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనెం ప్రభాకరన్న, సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, నాయకులు కంగాల పాపన్న, కుర్సం రంగన్న, సువర్ణపాక నాగేశ్వరరావు, చిద్రబోయిన పాపన్న, గోగ్గేల లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరుగు అందాల పోటీలను రద్దు చేయాలి:పిఓడబ్ల్యూ డిమాండ్

డోర్నకల్ మార్చి 27 (తెలంగాణ పత్రిక) :హైదరాబాదులో జరుగు 72 వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం గృహ లక్ష్మీ పథకం కింద నెలకు 2500 రూపాయలు చెల్లించాలని మహిళపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలను అరికట్టాలని తదితర డిమాండ్లతో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గుజ్జు కృష్ణవేణి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిమిషానికి ఒకటి జరుగుతున్న వాటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారు వాటికి గల కారణాలను అరికట్ట కుండా అందాల పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని మహిళలను నేటికీ ప్రభుత్వాలు




అంగడి సరుకుగా నే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీల పేరుతో హైదరాబాదులో వ్యాపార లాభం కోసం చూడకుండా పోటీలను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళా సంఘం నాయకురాలు కల్పన, మునీత, జ్యోతి, పద్మ ,స్వప్న ,మౌనిక, పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు....

**- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శిరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**





(తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 27): సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబురు.దయాకర్ రెడ్డి ,సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 27): ఎధులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి. శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబురు.దయాకర్ రెడ్డి, ఎధులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ.శ్రీనివాస్ రెడ్డి ,ఖమ్మం రూరల్ మండల ఎం ఆర్ ఓ రామ్ ప్రసాద్ ,రూరల్ మం డల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ,ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి సహాయకులు కొప్పుల.చంద్ర శేఖర్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి తో పాటు సాధిక్ అలి మౌలి సాబ్ ఆరిఫ్ ఖాన్,సాధర్ సాబ్ మన్సూర్ అలీ, గౌస్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వాసులకు అరుదైన గౌరవం కల్పించిన శ్రీ రామ్ కుమార్ వాలియా,



సత్తుపల్లి మార్చి 27 (తెలంగాణ పత్రిక) భారత ప్రభుత్వ మాజీ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్ ఎఫ్ఎసి, బి ఎస్ ఎస్ ఎం జాతీయ అధ్యక్షులు శ్రీరామ్ కుమార్ వాలియా స్థాపించిన ఎన్జీవో సోషల్ వర్కర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ లో బిజెపి బి జె ఎం సి మద్దిశెట్టి సామేలు ప్రత్యేక చొరవతో తెలంగాణ వాసులకి అరుదైన అవకాశం కల్పించారు.ఇల్లందు కి చెందిన ముక్తి మల్లేష్ ని నియమించడం జరిగింది. అదే విధంగా భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ గా వరంగల్ జిల్లా చెన్నారావుపేట కి చెందిన రాజులపాటి ఐలయ్య ని నియమించడం జరిగింది. పదవులు స్వీకరించిన వారు శ్రీరామ్ కుమార్ వాలియా కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి బిజెఎంసి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ముక్తి మల్లేష్ రాజులపాటి ఐలయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.


## పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు...

### ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్



కల్లూరు మార్చి27(తెలంగాణ పత్రిక):పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. గురువారం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సికింద్రాబాద్ నందు పాస్టర్ ప్రవీణ్ పగడాల పార్థివదేహాన్ని టియుసిపిఏ జనరల్ సెక్రెటరీ గోనే సాల్మన్ రాజుతో కలిసి సందర్శించి ఘన నివాళులర్పించారు. క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలిసివేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియజేయడం జరిగింది. వారి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి కనుక సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు.

## దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన అధికారులు- పాల్గొన్న దివ్యాంగులు



కుకునూరుపల్లి, మార్చి 27,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల పరిధిలోని దివ్యాంగులకు గురువారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీఓ రాంప్రసాద్ తెలిపారు. ఇంటర్వ్యూలకు అర్హులైన దివ్యాంగులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఓ నాగమణి, ఎంపీడీఓ రాంప్రసాద్, ఏపీఎం మగ్దుం అలీ, ఐసీడిఎస్ సూపర్వైజర్ ఇందిరా పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి



డోర్నకల్ మార్చి 27(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 1నన మహబూబాబాద్ లో జరుగు ఐ ఎఫ్ టి యు అనుబంధం రెండు భవన నిర్మాణం కార్మిక సంఘాల విలీనసభను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ బట్టు అంజయ్య భవన్ భవన నిర్మాణం కార్మిక సంఘాల నాయకులు ఎండి జబ్బర్, పులిగిల్ల బాలమల్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతు నిత్యం కార్మికులు గొవాలపై నిలబడి పని చెయ్యడం వలన మోకాళ్ళ నొప్పులు నడుం నొప్పులతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలని ప్రైవేటు సంస్థలు లకు అప్పగిచ్చోద్దు 50సంవత్సరాల వయసు దాటిన నిర్మాణ కార్మికులకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికుడు ప్రమాదంలో చనిపోతే ఇరవైఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అంగవైకల్యానికి గురైనట్లయితే పది లక్షలు ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, పక్కా గృహాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ శివ్వారపు శ్రీధర్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు హలావత్ లింగ్యా, భూక్యా రాము , కట్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

### ఘనంగా నిర్వహించిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

వెల్దుర్తి, మార్చి 27, (తెలంగాణ పత్రిక ): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తలకు అండగా నిలుస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఆవుల రాజిరెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అంజనేయులు, సొసైటీ డైరెక్టర్ కృష్ణగౌడ్, జగ్గ శంకర గౌడ్, మంగళపర్తి మాజీ సర్పంచ్ రామకృష్ణారావు, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు హొస్ల మల్లేశంచారి, సొసైటీ మాజీ చైర్మన్ శేఖర్ గౌడ్, ఎద్దులపల్లి మాజీ సర్పంచ్ దుర్గ గౌడ్, అంజాగౌడ్, దుర్గాగౌడ్, శ్రీశైలం, గుంటుకు యాదగిరి, మహేష్ యాదవ్, చర్లపల్లి నరసింహారెడ్డి, హస్తాల్పూర్ లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అధికారులు వసతి గృహాలు సందర్శన



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 27: జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు స్థానిక వసతి గృహాలను స్పెషలా ఫీసర్ జినుగు మరియన్న, తహసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు గురువారం సందర్శించారు.విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మరియన్న సూచించారు.తాజా కూరగాయలు, మంచి ఆహార పదార్థాలు ఇవ్వాలన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని బాధ్యులను కోరారు.

## కుకునూరుపల్లిలో 29న తైబజార్ వేలంపాట నిర్వహణ: పంచాయతీ కార్యదర్శి స్వప్న

కుకునూరుపల్లి, మార్చి 27,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల కేంద్రంలో వారాంతపు సంత (అంగడి) వేలంపాట నిర్వహించనున్నట్లు కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శి స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 29 న గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం పాట వేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొని, తైబజారు టెండర్ ను దక్కించుకోవాలన్నారు. టెండర్ ను దక్కించుకున్న వారు సకాలంలో గ్రామ పంచాయతీకి డబ్బులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు.



గ్రామ పంచాయితి కార్యాలయము, కుకునూర్‌పల్లి

మం॥ కొండపాక, జి॥ సిద్దిపేట. (T.S.)

Press Note

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు....

## సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి



ఏటూరునాగారం(ములుగు)మార్చి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధరణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్



బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో ఆర్ డబ్లు ఎస్ ఎస్.సి. మల్లేశం, డి ఎం సివిల్ సప్లయి రాం పతి, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డి ఈ ఓ పాణిని, డి డి పోచం, డి డబ్ల్యూ ఓ శిరీష, ఆర్ ఎం ఓ లు డా. నరేష్, డా. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడిపై వ్యవసాయ పనిముట్లు..

### నేటితో దరఖాస్తులకు గడువు ముగింపు: ఎ ఒ యాస్మిన్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 27: వ్యవసాయ యాంత్రీ కరణ పథకం 2024-25 కు వివిధ వ్యవసాయ పనిముట్లు మహిళా రైతులు 50% సబ్సిడీపై పొందడానికి దరఖాస్తు చేయడానికి నేటి(28 శుక్రవారం)తో గడువు ముగియన్న ట్లు ఎ ఒ షేక్ యాస్మిన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సన్న కారు చిన్న కారు మహిళా రైతులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అవసరమైన మహిళా రైతులు పట్టా పాసు పుస్తకం,ఆధార్ కార్డు,ట్రాక్టర్ పనిముట్ల కోసమైతే ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ లతో వ్యవసాయ యాత్రికీకరణ ఫారం ఫిలప్ చేసి మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అందజేయాలని చెప్పారు.సబ్సిడీ పై పొందే పరికరాలు 05 పవర్ స్ప్రేయర్లు (జనరల్ కేటగిరి 4,ఎస్టీ కేటగిరి1) 05 బ్యాటరీ స్ప్రేయర్లు (జనరల్ 4 ఎస్సీ1)02 రోటవేటర్స్(జనరల్ 2) 04కల్టివేటర్లు/ ఎంబి ప్లవ్/డిస్క హారో (జనరల్ 3,ఎస్సీ 01) 01పవర్ వీడర్( జనరల్ 01) 01 బ్రష్ కట్టర్ యంత్రం (ఎస్సీ 01) 01 సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్లర్-(ఎస్సీ 01).

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం(ములుగు) మార్చి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరడానికి కళాశాల రూపొందించిన 2025-26 సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి మరియు కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరము కళాశాల విద్యార్థులు వివిధ ఉన్నత విద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్ మరియు దోస్త్ కమిటీ సభ్యురాలు అధ్యాపకురాలు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెంచడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎల్ఆర్ఎస్ తో జేబులకు చిల్లు ఎల్ఆర్ఎస్ రెగ్యులేషన్ పేరు మీద లక్షలు దోచుకుంటున్న ప్రభుత్వం

గజ్వేల్ టౌన్, మార్చి 27,(తెలంగాణ పత్రిక):ఎల్ఆర్ఎస్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దోచుకుంటుందని గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ పేరుమీద వేయి రూపాయలు చెల్లించిన వారి ప్లాట్ల వద్దకు ఆరు నెలల నుండి రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఫోటో తీసి రిపోర్టు తయారు చేసి నేడు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కో వ్యక్తి నుండి ఎల్ఆర్ఎస్ పేరు మీద గుంటకు 10వేల నుండి 20వేల వరకు దండుకుంటున్నారన్నారు. మరో విచిత్రం ఏమిటంటే గజ్వేల్ లో ఇంటి పర్మిషన్ తీసుకున్న సమయంలో ఎల్ఆర్ఎస్ రెగ్యులేషన్ పేరుమీద లక్షల రూపాయలను ప్రభుత్వం దోచుకున్న కుటుంబాలకు సైతం మళ్లీ ఎల్ఆర్ఎస్ చెల్లించాలని వేధించడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కుటుంబాలను పీడించి డబ్బులను దోచుకోవడానికి ప్రజలు మీకు అధికారం కట్టపెట్టారా, ప్రజలను ఉద్ధరించడానికి అధికారం ఇచ్చారా, గుర్తుపెట్టుకుని ప్రజల బాగు కోసం ఎల్ఆర్ఎస్ పేరు మీద దోచుకోవడం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున బీజేపీ నేతృత్వంలో



ఉద్యమాలకు స్వీకారం చుట్టవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, మాడ్గూరి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, సంగెపు కరుణాకర్, సంగెపు అనిల్, విజయ్ బాపు, నవీన్, రాజేష్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



దుబ్బాక ప్రతినిధి, మార్చి27(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలోని మల్లయ్యపల్లి ఒకటో వార్డుకు చెందిన బెల్ల దేవయ్య నిరుపేద కుటుంబం. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ నాయకులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక కాంగ్రెస్ నాయకులు50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యుల అందించారు.ఈ కార్యక్రమం లో మల్లయపల్లి ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కీసరి శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరి భూపతి, చెరుకూరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన బీజేపీ నాయకులు



గజ్వేల్ రూరల్, మార్చి 27,(తెలంగాణ పత్రిక):మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా మండల స్థాయి లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షలు బీజేపీ ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించగా బంగ్లా వెంకటపుర్ ఉన్నత పాఠశాలలో ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి కుమ్మరి ప్రవళిక, ద్వితీయ బహుమతి కుమ్మరి శ్రీజ బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావుకు బీజేపీ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, విజయ మాదవి, బీజేపీ కుకునూరుపల్లి, మొలుగు మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, మణే శ్రీనివాస్, గజ్వేల్ మండల నాయకులు పంజాల కూమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణల శ్రీనివాస్, నరసింహా రెడ్డి, సాలురి శ్రీనివాస్, సాలురి సాయిరాం,అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిర్వహించిన ఎండ్ లైన్ టెస్ట్ పరిశీలన...

### సదాశివపేట మండల విద్యాధికారి ఎన్ శంకర్

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (తెలంగాణ పత్రిక), సదాశివపేట మండలంలోని కొల్కూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రాథమిక పాఠశాల (ఎస్సి కాలనీ) ప్రాథమికోన్నత పాఠశాల మాచిరెడ్డిపల్లి మరియు ప్రాథమిక పాఠశాల తిమ్మన్నగూడ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం ప్రాథమికస్థాయిలో మరియు ఎల్.ఐ.పి కార్యక్రమం ప్రాథమికోన్నతస్థాయిలో విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంపొందించి, సాధించే దిశగా కార్యక్రమం పూర్తి అయినది. దానిలో భాగంగా విద్యార్థులకు ఎండ్ లైన్ టెస్ట్ అన్ని పాఠశాలల్లో నిర్వహించి, మార్కులను ఆన్ లైన్ లో పూర్తిచేయాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



పాఠశాలలో నిర్వహించిన ఎండ్ లైన్ టెస్ట్ పరిశీలించిన జరిగిందని, ఇంకా కొన్ని పాఠశాలల విద్యార్థులకు కనీస సామర్థ్యాలు మెరుగుపడాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్ ఎం లు లింగం హెప్సిబా అనిల్ కుమార్ ఇంచార్జీ హెచ్.ఎంలు సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## శ్రీరాముని వెండి విగ్రహాలను బహుకరణ





మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (తెలంగాణ పత్రిక), పట్టభద్రుల ఎన్నికలలో అభ్యర్థి అంజి రెడ్డి విజయం సాధించడంతో రాంచంద్రపుర్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు చిల్వేర నర్సింలు దంపతులు హత్నూర మండలంలోని గోవిందరాజుపల్లి గ్రామానికి శ్రీరామనవమి కళ్యాణానికి సీతారాముల వెండి విగ్రహాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఓబీసీ మోర్చా నాయకులు కృష్ణ, కొలన్ రవి పంబల్ల వీరన్న గోవిందరాజుపల్లి బూత్ అధ్యక్షులు మన్నె వెంకటేష్ సురేష్ పెంటరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఇసుక బహిరంగ వేలం

వెల్దుర్తి, మార్చి 27, (తెలంగాణ పత్రిక): ఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుకను ఏప్రిల్ మూడో తేదీన బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ గురువారం తెలిపారు. ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో హల్దీవాగు వద్ద ఉప్పుల కిషన్ పొలం వద్ద ఏడు ట్రాక్టర్లు, మరో ఆరు ట్రాక్టర్లు అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 13 కుప్పలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు రూ.2000 ధరావత్తు చెల్లించి వేలంపాటలు పాల్గొనాలని సూచించారు.



## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ఘనంగా రెండవ రోజు వార్షికోత్సవ వేడుకలు



వెల్దుర్తి మార్చ్ 27 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో రెండవ రోజు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సరికించి ఒడిబియ్యం సమర్పించి మొక్కలు తీసుకున్నారు కళ్యాణ మహోత్సవ సందర్భంగా నిత్యా పౌల్ట్రీ ఇంటిగ్రేషన్ సంస్థ లక్ష్మారెడ్డి గారి అంజిరెడ్డి సహకారంతో మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బసవప్ప,పని పంతులు,ఆలయ మాజీ చైర్మన్ తలారి మల్లేష్,నంబూద్రి గుప్తా, మాజీ కోశాధికారి సింహం, వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్ రెడ్డి జగ్గా అశోక్ గౌడ్ సుదర్శన్ గణేష్ కుక్కునూరు వెంకట్ రెడ్డి ఆగం రవీందర్ గౌడ్ రాజయ్య రాజేశ్వర్ శెట్టిపల్లి జనార్దన్ రెడ్డి పడిగే నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 27,, (తెలంగాణ పత్రిక).. అనుమానాస్పదస్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్లే ఈవిధంగా ఉన్నాయి. టేక్మాల్ గ్రామానికి చెందిన చింత పోచమ్మ (40) అనే మహిళ బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కల్లు తాగటానికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిందని, రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నేను నాతోటి వాళ్లతో కలసి వెతుకుతుండగా రాత్రి8 గంటల ప్రాంతంలో తల్లి పోచమ్మ ఊరు చివర నగల పోలంలో విగత జీవిగా పడి ఉందని మృతురాలి కూతురు చింత జ్యోతిక ఫిర్యాదులో పెర్కోంది. తన తల్లి మృతిపై అనుమనంగా ఉందని ఈ సంఘటనపై సమాగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆ పిర్యాదులో పెర్కోన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## చలి వెంద్రం ప్రారంభించినతోట కమలాకర్ రెడ్డి,ఐలయ్య



దుబ్బాక ప్రతినిధి, మార్చి27(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఐలయ్య ఆధ్వర్యంలో నైపుణ్య ఆర్గనైజేషన్, అణు మినరల్ వాటర్ వారి సౌజన్యంతో ప్రజల దాహర్తి తీర్చేందుకు చలి వెంద్రాన్ని ఏర్పాటు చేశారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రంను ఏర్పాటు చేసిన ఐలయ్యకు అభినందనాలు తెలిపారు. మండలానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వాహనదారులు పనుల కోసం అధిక సంఖ్యలో వస్తూ, వెళ్తుంటారు. వేసవికాలంలో ప్రజల దాహర్తిని తీర్చాలానే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐలయ్య నైపుణ్య ఆర్గనైజేషన్, ద్వారా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని గ్రామంలోని సమస్యల పట్ల స్పందించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూన్నారని యువత ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలాని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లేశం, రమేష్, బబ్లు, వెంకట్, నైపుణ్య ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి, హత్నూర మార్చి 27, (తెలంగాణ పత్రిక ): హత్నూర మండలం నాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం సాయికృష్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తలకు అండగా నిలుస్తూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఆవుల రాజిరెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చుకూరి నాగరాజు,వారల నర్సింలు,బేగరి కృష్ణ,మచుకూరి మహేష్,అడ్వకేట్ టి ప్రసాద్ గొల్ల సంతోష్ లు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

సదాశివపేట,మార్చి 27, (తెలంగాణ పత్రిక )గురువారం నాడు సదాశివపేట పట్టణంలో ని ముర్షద్ దర్గా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి, సదాశివపేట పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్ లు ప్రసన్న శంకర్ గౌడ్, నాగరాజుగౌడ్, గుండు రవి , బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్, వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వీరన్న స్వామి, వెంకన్న , మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ వాజిద్, చోటు బాయ్, వసీం, వాజిద్, సాబీర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు



# అత్యంత ప్రతిష్టాత్మకంగా జయంతి ఉత్సవాలను జరపాలి

### - ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రావు, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలు- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మార్చి 27 (తెలంగాణ పత్రిక): భారత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రావు మరియు డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వచ్చే నెల ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రావు మరియు ఏప్రిల్ 14న డాక్టర్ .బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వర్తించే కార్యక్రమాలపై జిల్లాలోని వివిధ దళిత సంఘాల నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రావు, డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని తెలిపారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కో జయంతికి లక్ష రూపాయల గ్రాంట్ ను మంజూరు చేయడం జరిగిందని... జిల్లా కేంద్రంలోనే సభలు నిర్వహించి అక్కడికే జిల్లా ప్రముఖులను అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ రెండు జయంతి వేడుకలను జరపాలని అధికారులకు తెలిపారు. ఈ మహోన్నతమైన వ్యక్తుల జయంతి ఉత్సవాలలో కులాల అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.



ఈ కార్యక్రమంలో దళిత సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైనవని... ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. దళిత సంఘాల నాయకుల సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్. బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధిచేసి ఆ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ శుభ్రపరిచే బాధ్యతలను తీసుకుంటారని తెలిపారు. మహనీయుల చరిత్రలను నేటి తరం యువతకు తెలిపేలాగా ఉత్సవాలు నిర్వహించేలా చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి యండి. హమీద్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు.:..హైడ్రా కమిషనర్ రంగనాథ్

శంషాబాద్ ప్రతినిధి, మార్చి 27, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి లో గురువారం నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో సర్వేనెంబర్ 108 లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు దుండగులు కబ్జా చేసి అక్రమ లేఅవుట్ ను చేసి ప్లాట్లు గా అమ్ముతున్నట్లు సమాచారం రాగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా లేఅవుట్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని వారిపై క్రిమినల్ కేస్ బుక్ చేస్తామని ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలలో హోల్డింగ్ బోర్డులు పెట్టినా ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. గతంలో శంషాబాద్ మున్సిపాలిటీలో పర్యటించిన ఆయన అక్రమ హోల్డింగ్ బోర్డులను తొలగించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.



శంషాబాద్ మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడుతానని ఈ సందర్భంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ తెలియజేశారు. శంషాబాద్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములను హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు శంషాబాద్ రెవెన్యూ అధికారి రవీందర్ దత్తు వివరాలను తెలియజేశారు.

## తొమ్మిదిరేకుల మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్యకి మాతృ వియోగం పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్

తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)షాద్ నగర్ నియోజకవర్గం, కేశంపేట మండలం, తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం,కన్నుమూశారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఆయన వెంట ఉండి పరామర్శించారు.



## బాల్య వివాహాలు చట్టపరంగా నేరం-అశ్రీత ఎన్జీవో వాల్ పెయింటింగ్ ద్వారా అవగాహన కార్యక్రమం




తెలంగాణ పత్రిక/ రంగారెడ్డి జిల్లా బ్యూరో:హైదరాబాద్: బాల్య వివాహాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని అశ్రీత ఎన్జీవో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, కోఆర్డినేటర్లు పర్వతాలు, మాధవి రెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు దశరథం, జి. రాధిక, పద్మ, హేమలత, సునీత, అనూష, భారతి, వీరబాబు, రామకృష్ణ తెరాస్ సహకారంతో ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు."బాల్య వివాహాలు చట్టపరంగా నేరం" అనే సంకల్పంతో ప్రభుత్వ భవనాలు, స్కూల్ గోడలు, బస్టాండ్లు, ఆసుపత్రుల వద్ద వాల్ పెయింటింగ్ ప్రచారం నిర్వహించి, సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, కోఆర్డినేటర్లు పర్వతాలు, మాధవి రెడ్డి మాట్లాడుతూ, "బాల్య వివాహాలు సమాజాన్ని వెనక్కి తోసే ప్రమాదకరమైన రుగ్మత. చిన్నారులకు విద్య, ఆరోగ్య పరిరక్షణ అవసరం. బాల్య వివాహాలను నిరోధించేందుకు చట్టాలు కఠినంగా అమలు కావాలి. ప్రజల్లో అవగాహన పెరిగేలా నడుం బిగించాలని" అన్నారు.ఈ ప్రచారంలో స్థానిక యువత, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, వాల్ పెయింటర్లు భాగస్వాములై, గోడలపై బాల్య వివాహాల ప్రభావాన్ని వివరించే సందేశాలు చిత్రిస్తున్నారు. సమాజంలో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని అశ్రీత ఎన్జీవో పిలుపునిచ్చింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (తెలంగాణ పత్రిక), బుధవారం నార్సింగి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు తార్కాణాలుగా పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారు. అని చెప్పారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యేక్షిస్తున్నామని ఇన్ పేషెంట్ వసతుల విషయంలో బెడ్లు బెడ్ షీట్లు మరుగుదొడ్లు, మెరుగుపరుస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం క్లస్టర్ వారీగా తీసుకుని హెడ్ క్వార్టర్ లో ఉండే మహిళలే కాకుండా సదూర ప్రాంత మహిళలకు కూడా ఈ సదుపాయం అదే విధంగా చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు...





## ఎయిర్ పోర్టులలో కాఫీ, సమోసా ఏటీఎంలు



ముంబై, : విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగా స్నాక్స్, టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబాటులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో 'కియోస్క్'లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కువ ధరలకు పొందగలుగుతారు. విమానాశ్రయాలలో ఆహారం, పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60-70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు.ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ.125 నుంచి రూ.200 వరకు ఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ.50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60-70 శాతం తక్కువ ధరకే లభిస్తాయి.ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగా ఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి "ఆన్ ది గో" తీసుకోవచ్చు. దీనర్థం ప్రయాణీకులు త్వరగా ఆహారాన్ని పట్టుకుని, ఆపై వారి ప్రయాణాన్ని కొనసాగించవచ్చు. ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ఖరీదైన ఖర్చులను తగ్గించడం, ప్రయాణీకులకు డబ్బులను ఆదా చేయడం లక్ష్యంగా ఈ ఏర్పాటు చేయబడింది. విమానాశ్రయంలో ఆహారం చాలా ఖరీదైనదని.. ఇది తమ జేబులకు భారంగా ఉందని చాలా మంది ప్రయాణికులు వాపోతున్నారు.విమానాశ్రయాల్లో ఎకానమీ జోన్‌లను ముందుగా కొత్తగా నిర్మించే విమానాశ్రయాల్లో ప్రారంభించనున్నారు. ఈ ఎయిర్‌పోర్ట్‌లు ఈ రకమైన కౌంటర్ సిస్టమ్‌కు తగినంత స్థలం ఉండే విధంగా రూపొందించబడతాయి. దీని తరువాత, పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్‌లకు అనువైన స్థలాలను గుర్తించి, దానిని అమలు చేస్తారు. ఈ పథకం ముందుగా అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉన్న పెద్ద విమానాశ్రయాలలో అమలు చేయబడుతుంది. తరువాత, చిన్న మరియు మధ్యస్థ విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్లు ఏర్పాటు చేయబడతాయి. చిన్న విమానాశ్రయాలలో 6-8 దుకాణాలు, ప్రతి గంటకు కనీసం 200 మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యం ఉండేలా ప్రణాళిక చేయబడింది.ప్రస్తుతం విమానాశ్రయాలలో చాలా ఆహార పదార్థాలు చాలా ఖరీదైనవి. ఉదాహరణకు, బయట రూ. 10కి లభించే సాధారణ సమోసా విమానాశ్రయంలో రూ. 100 వరకు ఉంటుంది. ఇతర స్నాక్స్, పానీయాల విషయంలో కూడా ఇదే పరిస్థితి. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో సామాన్యులు భోజనాలు, పానీయాలు ఆస్వాదించలేకపోతున్నారు. కానీ ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు ఇప్పుడు ఈ వస్తువులను చాలా తక్కువ ధరలకు పొందుతారు.ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం, వారికి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ చొరవ తీసుకోబడింది. విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు పలు దఫాలుగా సమావేశాల అనంతరం ఈ ప్రణాళికకు సంబంధించిన పనులను ప్రారంభించారు. దీని కింద, విమానాశ్రయాలలో ఆహారం ,పానీయాలు చౌకగా, అందుబాటులో ఉంటాయి, తద్వారా ఎక్కువ మంది ప్రజలు విమానాశ్రయంలో వారి ప్రయాణంలో హాయిగా తినవచ్చు త్రాగవచ్చు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ంంఎ), ఫుడ్ అవుట్‌లెట్‌లు, విమానాశ్రయానికి సేవలందిస్తున్న కొత్త ఏజెన్సీల సహకారంతో ఈ పథకం అమలు చేయబడుతుంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రయాణికులకు తక్కువ ధరలకు తాజా ఆహారాన్ని అందించడం, తద్వారా వారి ప్రయాణంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయడం.ఈ పథకం అతి త్వరలో అమలులోకి రావచ్చు. ముందుగా కొత్త విమానాశ్రయాల్లో దీనిని పరీక్షించనున్నారు. దీని తరువాత, ఇతర పాత విమానాశ్రయాలలో కూడా ఎకానమీ జోన్ల కోసం స్థలం ఎంపిక చేయబడుతుంది. ఈ ప్రక్రియ తర్వాత, విమానాశ్రయంలో సరసమైన, సౌకర్యవంతమైన క్యాటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడుతుంది. ఎకానమీ జోన్‌ను ప్రవేశపెట్టడంతో, ప్రయాణీకులు ఇప్పుడు చౌకైన, నాణ్యమైన ఆహారం పొందుతారు. విమానాశ్రయాలలో ఖరీదైన ఆహార భారం నుండి బయటపడటం ద్వారా, ప్రయాణీకులు తమ ప్రయాణ అనుభవాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చుకోగలుగుతారు. ఈ పథకం ప్రయాణీకులకు ఉపశమనం కలిగించడమే కాకుండా విమానాశ్రయాల వ్యాపారంలో కొత్త మార్పును తీసుకురాగలదు.